ఆంధ్రసచిత్రవార

పత్రిక

ఉద్యోగాలు: స్త్రీల ఇబ్బందులు



17-7-64



పశ్చిమ జర్మనీలో జరిగిన యూరోపా-1964 ఫొటో ఎగ్జిబిషన్‌లో ప్రదర్శితమైన ఒక బాలిక బొమ్మ ఇది. దీనికి ప్రథమ బహుమతి లభించింది.

ఉత్తరాలు

దహనకాండ

విజయవాడ అగ్ని బాధితుల మీద జాలితో, గృహ దహనముల గూర్చి మీరు ప్రచురించిన వ్యాసము విచారకరమైనది. దానికి ప్రాముఖ్యత ఇచ్చినందుకు నా ధన్యవాదాలు.

అన్నే కృష్ణకుమారి (విజయవా

బాలసాహితి

విభిన్న శీరికలతో అలరారే ష సాహితి' ద్వారా దేశదేశాల చేస్తున్నందుకు సంతోషమూ

గుంటూరు)

ఇంగ్ ...లు

"ఇంటిం ... ఆరుద్ర

"... ంట్లో బించేసే శునకం
భూ ... కాక తింటుందా కనకం"

అని ప్రా ... బొమికల్ని అనబోయి భూమి కల్ని అన్నారా? లేక భూమిక అంటే ఎముక అనే అర్థం ఉందా? (శబ్దార్థచంద్రికలో మటుకు వ్యుగ్యం) ఉంటే పత్రికాముఖంగా తెలియజేస్తే సంతసించెద. అటులే "పజ్యాలు" అనే పదానికికూడా— జవాబు 'ఆరుద్ర'తో ఇప్పించగలరని ఆశించుచున్నాను.

తేల్‌కర్ శంకర్ (ర్) రావు (హిందూపురం)

* "బొ"కి బదులు 'భూ' అని అచ్చు పొరబాటు పడింది.

రామాయణం

'తులసీదాసు రామాయణం' చదివే భాగ్యం కలుగ జేసినందుకు మీకు, తెలుగు సేత ముంగర శంకరరాజు గారికి నా ధన్యవాదాలు.

'లవకుశ కాండ' ఎవరిచే రచింపబడినదో తెలియపర్చవలెను.

పోశిన సత్యనారాయణరావు. (దొంతమూరు)

కథలు

'జీవనలత' చాలా గొప్పగా ఉంది. సాధారణంగా పురుషుడు స్త్రీని అనుమానించి కష్టాలనే వూబిలో దింపుట సహజంకాని, స్త్రీయే పురుషుని అనుమానించి ఏమీ అనలేక (బయటకు) లోలోన బాధపడూ తేలుకువగా కనిపించే సాటి స్త్రీని ఆవేశంతో అవమానించి ఆత్మహత్యకు దారి చూపించినందుకు భగవంతుడు ఆమె (భర్త ద్వారా తిరస్కరింపబడ్డ స్త్రీకి) పుట్టిల్లే నరక కూపం దారిగా ప్రసాదించుట, ప్రసాదించినట్లుగా రత్నప్రభగారి కలం మీ (మా) పత్రిక ద్వారా మాకు ప్రసాదించినందుకు కృతజ్ఞాలం.

ఉషాకుమార్ (ఏలూరు)

* * *

ఈ వారం పత్రికలో కథలన్నీ చదివాను. ఆ కిటికీ నరహరి నిజాంయితీ అన్న కథలు నన్ను బాగా ఆకర్షించినవి. చిన్నమాట. నరహరి నిజాంయితీ కథ రచయిత కా. వి. అని ప్రచురించేరు. రచయిత పూర్తి పేరేమిటో తెలపిస్తారా!

"యనారా", "సత్య" (విశాఖపట్నం)

* ఇచ్చాము.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 17—7—'64
(క్రోధినామ సం॥ ఆషాఢ మాసం॥ శు॥ అష్టమి

సంపుటము 56 సంచిక : 46

స్థాపితము:
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడి ప్రతి 30 పై.
సంవత్సర చందా 15.60 పై.
6 మాసాల చందా 7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"ఏం రామస్వామీ! నీ పేరు శ్యామలాల్ చేశావే?"
"లాల్ అంటే గొప్ప. కావాలంటే మన ప్రధానులు మొదటి వారు జవహర్‌లాల్. రెండు గుల్జారీలాల్, మూడు లాల్ బహదూర్...అదీ సంగతి !!

మనలో మాట

ఈ వారం పాఠకులు చదువనున్న రెండు కథలలోను 'ఔట్ హౌస్' కథను రాసిన శ్రీమతి 'శర్వాణి' యిదివరకు కీ॥ శే॥ త్రివేణిగారి కన్నడ నవలలైన 'వెండి మబ్బు' 'తామర కొలను' నవలల అనువాదాల ద్వారా సుపరిచితులే! రెండవ కథ "పాముల పిచ్చైన" చాలా గడుసు కథ అని చెప్పాలి. శ్రీ వాకాటి పాండురంగారావును కూడా మా పాఠకులకు బాగా తెలుసు.

* * *

గత సంచికలో 'హోటళ్ల ప్రభావం' మీద వనితా లోకంలో ప్రత్యేక వ్యాసం రాసిన శ్రీమతి రాధారాఘవన్ - తమ జీవిత విశేషాలను దరిమిలా పంపించారు. 'వాటి'ని యీ వారం 'వనితావాణి' శీర్షికలో వేశాము. ఈ 'ప్రత్యేక వ్యాసావళి' పట్ల మా పఠితలు చూపిస్తున్న ఆసక్తిని వారు 'వనితావాణి' ద్వారా వ్యక్తపరుస్తూనే ఉన్నారు; కాని సాధ్యమైనంత క్లుప్తంగా సూటిగా పఠితలు వనితావాణికి రాయడం అవసరమని మరొకసారి జ్ఞాపకం చేస్తున్నాము.

* * *

కథలు, సీరియల్ కథలు, సినిమా మొదలైన మామూలు శీర్షికలు మాత్రమేగాక ఇతరమైన అనేక సచిత్ర శీర్షికలను మా పాఠకులకు తరచుగా అందిస్తూనే వున్నాము. మరి కొన్ని రానున్న సంచికలలో పాఠకులు చూడగల యిట్టి ప్రత్యేక సచిత్ర వ్యాసాల వివరాలను పై సంచికలో యివ్వగలమను కుంటున్నాము.

* * *

ముఖచిత్రాల విషయంలో కొందరు పాఠకులు ఎప్పుడైనా సినీతారలు 'కాని వారి'ని కూడా వెయ్యమనడం కద్దు. అట్టివారికి ఆగష్టు పదవతేదీ సంచిక తృప్తి నివ్వడమే గాక అదొక విశేషమైన సంచిక కాగలదని అనుకుంటున్నాము! అదేమిటో యిప్పుడే మేము చెప్పము. పాఠకులు ఊహించలేరని అనుకుంటున్నాం కూడా !

విషయానుక్రమణిక

ముఖచిత్రం: ఎన్. టి. రామారావు ప్రత్యేక చిత్రం. (ప్రభాకర్)


దేశ ఐక్యతను సాధించిన ప్రజానాయకుడు శ్రీ కామరాజ్!



జవహర్‌లాల్ నెహ్రూ ఒకసారి అన్నారు. శ్రీ కామరాజ్ "ఇంగ్లీషు కులం" వారు కారని! ఇది చాలా గొప్ప ప్రశంస; కాని ఈ ప్రశంసలోనే ఒక అతి ముఖ్యమయిన సమస్య దాగి ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎంత బలంగా ఉన్నప్పటికీ, దేశంలో రాజకీయ చైతన్యం ఎంత పెరుగుతున్నప్పటికీ, విచ్ఛిన్న శక్తులు కూడా ప్రబలంగానే ఉన్నాయని అంగీకరించక తప్పదు. అందులోనూ, జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వం లేకపోవటం విచ్ఛిన్నశక్తులకి మరింత బలానికి కారణం. జాగ్రత్తగా ఆలోచించి చూస్తే దేశ అయికమత్యానికి తోడ్పడుతున్న ముఖ్య 'శక్తి' ఆంగ్లభాషే అని ఒప్పుకోవాలి. ఇంతేకాక ఇంగ్లీషు భారత దేశంలో ఏ ఒక్క ప్రాంతానికీ చెందిన భాష కాదు. ప్రపంచంలో కెల్లా ఎక్కువ అభివృద్ధి పొందిన భాష. అటువంటి భాషని భారత దేశానికంతా అధికార భాష చెయ్యాలని చూసేవారు దేశయికమత్యానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారనే అనాలి. కొన్ని వేల సంవత్సరాలుగా సంస్కృతానికి సంబంధించిన భాషలలోకి మారిపోకుండా ఉంటూ వచ్చిన దక్షిణ భారతీయులు హిందీని స్వీకరించటానికి ఇష్టపడరు.

జవహర్ లాల్ నెహ్రూ తర్వాత, కేంద్రంలో కావలసినంత బలం ఉండదనే వాదం నిరాధారం అన్న విషయం నిరూపించిన వారిలో ముఖ్యులు శ్రీ కామరాజ్. నెహ్రూ అభిజాతుడు. ఆయన తర్వాత అఖిలభారత నాయకత్వంలో ముఖ్యపాత్ర వహిస్తున్న మనిషి సామాన్య ప్రజలకి నిజమయిన ప్రతినిధి అనతగినవాడు కావటం విచిత్రం! "ఇంగ్లీషు కులా"నికి చెందని వ్యక్తి మీదనే ఇంగ్లీషు భవిష్యత్తు ఆధారపడి ఉండటం ఇంకా విచిత్రం!!

జూలై 15న 62వ జన్మదినోత్సవం, మరో కాంతివంతమైన ఏడాదికి నాంది! ★



శాసన సభా నాయకుడయ్యాడు బ్రహ్మానందరెడ్డి
నాయకుడు
నెహ్రూ గాంధీల సమ్మేళనమూ బ్రహ్మానందరెడ్డీ!
పదవీ విరమణ మహోత్సవం
శరీరం చిన్నది శక్తి చాలా పెద్దది
తేజం మాత్రం ఎక్కువే

బ్రహ్మానందరెడ్డి శాసనసభా నాయకత్వం
కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు ఎక్కువస్థానాలు

నెల రోజుల పట్టి, విడా తెరిపీలేకండా, నగరం లోని వోటర్లను తికమక పెట్టిన, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ముగిసినాయి. అనుకున్నట్టు గానే కాంగ్రెసుకు మెజారిటీ వచ్చింది. కాకపోతే ఉద్దండులు అనుకున్న నలుగురైదుగురు కాంగ్రెసు అభ్యర్థులు మాత్రం ఓడిపోవటం జరిగింది. మొత్తం 94 స్థానాల్లోనూ, 58 కాంగ్రెసుకు వస్తే, మిగతావాటిని, తతిమ్మా వాళ్ళంతా పంచుకున్నారు. అయితే ఈ సారి ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వారికి చాలా పరాభవం జరిగింది. ఎనిమిది సీట్ల కంటె యెక్కువ గెల్చుకోలేక పోయారు. స్వతంత్రులు మాత్రం 22 దాకా వచ్చారు. వీరిలో చెప్పుకోదగ్గ గెలుపులు రెండున్నాయి. ఒకటి హైద్రాబాదునుంచి శ్రీ ఇ. వి. పద్మనాభం గెలవటం, లంచగొండితనం, అధికార దుర్వినియోగం చేస్తున్నారనుకొన్న 'పెద్ద మనుష్యులను' దుయ్యబట్టటం ఈయన ముఖ్య కార్యక్రమం. కరపత్రాల ద్వారా, చిన్నచిన్న పుస్తకాల ద్వారా (ఫ్లాష్ పబ్లికేషన్స్) బహిరంగ ఉపన్యాసాల ద్వారా, తాను విశ్వసించిన విషయాలను బాహాటంగా చాటటం వలన ఈ వ్యక్తి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక మునిసిపల్ వ్యవహారాల్లో కూడా అంత ధైర్యంగానూ, నిజాయితీగానూ వ్యవహరించగలడని అనుకోవచ్చు. సికింద్రాబాద్ నుంచి శ్రీ వి. యస్. అశోక్ గెలవటాన్ని కూడా పలుగురూ హర్షించారు.

ఎన్నికల సమయంలో అభ్యర్థులు తాము చెయ్యబోయే పనులను ఏకరువు పెట్టి, వోట్ల కోసం తాపత్రయ పడ్డారు. ఇంచుమించుగా అభ్యర్థులందరూ ఒకే ధోరణిలో వాగ్దానాలు చేశారు. నిజానికి నగర వాసులు కోరుకున్నది కూడా అదే. అంటే రాజధాని నగరం ఆరోగ్యకరంగానూ, పరిశుభ్రంగానూ ఉండటం, బైటవాళ్ళెవరైనా వచ్చి చూస్తే నాలుగు రోజుల పాటు ఇక్కడ ఉంటే బాగుండునని అనుకోవటానికి ఆస్కారం కలగటం, ఈ కొత్త కార్పొరేటర్లు, యెంత వరకు తమ వాగ్దానాలను నిలబెట్టుకో గలుగుతారో చూడాలి.

ఈ ఎన్నికలకు ముందే, ఆంధ్రప్రదేశ్ శాసన సభా కాంగ్రెసు పార్టీ నాయకుడిగా, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్ని ఎన్నుకుంది. ఇక ముఖ్య మంత్రి పదవికి యేమీ అవాంతరం లేదు మంత్రి వర్గ సభ్యులలో కొద్ది మార్పులు ముందు ముందు జరుగుతాయనుకుంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలోనే ఉండి ప్రజలకు యథాశక్తి సేవచేస్తానని కేంద్రంలోకి వెళ్ళే ప్రసక్తి లేదని వక్కాణించిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, కేంద్రం లోకి వెళ్ళింతర్వాత మోజు మార్చుకున్నారు. ఇక జన్మలో ఆంధ్ర ప్రదేశ్ శాసన సభా కాంగ్రెసు పక్షంలో సభ్యునిగా ఉండను అన్నారు ఈతడవ మరి అటువంటి పరిస్థితు లొస్తే, యెవరి చేతుల్లోను యేమీ లేదు!

అసెంబ్లీ సమావేశాలు, గవర్నరుగారి ప్రసంగంతో ప్రారంభ మయినాయి. ఆ ప్రసంగంలో యెన్నో విషయాలను ముచ్చటించారు. విజయవాడ దహన కాండలు మాత్రం అందర్నీ కలవర పెట్టినాయి. రాజకీయ సిద్ధాంతాల మాట అటుంచుతే, యెవరెంత చెప్పినా, ప్రజల్ని బాగు పరుస్తామనేగా, మరి అలాంటి ప్రజల కొంపల్ని తగలపెట్టి, వాళ్ళకు నిలువ నీడ లేకుండా చేయుట మనేది మహా దారుణమైన విషయం. ప్రభుత్వం వారు యెన్ని చర్యలు తీసుకున్నా, తక్కువగానే కనిపిస్తాయి. ప్రజలే హుషారుగా ఉండి, విచ్ఛిత్తుల్ని

ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర

తరవాత కథ అంజనం వేసి చూడుడు

సినిమా చూస్తున్నప్పుడు నా ముందు సీట్లో
కూర్చునే వాడల్లా కింగ్ కాంగ్
చిత్తమొచ్చినట్టూ ఆడుతుంది అతగాడి తలకాయ
నా దృక్పథంతో పింగ్ పాంగ్
తెరకీ మనకీ మధ్య అతగాడి కాయం అడ్డగోడ
కరుణించి మనక్కనబడే చిత్రం రూపాయిలో బేడ
బొమ్మలాగా కనబడదు విందామనుకొంటాను
పాటల్లో కొన్ని ముక్కలు
'సుమ్మా ఇరుక్కమాటార్' మాటాడే అరవ అమ్మలక్కలు
ఇంటికి పోదామనుకొంటే మరా మామ్మూలు
ఇవ్వబడదు వాపస్ రుసుమ్ములో నగమ్మూలు
ముందు సీట్లో కూర్చోకూడదా అందమైన ఆడపిల్ల
హాయిగా చూడొచ్చు ఆమె ఊగే లోలక్కు
పొందరాని అనుభూతి పొందేవేళలో పక్క
నుంటుంది భార్య అదేనయ్యా మన లక్కు. ★


పెట్టివ్వటానికి సిద్ధపడినప్పుడే ఈ ఆగడం కట్టు కుంది. నిందితుల్ని, నిర్దయగా, కఠినంగా శిక్షించినప్పుడే ప్రభుత్వం వారి చర్యలో ప్రజలకు విశ్వాసం కలుగుతుంది.

ఈ సారి గవర్నరుగారి ప్రసంగంలో విద్యా విషయాన్ని గురించి యెక్కువగానే ఉంది. ఆడ పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యాలు కల్పించటమనేది ఇందులో ముఖ్యంగా కనపడుతోంది. పదివేల 'స్కాలర్‌షిప్స్' స్కూళ్లలో చదివే వారికి ఇవ్వ టానికి ఆలోచనలు జరుగుతున్నాయని కూడా వెల్లడి చేశారు. ఆడపిల్లల చదువుల విషయంలో అత్యంత శ్రద్ధ కనపరుస్తున్న మన ప్రభుత్వం వారు, ఆ పథకాల అమలు యెంత వరకు జరుగు తోందో చూస్తున్నట్లు కనబడటం లేదు. ప్రభు త్వానికి సంబంధించిన స్కూళ్లలో గాని, ప్రభు త్వం వారు సహాయం చేస్తున్న స్కూళ్లలో గాని చదువుతున్న వారికే ఈ ఉచిత విద్యాసౌకర్యం లభి స్తుంది. అయితే ప్రభుత్వం వారు నడుపుతున్న స్కూళ్ళు, చదువుదామనుకున్న విద్యార్థినులకు చాలినంతవిగా లేవు. కాని ప్రయివేటు స్కూళ్ళు కొన్ని, ప్రభుత్వం వారు ఇస్తామన్న ఏభై వేల రూపాయలు కూడా అక్కరేదంటున్నారు ఈ వగ రంలోనే. కారణం ఈ డబ్బు తీసుకుంటే పిల్లల దగ్గర వేరే జీతాలు పుచ్చుకోకూడదుగా. స్కూళ్ళు నడపటమనేది లాభసాటి బేరంగా తయారయింది. వాటిని అదుపులో పెట్టే శక్తి, సామర్థ్యాలు, ప్రభుత్వం వారికి లేవు. ఇదొక భాగం. ఇంకోటి ప్రయివేటు స్కూళ్లలో జరుగుతున్న అత్యాచారాన్ని బైట పెట్టటానికి వీల్లేని పరిస్థితి కూడా ఏర్ప డింది. బేగంపేట కన్యాగురుకులం ఉన్నత పాఠశాల లోని అవక తవకలను గురించి ఫిర్యాదు చేసిన, ప్రధానోపాధ్యాయుని, ఉద్యోగం నుంచి తొలగించే శారు. దీని వలన, అక్రమ పరిపాలన గురించి, సమా చారం అందజేయాలనుకునే వారికి ఇదొక గుణ పాఠం కాగలదని, జరగకూడని హాని అదివరకే జరిగిపోయిందని, అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారే అన్నారు. ఏమయినప్పటికీ ప్రయి వేటు స్కూళ్లలో కూడా, ప్రభుత్వం వారు సంక ల్పించిన సౌకర్యాలు లభించేటట్లుగా చూస్తేనే, వాటి ప్రయోజనం, యేమన్నా ఉంటుంది. లేక పోతే ఏవో సౌకర్యాలు కల్పించామనే తృప్తి ప్రభుత్వా నికి మిగిలి పోతుంది. అవసరమైన వాళ్లకు అవి అందనే అందవు.

ఈ వారంలో ఇంకో విశేషం, ప్రముఖ సినీనటుడు శ్రీ యన్. టి. రామారావు, ప్రజాహిత కార్య క్రమానికి వినియోగించటానికిగాను, లక్ష రూపా యలు విరాళంగా ఇవ్వటం, ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం వారు సినీ పరిశ్రమ ప్రోత్సాహానికి సంకల్పిం చిన పథకం అమలుపట్ల ఈయనకు కూడా ఆట్టే తృప్తి లేదు. ఆ సౌకర్యాల వలన, పరిశ్రమాభి వృద్ధికి, ఇతోధికంగా దోహదం కలగదనీ వారభి ప్రాయం. అందువలన ప్రభుత్వం వారే పూను కుని స్టూడియోలు నిర్మించాలని, అప్పటికి గాని, ఈ పరిశ్రమకు సంబంధించిన నలుగురూ, హైదరా బాదుకు తరలి రావటానికి అవకాశం కలగదని అన్నారు. సినీ పరిశ్రమలో ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించాలని, ప్రభుత్వం వారి అభిప్రాయం. అయితే కొంత మంది, ఈ భారంలో మొట్ట మొదటి సగం భాగం, ప్రభుత్వం వారే వహించాలంటున్నారు. ఇప్పటి పరిస్థితులను బట్టి, ఇది అవసరమే కావచ్చు. అయితే, కాస్తంత చోటిచ్చిన తర్వాత, ప్రభుత్వం వారే, సినిమా 'ప్రొడక్షన్' భారం కూడా వహిస్తా మంటూ ముందుకు వస్తారేమో! వస్తే యేమంటే సరేసరి.

ఐ. ఎల్. ఎస్. ★

BI-TFN-7 TEL




అలసట పోయి
హుషారు కలగాలంటే...

మీరూ అంగీకరిస్తారు

టాటా-ఫిన్లే
టీ

సాటిలేని టీ!



టాటా-ఫిన్లే టీ కంటె తృప్తికరమైన దేముంది! ఇందుకు కారణాలు:—

తాజా టీ

తాజాగా వుంచుటకు టాటా-ఫిన్లే టీని ప్రత్యేకమైన ప్యాకింగ్‌లో సురక్షితముగా భద్రపరచుతారు.


పరిమళమైన టీ

అతి సున్నితమైన పరిమళమిచ్చుటకు కావలసిన కోమలమైన ఆకులను మొగ్గలనే టాటా-ఫిన్లే టీలో ఉపయోగిస్తారు.

ఉత్తమ టీ

టాటా-ఫిన్లే టీ మిశ్రణ (బ్లెండింగ్) అతి నిపుణతతో చేస్తారు. కనుకనే ఈ టీ చిక్కగా రుచికరంగా వుంటుంది.

ఈ క్రింది రకాలలోను, ప్యాకింగ్స్‌లోను
టాటా-ఫిన్లే టీ దొరుకుతుంది:-
ప్రెస్టిజ్ డార్జిలింగ్—సుందరమైన టిన్
లలిత్—బంగారు రంగు ప్యాకెట్
మిలాప్—వెండి రంగు ప్యాకెట్
బహదూర్-నారింజ రంగు ప్యాకెట్
షాన్—నీలి రంగు ప్యాకెట్



టాటా-ఫిన్లే *టీ త్రాగండి; ఆనందము అందుకోండి!*

సరాగమాల

వి.ఎ.కె. రంగారావు

నేనిమధ్య మద్రాసులో లేకపోవటం, తిరుగుతున్న ఊళ్లనుంచి సమయానికి ఏదో వ్రాసి పంపటం జరిగింది. అందువలన రెండు ముఖ్యమైన విషాద వార్తలను సరాగమాలద్వారా అందజేయ లేకపోయాను. మొదటిది చాలామంది పత్రికలలో చదివే ఉంటారు. ప్రఖ్యాత సంగీత దర్శకులు శ్రీ గాలిపెంచల నరసింహారావుగారి మృతి గురించి.

గాలిపెంచల సంగీత దర్శకునిగా చిత్రసీమలో ప్రవేశించింది 1934వ సంవత్సరం. వారి మొదటి చిత్రం "సీతా కల్యాణం" ఆఖరిది "సీతా రామ కల్యాణం" అవడం ఒక విశేషం. ఈ మొదటి "సీతా కళ్యాణం" లోనే రావణ సభలో విధ్వంసంభూతుడైన రామునికి వెక్కిరింపుగా "శివదీక్షా పరురాలనురా" పదం అభినయం పట్టించడం జరిగింది. వారి ఆఖరిచిత్రం "సీతారామ కల్యాణం" ఒకటి రెండు పాటలు తప్ప తక్కినవన్నీ గాలిపెంచల చేసినవే. అతి ముఖ్యమైనదీ, కనీసం ఆరుమార్లు "రీటేక్" అయినదీ, ఇప్పటిదాకా బాగా అమ్ముడు పోతున్నదీ అందులో ఒకపాట "శ్రీ సీతారాముల కల్యాణం చూతము రారమ్మా".

ఈ రెండు చిత్రాల మధ్య దాదాపు ఇరవై పైచిలుకు చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించి ఉంటారు. వీరి సంగీతంలో ఎప్పుడూ శాస్త్రీయ రాగాల ప్రభావం ఎక్కువగా కనిపిస్తుండేది. "కుటిలజన ధిక్కారముననైతునా" అని గగ్గయ్య కంఠమునిగా "కృష్ణ లీలలు"లో అరచినదీ. "సంతులక్ష్మి"లో "రాగ సుధారసమే", "మాయలోకం"లో "చెలియ మనకేలనే" అన్న జావళి బెజవాడ రాజరత్నం పాడినదీ, "బాలరాజు"లో "పతి రూపము నీయరయా" అని క్షేత్రాటనం చేస్తూ ఎస్. వరలక్ష్మి పాడిన రాగమాలిక, "ధర్మాంగద"లో అలానే కృష్ణవేణి పాడిన రాగమాలిక, "అగ్నిపరీక్ష"లో పి. లీల పాడిన "విందు పున్నమి హాయి", శాస్త్రీయ రాగాధారాలైన సినిమా పాటలకు మణి మకుటాలు.

ఇవన్నీ ఒక ఎత్తు. ఆనాటి "కృష్ణ ప్రేమ"లో పాటలు ఒక ఎత్తు. అందులో సుమారు ఇరవై పాటలు ఉంటాయనుకుంటాను. ప్రతి పాటా అత్యంత రమణీయమైనదే. ఆ పాటలను పాడిన దెవరు? శాంతకుమారి ("ఇదే ఆనంద మాహా ! ఊదుము కృష్ణా"), సూర్యకుమారి ("కృష్ణా జేజేలయ్య గోపాలా : రారాదా ఆటలాడి పోరాదా" భానుమతి (చెంగల్వ పూవులోన) ఏ సంగీత దర్శకునికైన అంతకు మించిన వరమేమిటి ఉండగలదు. మొన్న వచ్చిన "కృష్ణ ప్రేమలో" ఆనాటి పాటలు రెండు ఉంచారు. "రేపే వస్తాడంట గోపాలుడు", "ఎక్కడున్నావే పిల్ల".

ఇవికాక రెండు తమిళ చిత్రాలకు గాలిపెంచల పనిచేశారని తెలుస్తున్నది. సినిమాలలో ప్రవేశించక పూర్వం వీరు నాటకాలకు హార్మోనిస్టుగా ఉండేవారు. ఈ అనుభవాన్ని పురస్కరించుకొనే "గానకళ"అనే పుస్తకాన్ని వ్రాశారు. అందులో తాము స్వంతంగా రచించిన జావళీలు, పదాలు, కీర్తనలు, ప్రార్థనలు స్వరపరిచి ఇచ్చారు. ఇవేగాక కొన్ని హిందూస్థానీ తిల్లానాలు, "కాలేజి గరల్", "సిరాజ్—ఉద్దౌలా" "శారద వివాహము" మొదలైన నాటకాలకు వారు కూర్చిన పాటలు, వాటికి సూత్రికలైన ఇతర పాటల జాబితాలతోసహా, ఇచ్చి ఉన్నవి. "సంగీత కళానిధి" అనే మరొక బృహద్గ్రంథాన్ని ఇటీవలే పూర్తిచేశారట. ఇంకా అముద్రితంగానే ఉంది.

తేనాంపేటలో ఉన్న తమ స్వగృహంలో మేనెల ఇరవై ఐదవ తేదీన ఉదయం నాలుగు గంటలకు పరమపదించినారు. (వీరి గురించి నేను చెప్పిన విషయాలను చాలమట్టుకు ఇంటూరి సంపాదకీయంలోనివే. టి. వి. ఎస్. శాస్త్రి చెప్పినవి)

*   *   *

చిన్న, బుల్లివార్త : "తేనె మనసు"లో ఒక నాయకి అయిన సంధ్యారాణి చక్కగా, భలే చక్కగా, అడిగినప్పుడు బెట్టుచేయకుండా పాడుతుంది.

*   *   *

భానుమతి శ్రీనివాస్ కలసి "వివాహబంధం"లో పాడిన యుగళగీతం, భానుమతి పాడిన తక్కిన గీతాలు అందులోవీ, "బొబ్బిలి యుద్ధం" లోవీ ఇప్పుడు మార్కెటులో మీరు విని కొనటానికి సిద్ధంగా ఉన్నాయి. ★



ప్రజా సేవా కార్యక్రమాలకోసం సినీనటుడు శ్రీ ఎన్. టి. రామారావు జూన్ 27 న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి లక్ష రూపాయలకు చెక్కు సమర్పిస్తున్న చిత్రం

సంజ చీకట్లు అలుముకుంటున్నాయి. కాంపౌండ్ లోని పూలమొక్కలు గాలికి అల్లల్లాడుతున్నాయి. అప్పుడే వికసిస్తున్న సంపెంగల సువాసన గాలిలో కలిసివచ్చింది.

ఏమీ తోచకుండా ఉంది. ఇంట్లో ఎవరూ లేరు. ఏదో ఎప్పుడూలేని ఒంటరితనం నన్ను బాధపెడుతున్నట్లనిపించింది. అవుట్ హౌస్‌కు వేసిన తాళం నన్ను వెక్కిరిస్తోంది.

స్వంత ఇల్లు కట్టించుకునేటప్పుడు అవుట్ హౌస్‌కూడా ఉండి తీరాలని పట్టుబట్టి కట్టించాము. ఎవరికి అద్దెకిచ్చినా ఇరుగుపొరుగు తోడుగా ఉంటారని నా ఆశ. ఇంతవరకూ అలాగే జరిగింది. నిన్ననే ఆ భాగం ఖాళీ అయింది. రేపో, మాపో ఎవరైనా వస్తారన్న నమ్మకమూ ఉంది.

ఆ ఇంట్లో దీపం వెలుగుతూ ఉండి మనుష్యులు మసలుతూ ఉంటే చాలు. పలకరించకపోయినా ఫర వాలేదు. మనుష్యులతో ఉన్నట్టే ఉండేది.

అవుట్ హౌస్ మూసిన తలుపులు చూస్తుంటే



వనజ గుర్తొచ్చింది. లేచి వెళ్లి ఆల్బమ్ తీసుకుని మళ్లా కూర్చున్నా. మొదటి పేజీలోనే వనజ బొమ్మ నన్ను నిలబెట్టింది. అరవిచ్చిన గులాబి పువ్వులా ఉందా పిల్ల. పెదవులమండి బయట పడకంటున్న చిరునవ్వు. విశాలమయిన ఆ కళ్ళ రెప్పల వెనుక దాక్కున్న విషాదఛాయలు.

మేము ఈ ఇంట్లో కాపురం పెట్టాక వచ్చిన వాళ్లలో మొదటివారు వనజ రామచంద్రమూవా. రామచంద్రానికి ఏదో ఆఫీసులో గుమస్తా పని. చాలామంచి కుర్రాడు. ఈడూజోడూ ఎంతో బావుంది అనుకునేదాన్ని. వనజ నిండుకుండ. ఎక్కువగా మాట్లాడేది కాదు. ఇంట్లో రామచంద్రం గొంతు తప్పితే వనజ గొంతే వినబడేది కాదు. "ఏం చేస్తుందో ఈ పిల్ల బదులు పలకదేం!" అనుకునేదాన్ని. 'ఇంకా చిన్నపిల్ల. సిగ్గు కామోసు. అయినా ఇద్దరేగా ఉన్నారు. సిగ్గుపడితే ఎలా?' అనిపించేది. సాధారణంగా వాళ్లిద్దరూ కలిసి ఎక్కడికీ వెళ్లేవారు కాదు. నేను పలకరించినా ఆ పిల్ల ముభావంగానే మాట్లాడేది. ఏమిటో ఆ పిల్ల తత్వం నా కంతుపట్టకుండా ఉంది అని వూరుకున్నా. అలాగే మూడ్నాలుగు నెల్లు గడచిపోయాయి. ఉన్న ఒక్క ఆడపిల్లా అత్తారింట్లోనే ఉండేమో నాకూ బెంగగానే ఉంది. సరోజ వస్తున్నానని రాస్తే సంతోషం పట్టలేక వనజని పిల్చి చెప్పాను. విని తనూ సంతోషంతో నవ్వబోయింది. అంతలోనే ఆ పిల్ల మొహం పల్లబడింది. కళ్లల్లో నీరు తిరిగాయి. వాళ్లమ్మ గుర్తొచ్చింది కాబోలు ననుకున్నా.

"పుట్టింటికి పండక్కి వెడతావా అమ్మాయ్" అన్నా.

"ఊహూ వెళ్లేదండి.... వెళ్లటానికి వీల్లేదు ..." అని కంట నీరెట్టుకుని, తడబడుతూ లేచి వెళ్లిపోయింది.

ఆ అమ్మాయి ప్రవర్తన చూస్తే తల్లిదండ్రుల కిష్టంలేని ప్రేమపెళ్లి చేసుకుని పుట్టింటికి దూరమై పోయినదానిలా అనిపించింది. నిజమే అంతా ప్రేమో, ప్రేమో అని పెళ్లిళ్లు చేసుకుంటున్నారుగాని తరువాత 'వాళ్లుపడే బాధ ఎవరికి తెలుస్తున్నది? తల్లిదండ్రులకు దూరమై వెలివేసినట్టుగా బ్రతకడంలోని వ్యధ ఎవరికి అర్థమవుతుంది?.

ఆ అమ్మాయి ఏదో తెలియని వ్యథతో బాధపడుతోందన్న ఊహతో మరింత ఆప్యాయంగా పలకరించేదాన్ని. సరోజ వచ్చాక, సరోజతోకూడా నవ్వుతూనే మాట్లాడేది.

పరీక్షలు రాసి సెలవుల్లో ఇంటికి వచ్చిన కృష్ణ రామచంద్రాన్ని అంతకుముందే తెలిసినట్టు పలకరించడంతో ఆశ్చర్యపోయి అడిగాము. 'ఇంతకుముందు వీ కతను తెలుసునా?' అని.

"ఆఁ, కొద్దిగా తెలిసినట్టే లెక్కలే" అని నవ్వేశాడు.

ఆ వేసంగయ్యాక రామచంద్రానికి ట్రాన్స్‌ఫర్ అయింది. వనజకూడా 'మీలా ఆదరించే పెద్దలెక్కడ దొరుకుతారు?' అని కళ్ళ నీరెట్టుకుంది వెళ్లేముందు.

వాళ్ళు పోయిన రోజున పిచ్చిదానిలా ఇల్లంతా తిరిగాను. అబ్బాయితో వనజ గురించి నేనూహించి నదంతా చెప్పాను. విని పకపకా నవ్వాడు. "ఏంటమ్మా ఆ పిచ్చి నవ్వు అని కోప్పడ్డాను కూడా. నువ్వు చెప్పిన కథ పూర్తిగా నిజంకాదు. నేను చెబుతాను విను" అంటూ మొదలెట్టాడు.

వనజ రామచంద్రానికి మేనమామ కూతురు. అతడికి మొదట్నుంచీ వనజంటే ప్రాణం. కాని వనజ చదువుతూండగానే ఓ కుర్రాణ్ణి ప్రేమించిందట. అతడ్నే పెళ్లిచేసుకుంటానని పట్టుబట్టిందట. కాని మామూలు కథే. అతనేమో సమయానికి కన్ను తప్పించాడట. అప్పటికే కడుపుతో ఉన్న వనజని ఇంట్లో అందరూ అతి నీచంగా చూడ సాగారట. ఇక వేరుమార్గంలేక ఆత్మహత్య చేసుకోబోతున్న వనజని రక్షించి, నచ్చించి పెళ్లిచేసుకున్నాడు రామచంద్రం. మనోరోగంతో మంచం పట్టిన వనజకు అయిదో నెల్లోనే కడుపు పోయిందట. తన్ను అనవసరంగా బ్రతికించాడని, లేనిపోని త్యాగాలుచేసి తన్ను మరీ దిగజారి పోయేలా చేశాడనీ రామచంద్రంమీద తగని కోపం. రోజూ నరకంలా గడుస్తోంది వాళ్ల దాంపత్యం ఇదీ కథ" అంటూ ముగించాడు.

తెరిచిన నోరు తెరిచినట్టే ఉండి పోయింది నాకు. ఎవరి అంతర్యంలో ఏముంటుందో ఎవరికి తెలుసు? నేనేమో ఆ పిల్లను నా కన్నకూతురిలాగానే ప్రేమించాను. అలా అనుకుంటుండగానే నా కంటి నీరు ఫోటోమీద పడింది.

మెల్లిగా కొంగుతో ఆ నీరు తుడిచి పేజీ తిప్పాను.

విశాలమయిన కళ్ళు, ఎదుటి వాళ్లను ఆకర్షించి నిలబెట్టేసే చిరునవ్వు. నన్ను పలకరిస్తున్నట్టుగ ఉంది జానకి ఫోటో.

వనజ వాళ్ళు వెళ్లిపోయిన— మర్నాడే దిగారు కుటుంబరావుగారూ, ఆయన భార్య పార్వతమ్మ, కూతురు జానకీ. భార్యాభర్తలిద్దరూ పరమ సాత్వికులు. వాళ్లకు తగ్గ కూతురు జానకి. బి.ఏ. రెండో ఏడు చదువుతోందన్న మాటేగాని కాలేజి పిల్లల లక్షణాలేవీ లేవు. శుభ్రమయిన నేత చీరలు నాజూగ్గా కట్టుకునేది. ఆ కట్టూ, బొట్టూ నడక తీరూ, అంతా చూసినవాళ్ళు గౌరవించేలా ఆకర్షించేది. నాకూ పార్వతమ్మగారికీ మంచి స్నేహమే ఏర్పడింది. కానీ ఒక్కగానొక్క కూతురి పెళ్లి చేసి పంపేశాక నా మనసు సహజంగానే ఆ ఈడు పిల్లల సాంగత్యాన్ని ఆపేక్షించేదో, ఏమో, నేనే జానకిని పనిగట్టుకుని పలకరించేదాన్ని. కాని తను ఎక్కువగా మాట్లాడేది కాదు. నేను వాళ్లింటికి వెళ్లి పార్వతమ్మగారితో కబుర్లు చెబుతూ కూర్చుంటే తను ఏదయినా కుడుతూనో, అల్లుతూనో, తన విశాలమయిన కళ్లతో మా వైపు అప్పుడప్పుడూ చూస్తూ ఉండేది.

వాళ్లొచ్చిన తరువాత ఆర్నెల్లు కసుకుంటూ, పార్వతమ్మగారికి జబ్బుచేసి మంచంపట్టారు. ఆ రోజుల్లో ఎక్కువసేపు అక్కడే గడిపేదాన్ని నేను. జానకి ఎంతో నిబ్బరంతో తల్లికి సేవ చేసిందిగాని, మూడ్రోజులు పార్వతమ్మగారికి స్పృహలేక, బ్రతుకుతుందన్న ఆశకూడా పోయినప్పుడు ఇక ఆపుకోలేక నన్ను పట్టుకుని బావురుమంది. ఆ పిల్లను నా గుండెలకు హత్తుకుని 'నేను చెబుతున్నాగా, మీ అమ్మ ప్రాణానికేం భయంలేదు" అని ధైర్యం చెప్పానే గాని నా గుండె పీచు పీచు మంటూనే ఉంది. దేవుడి దయవల్ల తొందర్లోనే ఆవిడ కోలుకోవడం జరిగింది. ఆపత్సమయంలో ఆదుకున్నానని ఆకాశానికెత్తేశారు నన్ను. ఆ మాత్రం చేసుకోలేకపోతే ఇరుగూ పొరుగూ ఎందుకూ అని వారించాను..

పార్వతమ్మగారు బాగాలేచి తిరగగల్గిన తరువాత జానకి అప్పుడప్పుడూ ఇంటికి వస్తూండేది. నేను పూజ చేసుకునే సమయానికి సరిగ్గా ఇంటిపెరట్లో పూలు కోసుకుని వచ్చి దేవుడి గదిముందు అలా చూస్తూ కూర్చునేది. రానురాను నేనంటే బాగా చనువేర్పడింది. కాలేజి నుండి రాగానే ఒక్కసారైనా 'పిన్నిని' పలకరించందే తోచేదికాదు తనకి.

ఇలాగే రోజులు దొర్లిపోతున్నాయి. శలవుల్లో కృష్ణ వచ్చి వెళ్లాడు. సరోజ మాత్రం రాలా.... పెద్దబ్బాయీ, కోడలూ ఏ నాలుగేళ్లకో గాని రారు. అద్దె ఇంట్లోని పిల్లలు నా పిల్లలుగా ఉంటున్నారు. జానకి కూడా ఏమాత్రం సంకోచం లేకుండా తిరుగుతోంది.

ఒకరోజు హాల్లో రేడియో ట్యూన్ చేస్తూ కూర్చుంది జానకి. నేనూ అక్కడే ఓ కుర్చీలో కూర్చున్నాను. జానకి నాలుగు వైపులా దృష్టి సారించి నావైపు చూసింది.

"ఏమిటమ్మాయ్ కొత్తగా అలా చూస్తున్నావ్?" అన్నాను.

"అటు చూడండి పిన్నీ ఆ పటాలన్నీ ఎలా వేలాడదీశారో ? మంచి సీనరీలు, రవీంద్రుని ఫోటో, దేవుళ్ల పటాలూ అన్నీ కలిపి గోడలంతా నింపేశారు కదా ! "వాటి అందమూ గోడ అందమూ రెండూ పోయాయ్" అంది సాలోచనగా. ఆపిల్ల కళ్లల్లో వాటినంతా శుభ్రంగా సర్దాలన్న కుతూహలం కనిపిస్తూనే ఉంది. నేను నవ్వి,

"నిజమేనే అమ్మాయ్. ఈ ఇంట్లోకి మేము వచ్చినప్పటినుండి అమ్మాయిగాని, అబ్బాయిగాని నిలకడగా ఇంట్లో లేరుకదూ. అలా వచ్చి ఇలా వెళ్లిపోయేవారే ! ఈమారు సంక్రాంతికి వెల్ల వేయించేటప్పుడు నువ్వే దగ్గిరుండి ఎలా ఉండాలో అలా వేయించేయ్." అన్నాను.

"ఓస్. అదెంతపని. అలాగే వేయిద్దాం పిన్నీ. ఇంకా ఈ కర్టన్, రేడియో కవరూ అన్నీ మార్చాలి ఏం ? టేబుల్ క్లాతూ, రేడియో కవరూ నేను కుట్టిపెట్టనా పిన్నీ ?" ఆపిల్ల కళ్లలోని ఉత్సాహమూ, చపలత్వమూ నన్నాకర్షించాయి. ఇల్లు సర్దుకోవాలనే ఆశా ఆకాంక్ష ఆడపిల్లలకు పుట్టుకతోనే వస్తాయేమో !

అన్నంత పనీ చేసింది జానకి. లేత నీలం రంగు తెరలూ, అదే రంగు టేబుల్‌క్లాతూ రేడియో కవరూ అన్నీ కొనిపించి అందంగా అమర్చింది. ఇంటికే కొత్త అందం వచ్చినట్టనిపించింది. ఎప్పుడూ దేన్నీ అంతగా గమనించని మావారు కూడా.

"బాగా ఉందే ! ఇక ఇవన్నీ చూసుకునే కోడలు పిల్ల రావల్సిందేను కృష్ణకు పెళ్ళి చేసెయ్యాలి ఏడు" అన్నారు నా మనస్సులో ఏదో తళుక్కుమంది. నిజమే. జానకి నెందుకు చేసుకోకూడదు? అందమూ, అణకువా, అన్నిటిలోనూ చెప్పుకోదగ్గ పిల్ల. ఈ సంబంధం స్థిరపడితే కృష్ణ అదృష్టవంతుడే అనుకున్నాను. అప్పటినుండి ఆ సంగతే నా మనసులో మెదలసాగింది.

జానకి మామూలుగానే వస్తోంది గాని నా కళ్ళు

మాత్రం జానకిని అన్ని కోణాల్నుండి పరిశీలించి తృప్తిపడుతున్నాను.

శలవుల్లో ఇంటికి వచ్చిన కృష్ణ,

"అమ్మా, సరోజ వచ్చిందా ?" అన్నాడు.

"లేదే ! ఏం ?" అన్నా.

"అహ. ఇల్లంతా కొత్తగా ఉంటేనూ !"

"అదా మన ఔట్ హౌస్‌లో లేదూ వాళ్ళమ్మాయి జానకి పనే ఇదంతానూ."

కృష్ణ ఉన్నన్ని రోజులూ జానకి ఎక్కువగా ఇటువైపుకు వచ్చేదికాదు. ఏ రెండుసార్లో వచ్చి కాసేపుండి వెళ్ళిపోయేది. ఒకరోజు కృష్ణ అన్నం తింటూ ఉండగా అడిగాను.

"వాళ్ల జానకి ఎలా ఉందిరా ?"

"ఎలా ఉండట మేమిటి ? బాగానే ఉంది."

"బి. ఏ. చదువుతోంది. మంచి పిల్ల. కాలేజీలో చదువుతున్నా కొంచెం కూడా గర్వంలేదు."

"ఇదివరకే చెప్పా వివన్నీ."

"అవునులే. చెప్పాను. మరోసారి చెబుతున్నా. ఆ అమ్మాయి గురించి నీ అభిప్రాయ మేమిటో చెబుదూ."

"మధ్య నా అభిప్రాయం దేనికీ అనే అడుగుతున్నా."

"అహ ! అడగవూ మరి ? అయితే చెబుతున్నా విను. ఆ అమ్మాయిని కోడలిగా చేసుకోవాలని ఉందిరా. పిల్ల లక్ష్మిలా ఉంది ఏమంటావ్ ?"

"అదా సంగతి. అవుట్‌హవుస్ కావాలని పట్టుబట్టి కట్టించింది ఇరుగూ పొరుగూ కోసం కాదన్నమాట. వియ్య మందాలనే ముందు చూపా! భలే అమ్మా" అంటూ వేళాకోళం పట్టించేశాడు.

"ఛ ! ఇష్టం లేకపోతే వద్దను కాని ఈ డొంక తిరుగు డెందుకూ ?" అంటూ కోప్పడ్డాను.

"నేనివ్వ డేమన్నా నేమిటి ?" అంటూ నావైపు చూసి నవ్వేశాడు.

ఔట్ హౌస్

మెరుస్తున్న కళ్ళవంక చూస్తే, వాడి ఇష్టాన్ని గ్రహించాను. అందంగా ఉన్న వాడిమొహంలో సిగ్గుదొంతరలు తొంగిచూశాయి. 'పిచ్చినాయన' అనుకున్నా.

మర్నాడు మామూలుగా ఇంట్లో అడుగుబెట్టిన జానకి చేతిలో మల్లెల మాలపెడుతూ, దగ్గర కూర్చోబెట్టుకుని "ఈరోజు ఒ సంగతి అడుగుతాను. దాచకుండా చెప్పాలి మరి." అన్నాను. "అలాగే" అంది నవ్వుతూ.

"మా కృష్ణని చూశావుగా."

"చూడకేం పిన్నీ."

"పిన్నిని కాదు. అత్తయ్య నవాలని" అన్నాను.

బెదరిపోతూ నావేపు చూసి లేచి నిలబడింది జానకి. అపుడా పిల్ల మొహంలో వెలువడిన భావాలేమిటో సరిగ్గా చెప్పలేను. ఆశ్చర్యమూ, ఆవేదనా, దుఃఖమూ అన్నీ కలిసిన భావం నిశ్చేష్టురాలై కళ్ళు మూసుకుంది.

"అలా అయిపోయా వేమిటి జానకి ? నీ కిష్టం లేకపోతే చెప్పు. నీ కిష్ట మయితేనే పెద్దలతో మాట్లాడదామని ముందుగానే నిన్నడిగాను" అన్నాను.

జానకి కళ్ళు తెరచి ఒక్క నిముషం నావైపు చూసింది. ఆమె కళ్ల వెంబడి అశ్రువులు ప్రవహిస్తున్నాయి. తెల్లబోయాను. "జానకి" అంటూ ఆపిల్ల చెయ్యి పట్టుకోబోయాను. తప్పించుకుని క్షణమాత్రంలో నాకు కనిపించకుండా పారిపోయింది.

నాకేమీ అంతుపట్టలేదు. తొందరపడ్డానా అనుకున్నాను. ఎదిగిన పిల్ల. పెళ్ళిమాటెత్తితే సిగ్గుపడాలి గాని ఆ కన్నీరేమిటి ? లోలోపల ఏదో భయంవేసింది నాకు.



"పోర్టరు [కూలీ] కావాలాండి......"

"అక్కర్లే... మా ఆయన ఉన్నారులే......!"

రెండుపక్షాలాగి వాళ్ళింటివేపు వెళ్ళాను. హాల్లో నేలమీద జానకి పడిఉంది. వంటిమీద స్పృహ ఉన్నట్టు లేదు. పార్వతమ్మగారికి తెలియనట్టుంది. గట్టిగా పిలిచాను. వచ్చి కూతురి నా పరిస్థితిలో చూసి తెల్లబోయారు. గబగబా నీళ్ళు తెచ్చి మొహంమీద చల్లారు. కాని జానక్కి తెలివి రాలేదు. నేనే వెళ్ళి పక్క వీధిలోని డాక్టర్ని తీసుకొచ్చాను.

"అప్పుడప్పుడూ ఇలా అవుతూంటుందా ?" అడిగారు డాక్టర్.

"నాలుగేళ్ల నుండీ లేదు. అంతకుముందు ఉండేది. అని బదులు చెప్పారు పార్వతమ్మగారు. కన్నీరు తుడుచుకుంటూ. నా కంతా అయోమయంగా ఉంది.

డాక్టర్ ఏదో ఇంజక్షన్ ఇచ్చాక తెలివి వచ్చింది జానకికి. త్వరగానే కోలుకుని మామూలుగా తిరగసాగింది. కాని, మా ఇంట్లోకి మాత్రం వచ్చేది కాదు. నేను పలకరిస్తే మాట్లాడేది కాని అందులో ఏదో వెలితి కనిపించేది. జానకి నాకు దూరమయిందని తెలిసింది. కాని నేను చేసిన అపరాధమేమిటో తెలిసింది కాదు.

కాలేజీలు తెరిచారు. ఒకరోజు జానకి ఇంట్లో లేకుండా చూసి పార్వతమ్మగారినే అడిగాను. ఆరోజు జానకి తెలివి తప్పి పడిపోయిన రోజున నేను జానకితో మాట్లాడిన విషయం చెప్పాను. పార్వతమ్మగారు,

"అందుకే అలా పడిపోయిందన్నమాట. ఇంతవరకూ నాతోకూడా చెప్పలేదుసుమండీ. దానికీ జన్మలో పెళ్ళి యోగం ఉన్నట్టు లేదు." అంటూ కళ్ళు తుడుచుకున్నారు.

నాకంతా అయోమయంగా ఉంది. బంగారంలాంటి పిల్ల. "ఏం జరిగింది?" అని ఎంతో ఆదుర్దాగా అడిగాను.

"మీరూ దానికి తల్లిలాంటివారు. మీతో చెబితే తప్పులేదు. మన మెవ్వరం దానికి చెయ్యగలిగింది లేదు. ఇది చాలా రోజుల సంగతి.

"మా అన్నయ్య కొడుకు అనంతం. చిన్నప్పటి నుండి అనంతం బావంటే ప్రాణం జానక్కి. వాడూ అలాగే ఉంటూండేవాడు. వాళ్ళిద్దర్నీ భార్యాభర్తల కిందే కట్టి మాట్లాడేవాళ్ళం పెద్దవాళ్ళమంతా. అదే నాటుకుపోయింది వారి మనసుల్లో ... అనంతం చదువు పూర్తికాగానే ఇద్దరికీ పెళ్ళి చేసెయ్యా లనుకున్నాం. కాని, మా దురదృష్టం. ఆఖరి సంవత్సరం చదువుతూండగానే అనంతానికి టైఫాయిడ్ వచ్చింది. టెలిగ్రాం అందుకుని మేమంతా వెళ్ళాం. కాని అనంతాన్ని బ్రతికించుకోలేక పోయాం. జానకి చేతిని తన చేతిలో పట్టుకుని తీరని కోరికలతోనే ఈ లోకాన్ని వదిలిపెట్టాడు. జానకి కెవ్వున కేకవేసి తెలివి తప్పి పడిపోయింది. అంతే తరువాత మళ్ళీ మనుషుల్లో పడటానికి చాలా రోజులు పట్టింది. జానకి ఎవరితోనూ మాట్లాడేది కాదు. నవ్వేది కాదు. గలగలా నవ్వుతూ తిరిగే జానకి గంభీరంగా తయారయింది. ఏడవదు. ఎవరితోనూ తన దుఃఖాన్ని చెప్పుకోదు. అలాగే తిరుగుతూంటూండేది.

43 వ పేజీ చూడండి

17-7-1964 శుక్రవారము మొదలు 23-7-1964 గురువారము వరకు

మీ	మే	వృ	మి
	గు	కు శు	రా
శ	వారఫలం		ర బు
	మహేష్		
కే		చం	

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం ప్రారంభంలో బాగానే ఉంటుంది. కాని వారం మధ్యలో వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు తల్లక్రిందులయ్యే ప్రమాదం ఉంది. రాబోయే సహాయాన్నిగాని, డబ్బునుగాని నమ్మి ఏ వ్యవహారం ప్రారంభించడం మంచిదికాదు. ఉద్యోగంలో మీ పరిస్థితి యధాతథంగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో కొన్ని అనుకూలమైన మార్పులు రావచ్చును. రావలసిన డబ్బును గురించి, సమయానికి వస్తుందా? రాదా అనే ఆందోళన కలుగుతుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం వారం మధ్యనుంచి అంత బాగా ఉండకపోవచ్చును. అలంకార వస్తువులు కొంటారు. శుభ మూలంగా ధన వ్యయం జరుగుతుంది.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి,
మృగ 1, 2 పా.)

ఈ వారం మొత్తంమీద గతవారంకంటే బాగా ఉంటుంది. వృత్తివ్యాపారాల్లో వారం మధ్యనుంచి క్రమాభివృద్ధి సాధిస్తారు. వ్యాపారంలో జరుగవలసిన పనులు చురుకుగా సాగడం వలన ఆదాయం స్వల్పంగా పెరగవచ్చును. ఉద్యోగంలో పెద్ద మార్పులను ఆశించడానికి సమయం కాదుగాని ప్రతికూలతకూడా ఏమీ ఉండదు. కోర్టు వ్యవహారాల్లో ముఖ్య పరిణామాలకు దారితీసే సంఘటనలు జరుగవచ్చును. ఆరోగ్యం బాగా ఉన్నా వారాంతంలో ఏదో ఒక కారణంగా ఆందోళన కలుగుతుంది. కొన్ని కుటుంబ వ్యవహారాలను గూర్చి పునరాలోచించవలసి వస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు వచ్చే సూచనలు ఉన్నాయి.

మిథునం :

(మృగశిర 3, 4 పా ఆరుద్ర, పునర్వసు,
1, 2, 3 పా.)

వారం ప్రారంభంలో బాగా ఉన్నా వారాంతానికి అన్ని వ్యవహారాల్లోనూ చికాకులను ఎదుర్కోవాలసి వస్తుంది. మీ మనుష్యులే మిమ్మల్ని మోసం చేసే ప్రమాదం ఉంది కాబట్టి సాధ్యమైనంత వరకు ప్రతి వ్యవహారమూ స్వయంగా చూడటం మంచిది. వ్యాపారంలో చిన్న పనులకుకూడా ఎక్కువ కృషిచేయవలసి వస్తుంది. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు కొంచెం బాగా ఉండవచ్చును. వృత్తి ఉద్యోగాల్లో ఇతరులు చేసిన పొరబాటుకు కూడా మీరే బాధ్యత వహించవలసి ఉంటుంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉన్నా కాలడం, జారిపడడంవంటి ప్రమాదాలు కలగవచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యం, సంతోషం లభిస్తాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.)

ఈ వారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో ఆకస్మికంగా ఒడుదుడుకులు రావడంవలన విశేషమైన వ్యయప్రయాసలకు గురి కావలసి వస్తుంది. కాని శ్రమకు తగిన ఆదాయం కూడా ఉండడంవలన సంతృప్తికరంగానే ఉండవచ్చును. వృత్తిలో ప్రయోజనంగల మార్పులు వస్తాయి. వారం మధ్యలో ఉద్యోగంలో ముఖ్యమైన కాగితాలు గాని, వస్తువులు గాని పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగరీత్యా చేయవలసిన ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా శరీర శ్రమతో కూడిన వ్యవహారాలు మంచివికావు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉన్నా కొంచెం బలహీనత చేయవచ్చును. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం పరిస్థితి అప్పుడప్పుడు కొంత అననుకూలంగా కన్పించినా మొత్తంమీద బాగా ఉంటుంది. భారీఎత్తున చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. భాగస్వాములతో భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయిగాని వాటివల్ల ముఖ్యమైన కార్యక్రమాలు ఆగిపోవు. వృత్తి ఉద్యోగాల్లో మీకు విశేషమైన ప్రాబల్యంగల వ్యక్తి అండదండలు లభించడం వలన భవిష్యదభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందక కొంత ఇబ్బంది కలుగవచ్చును. ఆరోగ్యం బాగానే ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు రావచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. బంధువులతో భేదాభిప్రాయాలు రావచ్చును. అనవసర వ్యయం చేస్తారు.

ఈ వారము ధరలు

ధాన్యం ధర కొంచెం తగ్గవచ్చును. అపరాల ధరలు నిలకడగా ఉంటాయి. వారాంతంలో బెల్లం ధరలో ఒడుదుడుకులు రావచ్చును. నూనె, నువ్వుల ధరలు కొంచెం తగ్గి నిలబడతాయి. వస్త్రాల ధర కొంచెం పెరగవచ్చును.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈ వారం మీరు అనుకొన్న పనులన్నీ విశేషమైన ప్రయాస లేకుండా జరిగిపోవడం వలన వృత్తి వ్యాపారాల్లో అభివృద్ధిని సాధించగల అవకాశం ఉంది కాని పోటీవారితో తీవ్రమైన భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అంత ప్రోత్సాహకరంగా ఉండకపోవచ్చును. ఏ వ్యవహారాలు ఎలాగ ఉన్నా ఈ వారం ఆర్థికంగా మాత్రం బాగా ఉండవచ్చును. స్థిరాస్థి వ్యవహారాల్లో ఉన్న వ్యతిరేకత క్రమంగా తగ్గిపోతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి.

స్త్రీలకు—సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ,
1, 2, 3 పాదాలు)

ఈ వారం చిత్రంగా ఉంటుంది. మీకు ఇంతవరకు సన్నిహితులుగా ఉన్నవారికి వ్యతిరేకంగాను, ఇతరులకు అనుకూలంగాను వ్యవహరించవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల్లో ప్రతికూలత ఉండదు గాని విశేషమైన అనుకూలతను కూడా ఆశించడానికి సమయం కాదు. ఆర్థిక వ్యవహారాల్లో ఏర్పడిన చిక్కులు తగ్గుముఖం పట్టవచ్చును. ఉద్యోగం సాధారణంగా ఉంటుంది. ముమ్ముందు ఉపయోగించగల వ్యక్తులతో పరిచయం ఏర్పడవచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధువులకు సంబంధించిన వ్యవహారాల్లో ఎంత కృషి చేసినా మెప్పు లభించకపోవచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది, కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉండవు. వారాంతంలో మానసికాందోళన.

వృశ్చికం :

(విశాఖ 4—వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంతవరకు చికాకులతో ఉన్న వ్యవహారాల్లో అనుకూలత ఏర్పడవచ్చును కాని మీరు ఎంతో కృషి చేసి ఒక దారికి తెచ్చిన వ్యవహారాల్లో మరల చికాకులు రాగల సూచనలు ఉన్నాయి. రాబోయే డబ్బును నమ్మి ఏ వ్యవహారమూ ప్రారంభించడం మంచిదికాదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం

రావచ్చును. వృత్తి ఉద్యోగాల్లో మీకు అనుకూలంగా చిన్నచిన్న మార్పులు రావచ్చును. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయ తగదు. ప్రేమ వ్యవహారాల్లో ప్రోత్సాహం లభిస్తుంది. సాహిత్య వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించుటకు తగిన అవకాశం లభించవచ్చును.

స్త్రీలకు—ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబ కార్యక్రమాల్లో కొన్ని మార్పులు రావచ్చును. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం అన్ని వ్యవహారాల్లోను జాగ్రత్తగా ఉండడం అవసరం. వృత్తి వ్యాపారాల్లో వారం మధ్యలో ఆకస్మికంగా కొన్ని చిక్కులు రావడం వలన మీరు ఇంతవరకు క్రమక్రమంగా సాధించిన అభివృద్ధి వ్యర్థమయిపోయే ప్రమాదం ఉంది. మీ ఎదుట మిమ్మల్ని పొగడుతూ, చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి ఉంటుంది. ఉద్యోగంలో అధికారులతో అభిప్రాయ భేదాలు రావచ్చును. రక్త సంబంధమైన అనారోగ్యం చేయగల సూచనలు ఉన్నాయి. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. రాజకీయ వ్యవహారాల్లో చాలా శ్రమమీద మీ స్థానాన్ని నిల్పుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఈ వారం ఆరోగ్యం అంత బాగా ఉండక పోవచ్చును. గాని ఆర్థికంగా మాత్రం బాగా ఉంటుంది. వ్యాపారం ప్రోత్సాహకరంగా ఉంటుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల కంటే స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. వృత్తి ఉద్యోగాల్లో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఉద్యోగంలో మీరు కోరే మార్పులకోసం ప్రయత్నం చేయడానికి తగిన సమయం. సంతానానికి సౌఖ్యం, సంతోషం లభిస్తాయి. వారాంతంలో అనవసర వ్యయం జరగవచ్చును. అన్ని వ్యవహారాల్లో ధైర్యంగా ముందుకు వెళ్లవలసిన సమయం.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో విజయాన్ని సాధిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,

ఈ వారం మొత్తంమీద సంతృప్తికరంగా ఉంటుంది. వ్యాపారంలో నూతనావకాశాలు ఆకర్షణీయంగా కన్పిస్తాయి గాని ఫలితం చేతికి వచ్చే వరకు నమ్మడానికి అవకాశం లేదు. వ్యాపారం ప్రోత్సాహకరంగా ఉన్నా మీరు అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొని పోవడంవలన మీరు పొందవలసిన లాభాన్ని పొందలేకపోయే సూచనలు ఉన్నాయి. వృత్తి ఉద్యోగాల్లో ఆదాయం, అంతమాత్రం పెరగడానికి అవకాశం ఉంది. ఉద్యోగంలో మీ శక్తి సామర్థ్యాలు పరిగణనలోనికి వస్తాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు రావచ్చును. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో మార్పులు రావు. సంతానానికి అనారోగ్య సూచనలు ఉన్నాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

వృత్తి వ్యాపారాల్లో వారం ప్రారంభంలో మీకు ఇష్టంకాని పరిస్థితులు ఏర్పడడంవలన, తరువాత కొంచెం అనుకూలంగా ఉన్నప్పటికీ మీకు సంతృప్తి కలగకపోవచ్చును. వ్యాపారంలో సులభంగా జరుగవలసిన పనులకు కూడా ఆటంకాలు రావచ్చును. వ్యాపారంలో మీ ఆలోచనలు, మీ వ్యవహారాల్లో కంటే ఇతరులకు సలహా రూపంలో బాగా ఉపకరిస్తాయి. ఉద్యోగంలో అవన్నీ మీది, అనుభవం మరొకరిది అయ్యే పరిస్థితి ఏర్పడవచ్చును. వారం ప్రారంభంలో చేయవలసిన ప్రయాణాలు వారం మధ్య వరకూ ఆపడం మంచిది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. బంధుమిత్రుల సమావేశాల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు కొంటారు.

★

జన్మదిన ఫలం

జూలై-17

ఈ సంవత్సరం బాగానే ఉంటుంది. వ్యాపారంలో ఒడుదుడుకులు లేకుండా అన్ని వ్యవహారాలు సాగిపోతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు. సంవత్సరం మధ్యలో వ్యాపారంలో పోటీ తీవ్రంగా ఉండవచ్చును కానీ మీకు నష్టం ఏమీ కలగదు. వృత్తిలో మీరు ఎదురుచూచిన మార్పులు రాగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగస్థులకు కొంత శ్రమ పెరిగినా తగిన ప్రయోజనం ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందక కొంత ఇబ్బంది కలగవచ్చును గాని కొంతమంది మిత్రులు సకాలంలో తోడ్పడగలరు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో మార్పులురావు గాని బంధువుల మూలంగా మీకు కొంత ఆందోళన కలగవచ్చును. దూర ప్రయాణాలు చేస్తారు. విద్యార్థులు చాలా శ్రమ మీద కృతార్థులు కావచ్చును. కళాకారులకు, ఇంజనీర్లకు యోగవంతమైన కాలం.

జూలై-18

ప్రతి క్షణమూ హోరాహోరీగా పోరాడితేనే కాని ఏ కార్యమూ సాధించలేరు. ఆర్థికంగా ఈ సంవత్సరం బాగానే ఉంటుంది గాని మీ హితవును కోరేవారితోనే మీకు భేదాభిప్రాయాలు వచ్చే సూచనలు ఉన్నాయి. వాద ప్రతివాదాలకు దిగడానికి సమయం కాదు. వ్యాపారంలో మామూలుగా జరిగే వ్యవహారాలకు కూడా ధన వ్యయం చేయవలసి ఉంటుంది. వృత్తి ఉద్యోగాలు సామాన్యంగా ఉంటాయి. మార్పుల కోసం ప్రయత్నం చేయడానికి ఇది సమయంకాదు. ఆరోగ్యం అంత బాగా ఉండదు. కుటుంబ వ్యవహారాలు కొంచెం శ్రమ మీద నెరవేరతాయి. శుభకార్య విషయంలో మీరు ఇంతవరకు ఒక దారికి తెచ్చిన వ్యవహారాలను కూడా పునరాలోచించవలసి ఉంటుంది. సంవత్సరాంతంలో అన్ని వ్యవహారాలూ సానుకూలం పడతాయి. విద్యార్థులకు ఏప్రిల్ పరీక్షలు బాగా ఉంటాయి.

జూలై-19

ఈ సంవత్సరం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుంది. వ్యాపారంలో ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. ఆదాయంతోపాటు హోదా కూడా పెరుగుతుంది. భారీఎత్తున చేసే వ్యాపారాలు లాభిస్తాయి. మీరు ఇంతవరకు రాదనుకొన్న డబ్బు కూడా చేతికి అందుతుంది. వృత్తిలో నూతన మార్గాలు లభిస్తాయి. ఉద్యోగంలో ఉన్నత స్థానం లభించగల సూచనలు ఉన్నాయి. మీ అభిప్రాయాలు అమలు జరుపడానికి అవకాశం లభించడంవలన మీ శక్తి సామర్థ్యాలు రుజువు అవుతాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి. రాజకీయ వ్యవహారాల్లో అనుకూల పరిణామాలు ఏర్పడవచ్చును. ప్రతిపక్షాలు బలహీనపడడంవలన మీ అభివృద్ధి మార్గం నిష్కంటకం అవుతుంది. అన్ని వ్యవహారాల్లోను అనవసర వ్యయం జరుగుతుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

జూలై-20

మీరు ఎంత ధైర్యంగా వ్యవహరించినా పరిస్థితులు విషమించడంవలన మీరు ఏమీ చేయలేని స్థితి ఏర్పడవచ్చును. మీ మిత్రులుగాని, దూరపు బంధువులుగాని కొంతవరకు సాయం చేస్తారు. వ్యాపారంలో ప్రతి పనికీ ఏదో ఒక ఆటంకం కలుగుతూ ఉండడంవలన మీరు పొందవలసిన లాభాన్ని కూడా పొందలేకపోవచ్చును. సంవత్సరం మధ్యలో అన్ని వ్యవహారాలూ చాలవరకు చక్కబడతాయి. వృత్తి ఉద్యోగాల్లో మీకు అనుకూలంగా చిన్నచిన్న మార్పులు రావచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది గాని మానసికాందోళన కలగవచ్చును. కుటుంబ వ్యవహారాలు యథాతథంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో శ్రమమీద మీకు తగిన స్థానాన్ని సంపాదించగలరు. ప్రయాణాలకు ఆటంకాలు వస్తూ ఉంటాయి. విద్యార్థులు శ్రద్ధగా మొదటమంచీ చదవడం మంచిది.



కె. గోపాలరావు సమర్పించు

అశ్వరాజా పిక్చర్స్ వారి...

శ్రీ సత్యనారాయణ మహాత్మ్యం

మాటలు-పాటలు: సముద్రాల జూనియర్
మ్యూజిక్: ఘంటసాల · ఆర్ట్: వాలి · డ్యాన్స్: వెంపటి
సహదర్శకుడు: కె.వి. నందనరావు

NEGATIVE RIGHTS CONTROLLED BY:
VANIE FILM DISTRIBUTORS...

డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫి
సి. నాగేశ్వరరావు


స్క్రీన్‌ప్లే - పర్యవేక్షణ
కె. గోపాలరావు


నిర్మాత:
పి. సత్యనారాయణ B.A.

వాణీ రిలీజ్

REVATHI

STUDIO Keti







జన్మదినఫలం

జూలై -21

ఈ సంవత్సరం మొత్తంమీద బాగా ఉన్నా అన్ని వ్యవహారాల్లోను ఎన్నో చిక్కులను ఎదుర్కోవలసి ఉంటుంది. సంవత్సరంలో మొదటి సగం కంటే రెండవ భాగం బాగా ఉంటుంది. వ్యాపారంలో క్రమాభివృద్ధిని సాధిస్తారు. వృత్తి ఉద్యోగాల్లో పోటీవారితో పోటీ పెరగడంవలన మానసికాందోళన కలగవచ్చును. కాని, కొంతమంది ప్రముఖవ్యక్తులు సమయానికి తోడ్పడడం వలన మీరు అభివృద్ధిని సాధించవచ్చును. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. అప్పుడప్పుడు అనారోగ్యం చేస్తూ ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావడంవలన కొన్ని కార్యక్రమాలు నిలచిపోవచ్చును. రాజకీయ వ్యవహారల్లో దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే పరిణామాలు సంభవించవచ్చును. విలువైన అలంకార వస్తువులు కొంటారు. విద్యార్థులకు ఏప్రిల్ పరీక్షలు బాగా ఉంటాయి.

జూలై -22

ఈ సంవత్సరం చిత్రంగా ఉంటుంది. మీకు యిష్టమైనవారికి వ్యతిరేకంగాను, ఇతరులకు హితంగాను వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వ్యాపారంలో ఒడుదుడుకులు వస్తూ ఉండడంవలన మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా కొనసాగవు. అధికారులవలన జరుగవలసిన పనులు ఆలస్యం కావడంవలన వ్యయప్రయాసలకు గురి కాగలరు. భాగి యొత్తున చేసే వ్యాపారాలు కొంత కాలంపాటు వాయిదా వేయడం మంచిది. వృత్తి ఉద్యోగాల్లో ఉన్నదానితో తృప్తి పొందడమే ప్రస్తుతానికి ఉత్తమం. అనవసరంగా అధికారుల మందలింపులకు గురి కాగల సూచనలు ఉన్నాయి. రక్త సంబంధమైన అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంవత్సరాంతానికి మీ పరిస్థితి చాలవరకు చక్కబడవచ్చును. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగలరు.

జూలై -23

ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. వ్యాపారంలో మీరు ఇంతవరకు ఒక దారికి తెచ్చిన వ్యవహారాలు కూడా మరల మొదటికి వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి క్షణం ఏవో సందేహాలు కలుగుతూ ఉండడంవలన సాహసించి ఏమీ చేయలేరు. ఏ వ్యవహారాలు ఎలాగ ఉన్నా ఆదాయం పెరగగల సూచనలు ఉన్నాయి. వృత్తి ఉద్యోగాల్లో కలహ ప్రసంగాలు రావచ్చును. మీకు అనుకూలమైన మార్పులను ఆశించడానికి సమయం కాదు. ముఖ్యమైన్ల కాగితాలు కాని, వస్తువులు కాని పోవచ్చును. మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా కొన్ని వ్యవహారాలు కోర్టు వరకు వెళ్ళగల సూచనలున్నాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ప్రేమ వ్యవహారాల్లో ప్రోత్సాహం ఉండదు. విద్యార్థులు శ్రద్ధగా చదువవలసి ఉంటుంది. ★

వనితాలోకం 'ప్రత్యేకవ్యాసావళి'లో తొమ్మిదవవ్యాసం

ఉద్యోగాలు: స్త్రీల ఇబ్బందులు



మందరపు లలిత

ఉద్యోగం పురుష లక్షణం అన్నారు కదా! మరి ఉద్యోగం స్త్రీకి అవలక్షణమనా ఇందులోని ఉద్దేశం? బహుశా వెనుక అలా అనుకున్నారేమో కాని ఆరోజులు మారాయి. స్త్రీ వంటింటి కుందేలు అనుకునే రోజులు గతించాయి.

ఈనాడు విద్య, ఉద్యోగాల్లో స్త్రీలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. ఈ కాలంలో ఉద్యోగం 'మానవ' లక్షణం.

చదువు లేనిదే ఉద్యోగం రాదు. చదువు రానివాళ్లు ఫ్యాక్టరీలు, పొలాల్లో కూలీలుగా పనిచేయటం తప్పించి ఆఫీసులకు వెళ్లి ఉద్యోగాలు చేసే సమస్య లేనేలేదు. ఈ దశాబ్ద కాలంలో స్త్రీ విద్య పట్ల తల్లిదండ్రుల శ్రద్ధ బాగా పెరిగింది ప్రభుత్వ ప్రోత్సాహం ఎక్కువైంది. చదువు కున్న స్త్రీలంతా ఉద్యోగాలు చేయటంలేదు. ఆమాటకొస్తే చదువుకున్న మగవాళ్లలో కూడా ఉద్యోగాలు చేయకుండా తాత ముత్తాతలు సంపాదించిపెట్టిన ఆస్తిని కరిగిస్తూ కాలక్షేపం చేసే వాళ్లు కనబడుతూనే ఉన్నారు. కాని ఇటీవల మధ్య తరగతి స్త్రీలలో కాస్త ఏమాత్రం చదువుకున్న వాళ్లయినా తప్పనిసరిగా ఉద్యోగాలలో చేరుతున్నారు. స్త్రీలు టీచర్లు, వైద్యులు, నర్సులుగా ఎక్కువ రాణిస్తారు. అయితే మిగతా ఉద్యోగాలను కూడా వారు చాకచక్యంగానే నడుపుకురాగలరు. నేడు స్త్రీలు అడుగుపెట్టని ఉద్యోగం కనపడదు.

అయితే ఉద్యోగ నిర్వహణలో స్త్రీలకున్న ప్రత్యేక సమస్య లేమిటి, వారి ప్రతిపత్తి ఏమిటి అనే విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించాల్సి ఉన్నది.

ఉద్యోగాలు చేసే స్త్రీలను (అసలు ఎవరినైనా అంతే) స్థూలంగా రెండు వర్గాలుగా విభజించ వచ్చును. (1) అవివాహితులు (2) వివాహితులు. అవివాహితులను మళ్లా మూడు రకాలుగా విడదీయవచ్చును. వారు (1) పెళ్లి అయ్యేంత వరకు ఇంట్లో గోళ్లు గిల్లుకుని కూర్చోలేక సరదా కొద్దీ ఉద్యోగంలో చేరిన ఆగర్భ శ్రీమంతులు. వీరికి డబ్బు ఇబ్బంది ఉండదు కాబట్టి ఉద్యోగం మీదే వారి జీవితం ఆధారపడి ఉండదు. (2) ఆర్థిక పరిస్థితులు బాగుండక కుటుంబాన్ని ఆదుకోవటానికి, కనీసం తమభారమైనా తల్లిదండ్రులకు లేకుండా చేయడానికి ఉద్యోగాలు చేసే మధ్య తరగతివారు, నిరుపేదలు. (3) కేవలం ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఉద్యోగాన్ని కాంక్షించేవారు.

వివాహితుల్లో మూడు రకాలవారున్నారు :—
(1) వేణ్ణీళ్లకు చన్నీళ్లు తోడుగా భార్యాభర్తలిద్దరూ కలిసి ఉద్యోగం చేస్తే సంసారాన్ని సాఫీగా నడుపుకోవచ్చునని దూరదృష్టితో ఆలోచించే వారు. (2) పెళ్లి మాటలు జరిగినప్పుడు 'అమ్మాయి చివరిదాకా ఉద్యోగం చేస్తే కట్నం తీసుకోను' అనే 'ఎగ్రిమెంటు' షరతు పెట్టే పెళ్లికొడుకులు కొందరున్నారు. ఎంతటి మహా ఒప్పందాలైనా సవరింపబడవచ్చును కాని ఈ షరతు ఇసుమంతైనా సడలింపబడదు. ఈ షరతుకు లోబడి పిల్లలతో ఇబ్బందిగా ఉన్నా విధిలేక ఉద్యోగంచేసే గృహిణులు (3) వితంతువులు, భర్త విడిచిపెట్టిన వాళ్లు, భర్తను విడిచిపెట్టినవాళ్లు—

ఉద్యోగాలు చేసే అవివాహితులకు ఎదురయ్యే ముఖ్యమైన సమస్య ఒకటి ఉన్నది. తల్లిదండ్రులతో ఉన్నవాళ్లకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. కాని పొరుగూరిలో ఉద్యోగం చేసేవాళ్లకు ఉండటానికి సురక్షితమైన చోటు కావాలి. పెద్ద పట్టణాల్లో ఉద్యోగాలు చేసే స్త్రీలకు ప్రత్యేకంగా హాస్టళ్లు ఉన్నాయి. అలాంటి హాస్టళ్లు లేని ఊళ్లలో ఉద్యోగం చెయ్యాలంటే ఆడవారికి అవస్థే. స్త్రీలు బ్రహ్మచారుల మాదిరిగా గదులు అద్దెకు తీసుకుని ఉండటం క్షేమమూ కాదు, వాంఛనీయమూ కాదు.

వివాహిత స్త్రీలు ఉద్యోగాలు నిర్వహించుకుని రావటం అంత తేలిక పనేమీ కాదు. ఇంటిని పని దిద్దుకుని వేళకు ఆఫీసుకెళ్లి ఆపని సక్రమంగా చేసుకురావాలంటే గృహిణి బాధ్యతలు రెట్టింపు అవుతాయి. భర్త ఉద్యోగం ఒక్కటే చేసుకొస్తాడు. భార్య ఇంటిపని, బైటిపని రెండూ చూసుకోవాలి. పిల్లలు లేనివారైతే కొంత నయం. ఆఫీసు సమయంలో వాళ్లను ఎవరి కప్పగించాలనే సమస్య ఉండదు. పిల్లలున్న వాళ్లకు, ముఖ్యంగా చంటిపిల్లలు ఉన్నవాళ్లకు ఇది పెద్ద సమస్యగానే ఉంటుంది. విదేశాల్లో ఉన్న సదుపాయాలు మనకు లేవు. తల్లి ఆఫీసుకెళ్తే ఆవిడ ఆఫీసు నుండి ఇంటి కొచ్చేంతవరకు జాగ్రత్తగా వాళ్ల ఆలనా పాలనా చూసే నర్సరీలు ఉంటే ఫర్వా లేదు. నర్సరీ లేకపోయినా అత్తగారో లేక పనిపాటా చేయగల ముసలమ్మో ఉంటే చాలు. పిల్లల్ని వాళ్లమీద వదిలేసి తల్లి ఆఫీసు కెళ్ల వచ్చును.

చదువుకునే ఈడు పిల్లలైతే వాళ్లను బడికి పంపించి ఇటు భార్యాభర్తలు ఇంటికి తాళం వేసుకుని వెళ్లొచ్చు. ఎటొచ్చీ చంటిపిల్లలతోనే అవస్థగా ఉంటుంది. అత్తగారు ఓపిక ఉన్నావిడైతే కోడలు ఇంటికి వచ్చేంతవరకు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. లేకపోతే కోడలు ఇంటికి తిరిగొచ్చేంతవరకు శాపనార్థాలు పెడుతూనే ఉంటుంది.

ఊహ తెలిస్తే కొందరు పిల్లలు అమ్మను విడిచి [illegible]

ఆవిడకో ఏడాది కొడుకు. సెలవుల్లో వాడికి తల్లి బాగా అలవాటైంది. తీరా బడి తెరిచిన రోజున తల్లి వాడి నెలాగో తప్పించుకుని బడికి వెళ్లేవరికి వాడు ఆ రోజంతా గగ్గోలు పెట్టాడు. అత్తగారికి వాడిని పట్టుకోవటం సాధ్యంకాక ప్రాణాలు సొలొచ్చాయి. వాడిని, కోడల్ని శాపనార్థాలు పెడుతూ కూర్చున్నది. కోడలు బడి నుంచి వచ్చీ రాగానే వాడిని ఆవిడ దగ్గర పడేసి "ఇంక నీ పిల్లాడిని నువ్వు చూసుకోవమ్మా. ఇంత సేపూ నా ప్రాణాలు తోడేసాడు. ఉద్యోగం కాదు గాని నాకు ఉపకారంలా ఉన్నది" అంటూ తన అక్కసంతా వెళ్లగక్కింది. కోడలు చిన్నబుచ్చుకుని తర్వాత భర్తను మెల్లిగా అడిగింది. "పిల్లవాడితో బడికి వెళ్లటం అవస్థగా ఉన్నది. అత్తగారు వాడిని చూడలేక విసుక్కుంటున్నారు. ఉద్యోగానికి రాజీనామా యివ్వాలని ఉన్నది. ఇవ్వమంటారా ?" అని.

భర్త మండిపడ్డాడు. "ఇలాంటి సాకులన్నీ నా దగ్గర పనికిరావు. నిన్ను పెళ్లి చేసుకునేటప్పుడు మీవాళ్లు నీచేత ఎల్లకాలం ఉద్యోగం చేయించటానికి ఒప్పుకున్నారా, లేదా ? పిల్లవాడిని చూసేందుకు ఏ పనిపిల్లనైనా కుదుర్చుకో. అంతేగాని ఉద్యోగం మానటానికి వీల్లేదు" అని ఖచ్చితంగా చెప్పాడు. భర్త చెప్పినట్టుగానే ఆవిడ పిల్లవాడిని ఎత్తుకుని ఆడించడానికి ఒక పనిపిల్లను కుదుర్చుకుని చూసింది. ఆ పనిపిల్ల ఒకరోజు వస్తే రెండు రోజులు ఎగనామం పెట్టేది. పైగా దానికి డబ్బుకు తోడు రెండు పూటలా తిండి పెట్టాలి. మధ్య తరగతి కుటుంబీకులకు ఇలాంటి ఖర్చు భరించరానిదే. పనిపిల్ల పిల్లవాడిని సరిగా చూడకుండా వాడిని నానా తిప్పలు పెట్టేది. చిట్టచివరకు ఆవిడ పనిపిల్లతో లాభంలేదని దానిని మాన్పించి యథాప్రకారం అత్తగారి శాపవార్థాలతో బడికి వెళ్లి రావటం ప్రారంభించింది. వాడు కాస్త ఎదిగితే అత్తగారి గొడవ ఉండదు కదా అనే ఆశతో. కాని వాడు ఎదిగేలోగానే మరొకడు తయారయ్యాడు. అయినా ఈనాటికీ ఆవిడ విధి లేదనుకుంటూ ఉద్యోగం చేస్తూనే ఉన్నది.

కొత్తగా పెళ్లయిన ఒక ఉద్యోగస్థురాలిని నేను కుతూహలంగా అడిగాను "మీకు రెండు పనులు చేయటం ఇబ్బందిగా లేదా?" అని. ఆవిడ తల అడ్డంగా తిప్పింది. "ఇబ్బందేమీ లేదండి. మేం ఇద్దరమేగా? మా అత్తగారూ వాళ్లు వేరేచోట ఉన్నారు. నేను రెండు పూటలకు ఒకేసారి వండేస్తాను. సాయంత్రం వెళ్లగానే కాఫీ కాచుకోవటం తప్పించి వంట పనేం ఉండదు" అంది. నాకు ఎక్కడలేని ఆశ్చర్యం వేసింది. చల్లటి కూడుతినే ఆ మొగుణ్ని తలచుకుంటే నాకు జాలికూడా వేసింది. ఆవిడకు ఇంటా, బైటా పని వత్తిడిగానే ఉండవచ్చును. కానీ ఆ విధంగా ఆరోగ్యానికి హానికరమైన పనులు చేయటం భావ్యంకాదు.

మగవాళ్లు ఇంటిపనులను అట్టే పట్టించుకోరు. భార్య చదువుకున్నదైతే ఇంక ఆ వంకే చూడరు. ఇంట్లో ఎవరికి బాగుండక పోయినా తల్లికే బెంగతప్ప తండ్రికి చీమకుట్టినట్లయినా ఉండదు. ఉద్యోగం చేస్తున్న ఒక తల్లి సంగతి చెప్తాను. ఆవిడకు ముగ్గురు పిల్లలు. ఎప్పుడూ ఎవరో ఒకరు తుమ్ముతూనో, దగ్గుతూనో ఉంటారు. ఒకసారి చంటిపిల్లకు జ్వరం వచ్చి రాత్రంతా నిద్రపోకుండా ఏడుస్తూ కూర్చుంది. పగలంతా ఆఫీసులో పనిచేసి వచ్చిన ఆ తల్లికి రాత్రంతా జాగారమే. తల్లికి కాస్త కంటిమీద కునుకు పడితే చాలు ఆ పిల్ల ఇంటి పెంకులు ఎగరగొట్టేది. తండ్రి పిల్ల ఏడుపు విని 'దాన్ని కాస్త బైటికి తీసుకెళ్ళు' అంటూ కసురుకున్నాడు. దాంతో ఆవిడ ఆ చంటి పిల్లను బైటికి తీసుకెళ్లి నిద్రంతా వదులుకుని ఎత్తుకుని జోకొట్టింది. అయినా ఆ పాపకు వంట్లో బాగుండక రాత్రంతా తను నిద్రపోలేదు, తల్లిని నిద్ర పోనివ్వలేదు. ఉన్న లీవంతా ఏనాడో అయిపోయింది కాబట్టి తెల్లారాక మళ్లా మామూలుగా ఇంటి పనులన్నీ చూసుకుని తల్లి ఆఫీసుకు బయల్దేరింది. ఆఫీసులో ఒకటే నిద్రమత్తు. ఆవలింతలు పైగా ఇంటి తనువు, పిల్లకెలా ఉన్నదో, అత్త దానికి వేళకు మందు పడుతున్నదో, లేదో అని బెంగ. పరధ్యానంగా ఒకదానికొకటి వ్రాసి పై అధికారి చేత చీవాట్లు తిని టైంకాగానే ఎక్కడ పని అక్కడే వదిలేసి ఇంటికి తిరిగొచ్చింది. పిల్లకు జ్వరం తగ్గి ఆ రాత్రి అల్లరి చేయకుండా పడుకుంది. కాని తల్లికి నిద్రపడితేగా? మర్నాడు ఆఫీసరు మరింకెన్ని చీవాట్లు వేస్తాడో అని లోపల బెంగ. తండ్రి మాత్రం నిన్నటి అంత నిశ్చింతగాను నిద్రపోయాడు! ఇల్లు, ఆఫీసు రెండిటి మధ్యా నలిగిపోతూ ఏ ఒక్కదానిలోనూ ఏకాగ్రత చూపించలేక రోజులు వెళ్లదీస్తున్నదావిడ.

ఆఫీసుల్లో పనిచేసే ఆడవాళ్లకు మధ్యాహ్నం పూట తిండి తినటానికి కాని కాస్త విశ్రాంతి తీసుకోవటానికి ఒక గది అవసరం. అలాంటి సదుపాయమేమీ, లేకపోతే ఇబ్బంది తప్పదు. ఆఫీసంతటికీ ఒకే అమ్మాయి ఉంటే ఒక్కర్తే హోటలుకు వెళ్లలేక, ఆఫీసులో తినటానికి చోటులేక కడుపు మాడ్చుకుని గంటలు లెక్క పెట్టుకుని కూర్చోవలసిందే? ఆకలి కాగలేక ఎక్కడో అక్కడ కూర్చుని తిన్నా ఎంతో ఇబ్బందిగానే ఉంటుంది.

ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ఉద్యోగం చేస్తున్నామని అనుకునే ఆడవాళ్లు అమాయకులనే చెప్పుకోవాలి. ఎందుకంటే డబ్బు కంట కనబడుతుందే తప్ప పైసా ఖర్చుపెట్టుకునే హక్కు ఉండదు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తున్న ఒక జంటను తీసుకుందాం. ఇద్దరూ చెరొక కాలేజీలో లెక్చరర్లు. భార్య జీతం తీసుకోగానే ఆఖరి పైసతో సహా భర్త చేతిలో పెట్టాలి. ఆవిడ బస్సు చార్జీలు, మధ్యాహ్నం టిఫిను వగైరా చిల్లర ఖర్చులకు అతడు కనికరించి నెల అంతటికీ ఓ పాతిక రూపాయిలు చేతిలో పెడతాడు. ఆవిడ ఆ డబ్బే పొదుపుగా వాడుకుంటూ నెల నెట్టుకొస్తుంది. అనుకోని ఖర్చు ఏదైనా వస్తే మళ్లా భర్తను యాచించాల్సిందే. అతడు ఖర్చు లెక్కా జమా వివరాలన్నీ అడిగి తనకు ఇవ్వాలని ఉంటే ఆవిడ డబ్బులోనుంచి ఏ అయిదో తీసి ఉదారంగా దానం చేస్తాడు జాగ్రత్తగా ఖర్చు పెట్టుకోమని హెచ్చరిస్తూ. పెళ్లయిన కొత్తలో ఇద్దరి డబ్బూ ఒకటే, ఎవరి డబ్బు ఎవరి దగ్గర ఉంటే ఏమిటి అని సర్దుకు పోవచ్చును. అదే కాస్త పాతపడ్డాక అవసరానికి చేతిలో చిల్లిగవ్వలేక పోతే ఇంక ఉద్యోగం దేనికి అనిపించదూ? మధ్యాహ్నం పూట టిఫిను ఖర్చుకుకూడా సరిగా ఇవ్వకుండా భార్య తెచ్చిన డబ్బంతా లాక్కునే భర్తలుకూడా ఉన్నారు. ఇది 'అర్థం'లేని స్వాతంత్ర్యం కదా?

స్త్రీలు ఉద్యోగాలు చేయకూడదనీ, చేస్తే ఏవో అవస్థలు పడతారని చెప్పటం నా ఉద్దేశం కాదు. డబ్బున్న వారికి ఎటువంటి ఇబ్బందులూ ఉండవు. మధ్య తరగతి స్త్రీలకు ఉద్యోగ నిర్వహణ అంత సులభం కాదనే విషయాన్ని దాచటానికి ప్రయత్నించడం వంచన. ఈ రోజుల్లో జీవన వ్యయం పెరిగిపోయింది. భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తేనే కాని సంసారం నడవటం కష్టంగా ఉన్నది. కాని అందుకు మానవత్వాన్ని విస్మరించి డబ్బుకోసం బలవంతాన భార్యను అవస్థల పాలు చేయటం భర్తకు తగనిపని. ఇంటిపని, పిల్లల పోషణ విషయంలో భార్యకు ఏవైనా సదుపాయాలు కల్గిస్తే ఆవిడకు ఉద్యోగం చేయటం కష్టం అనిపించదు. భర్తలు ఇలాంటి విషయాల్లో ఉపేక్ష చూపిస్తారు. కాని డబ్బంటే తగని ఆపేక్ష కనపరుస్తారు. భార్య చదువుకోవటమూ మంచికే వచ్చిందని డబ్బు గడించి పెడుతుందనే 'వ్యాపార దృష్టి'తో కాకుండా సహచారిణిగా ఆవిడను సానుభూతితో చూడాలి. అంతేకాని ఆవిడ ఎంత బలహీనంగా ఉన్నా, ఎంత అవస్థపడుతున్నా అప్పిచ్చిన మార్వాడీలా ఆవిడ దగ్గరనుండి నెలనెలా డబ్బు గుంజాలనుకోవటం ఎంతో నీచం.

పోతే స్త్రీల ప్రతిపత్తి గతంలోకన్నా చాలా పెరిగింది. ఈనాడు ఆడపిల్ల పుట్టిందనగానే సంతోష సాగరంలో తేలిపోక పోయినా దుఃఖసాగరంలో మునిగి పోవటం లేదు. స్త్రీకి డబ్బు గడించే శక్తి రావటమే అందుకు కారణం. ఇదివరలో భర్తనీడలో ఇంటిపంచన పడి ఉన్నందుకు ఆడదాన్ని చేతకాని వాజమ్మగా కట్టి నీచంగా చూశారు. మగువ తన సత్తాను చూపించి తనకో గౌరవ స్థానాన్ని తెచ్చుకున్నది. చదువుకునే అమ్మాయిలను, ఉద్యోగాలు చేస్తున్న ఆడవాళ్లను తప్పులు పట్టే రోజులు, ముక్కుమీద వ్రేలేసుకుని చూసేరోజులు పోయాయి. ఇప్పుడు 'మా అమ్మాయి ఫలానా ఉద్యోగం చేస్తున్నది', 'మా ఆవిడ ఫలానా ఉద్యోగం చేస్తున్నది' అని చెప్పుకోవటంలోనే గర్విస్తున్నారు. బ్రహ్మచారులకు ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నారంటే రోజులు ఎంత మారిపోయాయో తెలుసుకోవచ్చును. ఇటీవల మద్రాసు బ్రహ్మచారులను గూర్చి సర్వే జరిపితే వారిలో 60 శాతానికి పైగా చదువుకుని ఉద్యోగాలు చేస్తున్న అమ్మాయిలను పెళ్లిచేసుకోవాలనే ఉద్దేశం ఉన్నట్టు తెలియజేశారట! ★

శ్రీమతి మందరపు లలితకూడా మా పత్రికలకు పరిచితులే. వారు కూడా వ్యాసంతోపాటు జీవిత విశేషాలు ఫోటో పంపలేదు.

వనితావాణి

శ్రీమతి రాధారాఘవ్ గురించి

"1958లో వివాహమయింది. వివాహానికి ముందు ఒక సంవత్సరంనుంచీ కథలూ అవీ వ్రాయడం మొదలుపెట్టాను. అంతకు ముందు ఏ వాడూ వ్రాయలేదు, ఒకనాడు నేనూ ఒక రచయిత్రిని అవుతానని కలలో కూడ అనుకోలేదు.

ఢిల్లీలో నివాసం. శ్రీవారు మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్‌లో సీనియర్ స్టాటిస్టీషియన్‌గా ఉంటున్నారు. ఇంటర్ మీడియట్ వరకు చదివాను. ఒకమ్మాయి, ఇద్దరబ్బాయిలు. ఇంటికి ఇల్లాలుగా, మా అల్లరి పిల్లలకు అమ్మగా నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, తీరిక సమయాల్లో కథలు వ్యాసాలు వ్రాయడం, పుస్తకాలు చదువడం చేస్తుంటాను.

ఎన్నెన్నో తెలుసుకోవాలని, తెలుసుకోవాల్సినవి చాలా ఉన్నాయని, స్థైర్యం అనవసరంగా ఖర్చు అయిపోతోందే అని, ఏదో అంతులేని ఆరాటం ఎప్పుడూ నన్ను వెంటాడుతుంది.

శ్రీవారి ప్రోత్సాహం, అడుగడుగునా ప్రోత్సాహమిచ్చే రంగక్క చేయూత, మృదువ గంభీరాలతో తన పంతొమ్మిని తెలియపర్చే నాన్నగారు— నా రచనా వ్యాసంగానికి పోషణాలు.

రాధా రాఘవ్ (న్యూఢిల్లీ)

ఈ వ్యాసం 10-7-'64 సంచికలో వేశాము.

పాశ్చాత్య సాధనాలు

శుక్రవారం (26—6—64) పత్రికలోని శ్రీమతి వనని నిర్మల ప్రభావతిగారి "లిప్‌స్టిక్ వగైరా కృత్రిమ పాశ్చాత్య సాధనాలు" అనే రచన నాకు చాలా నచ్చింది. పాశ్చాత్య దేశాలలో వారు జీవించే పరిసరాలనుబట్టి, వాతావరణాన్నిబట్టి వారి అలవాట్లు వారు అను అనుసరిస్తూ ఉంటారు.

వారు అనుసరించే అలవాట్లను చూసి, వాటిని అనుకరించబోయిన మన భారతీయ మహిళామణులు, పూర్తిగా పాశ్చాత్య అలంకరణ చేయసూ లేక, మానసూ లేక 'రెంటికీ చెడ్డ రేవడ' సామెతగా తయారయి సహజ సౌందర్యాన్ని పోగొట్టుకుంటున్నారు. 'లిప్‌స్టిక్, నెయిల్‌పాలిష్ వగైరా అలంకరణ ద్రవ్యాలను వాడినంత మాత్రాన లేని సౌందర్యాన్ని పొందలేము, సరికదా మరింత అందవికారంగా కనపడతాము. తెచ్చిపెట్టుకున్న కృత్రిమ సౌందర్యం కొట్టవచ్చినట్లుగా కనపడుతూనే ఉంటుంది.

పాశ్చాత్తుల వలెనే అలంకరించుకుని, అలంకరణ సాధనాలను ఉపయోగించి మరింత సౌందర్యవతులుగ కనబడాలని మన భారతీయ మహిళలే ప్రయత్నించి నవ్వులాటకు గురి అవుతున్నారు కాని, అదే పాశ్చాత్య మహిళలు మన వారిని అనుకరిస్తున్నారా? వారు మనవలెనే పసుపు కాళ్లకు పూసుకుంటున్నారా? ముఖానికి పూస్తున్నారా? బొట్టు, కాటిక పెడుతున్నారా? జడవేసుకుంటున్నారా? గాజులు వేసుకుంటున్నారా? ఇత్యాది భారతీయ సంప్రదాయాల్ని వారు ఏమాత్రం అనుకరిస్తున్నారు? అని ప్రశ్నించి చూస్తే అందులోని నిజం తెలుస్తుంది.

రాబోయే కాలంలో కొందరు ఆంగ్లేయ వనితలు చీర కట్టుకోవటం నేర్చుకున్నారు. అదీ చీర కట్టిన ఆంగ్లేయ వనితను చూడటం తటస్థించినప్పుడు మనము ఎలా అనుకుంటాము? నడక చేతకాక అవస్థపడుతున్న ఆమెనుచూసి నవ్వుకొంటాము. అట్లానే మనవారు గౌను వేసుకుంటే అటువంటి అవస్థే అనుభవిస్తారు.

ఒక్క గౌను వేసుకోవటమే కాదు. పాశ్చాత్తులను ఏ విషయంలో అనుకరించినా విమర్శకు గురి కాక మానము. పైగా తెచ్చిపెట్టుకున్న సౌందర్యం సహజత్వాన్నికూడ పాడుచేస్తుంది. కొన్నాళ్లకు.

వి. ఎస్. దేవి (హైదరాబాద్)

పొరపాటు

26—6—64 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో వనితాలోకం వ్యాసావళి శీర్షికలో అచ్చైన వ్యాసమైన నా "లిప్‌స్టిక్ వగైరా పాశ్చాత్య కృత్రిమ సౌందర్య సాధనాలు" రచనతోబాటు నా జీవిత విశేషాలు ప్రచురిస్తూ, స్వగ్రామం మొగలిచర్ల అనేదానికి అర్థంగా, మొగలిచర్లలో జన్మించారు అని వ్రాశారు. నేను జన్మించింది నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకాలో. భర్తగారితోబాటు వ్యవసాయాభివృద్ధి చేసుకుంటూ మొగలిచర్లలో ఉంటున్నాము. అంటే అత్తగారి ఊరు మొగలిచర్ల. ఇది పాఠకులకు తెలియజేయ గోరుతున్నాను. ప్రస్తుతం మా తండ్రిగారు ఉద్యోగరీత్యా చీరాల (గుంటూరుజిల్లా) ఉన్నారు.

వనని నిర్మలప్రభావతి (మొగలిచర్ల)

మన ఆహారం


"విశాఖ" గారు వ్రాసిన వ్యాసం "మన ఆహారంలో కావలసినంత వైవిధ్యం ఉందా లేదా" అన్నది నాకు నచ్చింది. కానీ ఆవిడ తినమని చెప్పిన వాటిలో ఒక్కటికూడా నాకు సహించదు. గోంగూర పచ్చడి తప్ప, ఎక్కువ తింటే పడదు. కానీ ఒకటి, ఆవిడ చెప్పినంతగా జాగ్రత్తగా ఎవరూ ఆ ఆహారం సరిగ్గా ఇన్ని విటమిన్లతో తినాలని మాత్రం తిన లేరేమోననిపిస్తుంది.. తేలినాని మాటో. ఇంతకీ చెప్పొచ్చే దేమిటంటే వ్యాసం మొత్తం మీద నన్ను కర్షించింది. "విశాఖ"గారి వ్యాస రచనా విధానం అంతే.

కాంతి, మంథా (రూర్కెలా)

ప్రత్యేక వ్యాసావళి

వనితాలోకం ప్రత్యేకవ్యాసావళిలో యిప్పటి వరకు ప్రచురితమయిన ఆరు వ్యాసాలు చదివినాము. పాత రచయిత్రులు, పాత సంగతులు. ప్రత్యేక వ్యాసావళిలో కొత్తదనాన్ని ఆశించిన మాకు, చాలా నిరాశ కలిగిస్తున్నవి.

అక్షయపాత్ర రాజేశ్వరి (బెంగుళూరు) ★



ముప్పాళ రంగనాయకమ్మ

జరిగిన కథ

మధు, స్నేహితురాలు శారదకు తన బాల్య గాథను చెప్పగా, ఆమె దాన్నంతా నవలగా చిత్రీకరిస్తుంది ... చిన్ననాటనే తల్లిని కోల్పోయిన మధు, తండ్రికి కూడా దూరమవుతాడు. తాతగారింట్లోనే అన్నయ్య సూర్యం, చెల్లెలితోను వుంటూవుండగా, జమీందారుగారి ఇరువురు కూతుళ్ల స్నేహం లభిస్తుంది. తాతగారి మరణంతో మధు తాతగారి సొంత వూరు చేర్తాడు. అక్కడి పరిస్థితులు మధుకు బాధాకరంగా ఉంటాయి. జానకిభర్త మనసు మారినందుకు అంతా సంతోషిస్తారు. మామయ్యకు ఇష్టంలేక పోయినా, మధు స్కూల్లో చేరతాడు. హెడ్ మాస్టరు మధు ప్రతిభను చూసి సంతోషిస్తాడు. విశ్వనాథం మధును సతాయించటాన్ని సుందరమ్మగారు ప్రతిఘటిస్తుంది. అంతేకాదు, మధుపట్ల నానాటికి విశ్వనాథానికి ద్వేషం పెరిగిపోవటం, సుందరమ్మగారికి బాధాకరంగా పరిణమిస్తుంది. తోటలో జరిగిన దొంగతనాలకు మధు బాధ్యుడవుతాడు. ఈవిషయాన్ని తెలిసికొన్న విశ్వనాథం మధును రక్తం కారేటట్లు కొడతాడు.

11

కేశవరావు విశ్వనాథానికి తమ్ముడు వరస. చచ్చిపోయిన రాజయ్యగారి రోజుల్లో కేశవరావు తండ్రి, కొడుకుని రాజయ్యగారి దగ్గర చదువుకోటానికి పంపించాడు. కేశవరావు కొన్ని సంవత్సరాలపాటు పెదనాన్నగారి ఇంటే ఉండి చదువుకున్నాడు. చిన్నతనంలోనే విశ్వనాథానికి కేశవరావుకీ ఎంతమాత్రం పొత్తు కుదరలేదు. "విశ్వంఅన్నయ్యా!," అంటూ కేశవరావు దగ్గిరగా ఉండటానికి ప్రయత్నించినా "నన్నంటుకోకు నావూల కాకీ!" అన్నట్లు విశ్వనాథం దూరదూరంగా పోయేవాడు. ఆ ఇద్దరి మధ్యా నలగటం ఇష్టంలేక సీతాపతి ముభావంగా ఉండటం అలవాటు చేసుకున్నాడేమో అనిపిస్తుంది.

కేశవరావు మంచి తెలివితేటలు కలవాడు. బంధువులకూ, స్నేహితులకూ నిండు హృదయంతో ఆదరాభిమానాలు చూపించగలవాడు. తన ఉద్దేశ్యాలు ఆమోదించి అందరూ తనని అనుసరించి తిరగాలనే విశ్వనాథం వాంఛని చిన్నతనమైనా కేశవరావు హర్షించలేక పోయేవాడు.

స్నేహంగా ఉండే పిల్లల్ని లేనిపోని మాటలు కల్పించి విడదియ్యటానికి ప్రయత్నించే విశ్వనాథం పట్ల కేశవరావు మంచి అభిప్రాయం ఏర్పరుచుకోలేక పోయాడు. విశ్వం అన్నయ్యని మార్చాలని కేశవరావు చేసిన ప్రయత్నాలు విఫలమైపోగా వారిమధ్య ఏర్పడిన భేదాభిప్రాయాలు— సువర్ణలూ మాత్రం చెక్కుచెదరకుండా పెద్దతనంవరకూ, నిలిచే ఉన్నాయి.

కేశవరావు ఒక డాక్టరుగా బాధ్యతగల ఉద్యోగిగా ఆ ఊరు రావటం విశ్వనాథానికి చాల కంటగింపు కల్గించింది— అయినా నోసారి బజార్లో కనిపిస్తే పల్కరించి మాట్లాడాడు.

కేశవరావు మృదువుగా మధు తలకి కట్టు కట్టి పడుకోబెట్టాడు.

"చాలా కాలానికి చూశాను పిన్నీ! మిమ్మల్ని" అన్నాడు సుందరమ్మగారితో సంతోషంగా.

విశ్వనాథం కేశవరావుతో మనసు విప్పి మాట్లాడలేకపోయాడు— మధుని తనే కొట్టినట్టు సూర్యం చెప్పేసి ఉంటాడన్న భావంతో ఎక్కువగా మాట్లాడకుండా ముభావంగా ఊరుకున్నాడు.

"ఇల్లంతా మారినట్టు ఉంది. కొత్తగా ఏమైనా కట్టారేమి టన్నయ్యా?" అడిగాడు కేశవరావు ఏవో మాటలు దొర్లిస్తూ.

"ఆఁ ఈ రెండు గదులూ కొత్తగా కట్టినవే. అప్పుడే ఇల్లు సిమెంటు చేయించాం."

"మీా ఆవిణ్ణి ఓ సారి తీసుకురా నాయనా! చూసి చాలా కాలమైంది." అంది సుందరమ్మగారు అభిమానంతో.

"దానికేం పిన్నీ! ఎలాగూ ఊళ్లోకి వచ్చాంకదా? రాకపోకలకేముంది? మీారంతా ఓ సారి మా ఇంటికి కూడా రండి.— అసలు రుక్మిణి నిన్ననే ఇక్కడికి వద్దామంది. నాకు ఖాళీ అవక వూరుకున్నాను. ఇవ్వాళ హాస్పిటల్‌నుంచి ఇంటికి వెళ్లగానే బయల్దేరదామనుకొంటూంటే ఇంతలో ఇలా రావలసి వచ్చింది. మరేం ఫర్వాలేదులే అబ్బాయికి కొంచెం జ్వరం తగిలినట్టుంది. రాత్రికి అన్నంపెట్టకు. బార్లీ జావగాని, కాసిన్ని పాలుగాని అయితే ఫర్వాలేదు."

"దెబ్బ మానిపోతుంది కదు బాబూ?"

"అదేమిటి పిన్నీ? అంత భయపడతావ్. చిన్నవాళ్లకి దెబ్బ తగిలితే విశేషమేముంది? తగలకపోతే గాని....." అన్నాడు కేశవరావు.

"ఏవో ఆటలాడుకుంటూ పెనక్కి పెనక్కి నడిచి స్తంభంమీద పడ్డాడు బాబూ!"

"నువ్వేం భయపడకు పిన్నీ! నేను ఉన్నాగా?" తపించిపోయే సుందరమ్మగారి హృదయాన్ని చల్లని చిరుగాలి తాకినట్టయింది.

కేశవరావు తనకు మామయ్య అవుతాడని చాలా మంచివాడని అమ్మమ్మద్వారా తెలుసుకున్న మధు కేశవ్‌రావు మామయ్యమీద పూజ్యభావం ఏర్పరుచుకున్నాడు— తరచూ హాస్పిటల్‌కెళ్లి కాస్సేపు కూర్చుని రావటంకూడా అలవాటైంది.

విశ్వనాథం పంచాయతీ ఎన్నికలకు పరోక్షంగా సీతాపతికికూడా తెలీని విధంగా చాల డబ్బు ఖర్చు చేశాడు. ప్రెసిడెంటు పదవి తనని వరించి తీరుతుందని గాఢంగా నమ్మాడు.

తీరా నారాయణరాజే ఎక్కువ వోట్లతో ఎన్నికయ్యాడనీ— దానికి చాలావరకు కేశవరావు మద్దతే కారణమనీ తెలుసుకున్న విముఖం విప్పాలు తొక్కాడు. మండిపడ్డాడు— మరేదో అయ్యాడు. రాజు కేశవరావుకి బాల్యస్నేహితుడు. అదిగాక రాజు మీాద ఉన్న విశ్వాసం కేశవరావుకి విశ్వనాథంమీాద లేదు. అందుకే కేశవరావు రాజు తరఫున పనిచేసి ఫలితం పొందాడు.

* * *

సూర్యం స్కూలు ఫైనలు పాసయ్యాడు. పై చదువుల ఆశ పెట్టుకోక ఊళ్లోనే కొత్తగా తెరవబడిన పంచదార మిల్లులో ఉద్యోగం సంపాదించుకున్నాడు. అంత తొందరగా సూర్యానికి ఉద్యోగం దొరకటంలో డాక్టర్ కేశవరావు సహాయం లేకపోలేదు. కాని అది విశ్వనాథంవంటి వాళ్లకు కాస్త రహస్యమైన విషయం.

సూర్యం సంపాదనపరుడు కావటంతో పరిస్థితులు కొంతవరకు మంచిగానే మార్పు చెందాయనక తప్పదు. సుశీల విషయమై సూర్యం మనస్సులో ఉన్న ఆలోచన ఆచరణలో పెట్టదలిచాడు.— కీర్తిశేషులైన తాతగారు పనిచేసిన జమీాంధారుల అస్థానంలో జమీాందారిణి శ్యామసుందరిదేవి పేరిట మూగపిల్లం పాఠశాల ఒకటి నడిపించబడుతూంది. అక్కడ ప్రత్యేక

[illegible] నేర్పి ప్రయోజకులను చేస్తారు. [illegible] పిల్లల్ని ఉచితంగా పోషిస్తారు.

ఆ సంగతి అందరికీ తెలిసినా సుశీల విషయం అంతవరకూ ఎవ్వరూ పట్టించుకోలేదు. సూర్యం తన అభిప్రాయం చెప్తే— "మూగదానికి చదువేమిట్రా?" అన్నాడు విశ్వనాథం వెటకారంగా.

"సుశీలవంటి వాళ్లకే ముఖ్యంగా చదువుండాలి సూర్యం. అప్పుడే వాళ్లు తమ లోపాన్ని తేలికగా తీసుకోగలరు." అన్నాడు కేశవరావు సీరియస్‌గా. సుందరమ్మగారు మధు కూడా సూర్యాన్ని సమర్ధించారు. రెండు సంవత్సరాలుగా సుశీలను జానకి తన దగ్గరే ఉంచుకుంటోంది. సూర్యం అందర్నీ ఒప్పించి సుశీలను తీసుకు ప్రయాణమయ్యాడు.

అమాయకంగా కళ్లతో మాటలు చెప్పే సుశీలను స్కూలునుంచరిదేవి ప్రత్యేక అభిమానంతో ఆదరించి బడిలో చేర్పించింది.— సూర్యం ఆవిడకు వెయ్యి నమస్కారాలు చేసి ఇంటికి తిరిగి వచ్చాడు.

సుధ మూడో తరగతిలోకి వచ్చింది.

కృష్ణుడు థర్డ్ ఫారంతో తంటాలు పడుతున్నాడు.

మధు ఫిఫ్త్ ఫారంలోకి వచ్చినప్పటినుంచీ కొన్ని అకతాయి పనులు తగ్గించాడు.

రాధ— సుధ చెల్లెలు అందరి మధ్యా గిలక్కాయిలా ఆడుతూ తిరుగుతుంది.

రుక్మిణి అత్తయ్యా కేశవ్ మామయ్యల దాంపత్యంలో ఎన్నడూచూడని అనురాగమేదో కన్పిస్తుంది మధుకి. అత్తయ్య పనులెప్పుడు చేసుకుంటుందోగానీ ఎప్పుడూ మామయ్యకి బట్టలందిస్తూనో— ఫలహారం పెడుతూనో— తలదువ్వుతూనో— గోళ్లు కుడుస్తూనో— ఏదోవిధంగా మామయ్య పనులుచేస్తూ దగ్గరే తిరుగుతూ ఉంటుంది..

మామయ్యకూడా అంతే. ప్రతి చిన్నదానికీ అత్తయ్యనే పిలుస్తాడు. కూజాలో నీళ్లు ఒంపటానికి అత్తయ్య రావాలి. చొక్కాకి గుండీ పెట్టటానికి అత్తయ్య రావాలి. చివరకి పెన్నుతీసి చేతి కందించటానికి కూడా అత్తయ్యే రావాలి. అత్తయ్య అన్నిటికీ నవ్వుతుందే తప్ప ఏనాడూ విసుక్కోవటం కన్పించదు.— ఒక్కోసారి అత్తయ్య ఒక్కతే [illegible] వంటింట్లో కెళ్లి కూర్చుంటాడు. అత్తయ్య వారిస్తున్నా ఏదోవిధంగా చేతనైన సహాయం చెయ్యాలని తంటాలుపడతాడు.

కేశవ్ మామయ్యకి ఒక కొడుకు— కూతురు— కొడుకు— మురళి కాన్వెంటులో చదువుకొంటున్నాడు. కూతురు సరళ ఎక్కువగా అమమ్మగారి ఇంట్లోనే ఉంటుంది— కేశవ్‌మామయ్యతోనూ— రుక్మిణిఅత్తయ్యతోనూ కబుర్లు చెప్పుతుకూర్చుంటే ఎన్ని గంటలైనా సునాయాసంగా గడిచిపోతాయి. ఆ యింట్లో ఉన్నంతసేపూ ఏదో కాంతి అనుభవిస్తాడు మధు. ఒక రోజు కేశవరావు అన్నాడు నవ్వుతూ—

"నువ్వు పెద్ద డాక్టర్ కావాలిరా మధూ!"

మధుకూడా నవ్వాడు—"డాక్టర్ అంటే మాటలా మామయ్యా?"

"ఏంరా? పిల్లనిచ్చే మామల మాత్రం చెయ్యలేదా?"

"మా చెప్తారులే. నేను హైస్కూల్లో చేరే ముందు నాన్న గొడవ చేశాడు."

కేశవరావు ఆశ్చర్యంగా చూశాడు— "అయితే ఇప్పటికీ వాడేం మారలేదన్నమాట! మిమ్మల్ని అంతగా లక్ష్యపెట్టటం లేదా ఏమిట్రా?"

మధుకి ఎందుకో ఆ విషయాలన్నీ చెప్పాలనిపించలేదు.— "అబ్బే! అదేంలేదే!" అన్నాడు హాసిగా.



కేశవరావు క్షణం మధు మొహంలోకి చూశాడు.

"నువ్వు ఎంతదాచినా మీ యింటి విషయాలు నాకు తెలీవనుకుంటున్నావా మధూ? మా ఇంటికి రావద్దని మీ పెద్ద మామయ్య కట్టడి చేస్తున్నాడు కదూ?"

"ఛ! అదెవరు చెప్పారు?" మధు దొరికిపోకుండా అన్నాడు.

"అదిగో. నాదగ్గరేనా అబద్ధం?" కేశవరావు కొంచెంసేపు ఆగాడు— "నువ్వు ఎప్పుడు పుట్టావో ఎలా పెరిగావో నాకేం తెలీదు. ఎప్పుడో చిన్నప్పుడు నువ్వు తప్పటడుగులు వేస్తూ ఉండే వయస్సులో ఒక్కసారి చూశాను— మీమీద నాకేమైనా అభిమానముంటూ ఉంటే మీ అమ్మమూలంగానే మధూ! కళ్యాణిని నేను ఎప్పటికీ మరచిపోలేను. చిన్నప్పుడు మీ తాతగారి ఇంట్లో ఉండి చదువుకునే రోజుల్లో కళ్యాణి మీ మామయ్యల దగ్గరకన్నా నా దగ్గరే ఎక్కువ చేరికగా ఉండేది. కళ్యాణితోనే నాకు చెల్లెళ్ళులేని కొరత తీరిపోయింది.— ఎవరి దారిన వాళ్ళు పోయాకకూడా కళ్యాణి నాకు అప్పుడప్పుడూ ఉత్తరాలు రాస్తూ ఉండేది.— మీ అమ్మపోయిన కబురు సుమారు సంవత్సరానికి తెలిసింది నాకు. వచ్చి అందర్నీ చూసి వెళ్ళాను. నీకు గుర్తు ఉండి ఉండదు.— నన్ను నువ్వు పరాయి వ్యక్తిగా భావించటం నాకు కష్టంగానే ఉంది మధూ! నీకు సాధ్యమైనంతవరకూ దగ్గరే ఉన్నాను కాబట్టి నీ మంచి చెడ్డలు చూస్తాను."

మధు నొచ్చుకుంటూన్నట్లు అన్నాడు— "నీ గురించి చెడ్డగా నేనెప్పుడూ అనుకోలేదు మామయ్యా! నిన్ను పరాయిగా భావించటానికి మాకు సన్నిహితులంటూ ఎవరైనా ఉంటే కదా? ఏదో ఇలాగే గాలికి పెరిగి పెద్దవాళ్ళమౌతున్నాం."

"మీ విషయాలన్నీ నాకు తెలుసురా! ఇంటా బయటా తనే అధికారం చెయ్యాలని—. అంతా తన పెద్దరికమే ఆమోదించాలని— ఏ విషయంలోగాని తన పలుకోతే పాటించాలని అనుకుంటాడు మీ మామయ్య. దానికి ఎదురు తిరిగింది ఆనాడు నేనూ! ఈనాడు నువ్వూ! అందుకే మనమంటే వాడికి మంట."

"ఎప్పటికప్పుడు నేను జరిగిన సంగతులు మర్చిపోతూనే ఉంటాను మామయ్యా! అయినా ఎందుకో నేనంటే కోపంగా ప్రవర్తిస్తాడు. అయితే ఏం చెయ్యను?"

"ఎవ్వరూ ఏం చెయ్యలేరు. మరి కొన్నాళ్ళు ఓర్చుకుంటే నీదారిన నువ్వుపోవచ్చు."

మధు కొంతసేపు మౌనంగా కూర్చున్నాడు పుస్తకం తిరిగేస్తూ—చటుక్కున తల ఎత్తి—"నేను డాక్టర్ కావాలంటున్నావు గాని నాకు లాయర్ కావాలని ఉంది మామయ్యా!"

కేశవరావు నవ్వాడు— "దానికేముంది? నీకు దేనిలో ఆసక్తి ఉంటే అదే చదువు. కోరికలేని చదువు మాత్రం ఏం వస్తుంది?"

రుక్మిణి జడవేసుకుంటూ హాల్లోకి వచ్చింది.

—"మా అల్లుడు చురుకైన వాడిలా ఉన్నాడు. బాగా చదివించి మన సరళనిచ్చి పెళ్ళిచేద్దాం." అంది హాస్యంగా.

"మేనల్లుడైతే కాస్త లోకువ. వేరే గుమ్మ తొంచనక్కర్లేదు. బాగానే ఉంటుంది— కాని విశ్వనాథం ఊరుకోడో మధు పిల్లనిచ్చి మరి చేసుకుంటుంది."

కేశవరావూ రుక్మిణీ నవ్వుతోంటే మధు సిగ్గుపడ్డాడు.

కేశవరావు చటుక్కున నవ్వు ఆపి అడిగాడు—

"అయితే మధూ! రామ్మూర్తి మీ మామయ్య దగ్గరికి రోజూ వస్తున్నాడేమిటి??"

"రామ్మూర్తా?, ఆఁ వస్తూనే ఉంటాడు. ఏవో కోర్టు గొడవలు కాబోలు మాట్లాడుకుంటారు అప్పుడూనూ."

"తనే అప్పు ఇచ్చి రామ్మూర్తితో కేసుపెట్టిస్తున్నాడట మీ మామయ్య."

"ఎవరి మీద?"

"రామ్మూర్తి వదినగారిమీద. ఆవిడకి ఒక్కతే ఆడపిల్ల. అన్నగారికి కొడుకులు లేరు గనుక్కి ఆ ఆస్తి తనకు రావాలని రామ్మూర్తి వాదన— రామ్మూర్తితో కేసు పెట్టిస్తున్నది మాత్రం మీ మామయ్యే!"

"అయితే తనకు అసలే పిల్లలు లేరుగదా· తన వాటా అంతా చిన్న మామయ్యకు ఇచ్చేస్తాడా?"

"అదే అడిగిందట రామ్మూర్తి వదినగారు వెళ్ళి. మొగ దిక్కులేని దాన్ని ఇలా కోర్టులవెంట తిప్పటం భావ్యంకాదని గోల పెట్టిందట— అంతా విని అసలా సంగతే తనకు తెలీదనీ— రామ్మూర్తిని తప్పకుండా మందలిస్తాననీ చాలా చెప్పాడట మీ మామయ్య. ఆషాఢభూతి కబుర్లే వాడివన్నీ."

"అయినా ఆవిడమీద మా మామయ్య కెందుకు కోపం?"

"మొన్న పంచాయితీ ఎన్నికల్లో ఆవిడ వోటు నా మాటమీద రాజుకి వేసింది."

"ఊళ్ళో చాలామంది రాజుకే వేశారుగా?"

"అవకాశం చిక్కినప్పుడు కసితీర్చుకోకపోటమే కాబోలు మన వాడి ఉద్దేశ్యం."

మధు కొంతసేపు ఏదో ఆలోచిస్తున్న వాడిలా ఉండిపోయాడు— "ఇంట్లో ఎలా ఉన్నా పై విషయాల్లో దయాధర్మం లేకపోలేదు మామయ్యా! అనాధ శరణాలయాలకూ దేవుడి ఉత్సవాలకూ వాటికీ పెద్దపెద్ద చందాలే ఇస్తూ ఉంటాడు."

"ఎవరి పేర?"

"అంటే?"

"సీతాపతి ఇచ్చినట్టు ఎన్నడైనా ఇచ్చాడా? పేరుకోసం ఆడే నాటకంతే అదంతా."

మధుకి కొన్ని విషయాలు గుర్తు వచ్చాయి. పుస్తకాల్లో పేరు రాసుకునే వాళ్ళకీ— మీటింగులో పేర్లు చదివే వాళ్ళకీ చందాలిచ్చి పిడికెడు బియ్యంతో తృప్తిపడే ముష్టివాళ్ళని కసిరికొట్టే మామయ్య దేవుడి ఉత్సవాలకు మాత్రం ముందుగా తయారౌతాడు— చేసిన పాపాలు దేవుడికి అప్పగించటానికి కాబోలు— మధుకి నవ్వు వచ్చింది.

"ఎందుకురా నవ్వుతావ్?"

"మా మామయ్యకి ఉండే దైవభక్తి గుర్తు వస్తోంది."

"వాళ్ళని మెచ్చుకోక తప్పదు. తనలో ఏదో పాపం ఉందనీ— తను తప్పు చేశాననీ అనుకోబట్టే కదా దేవుడి దగ్గరికి బయల్దేరుతున్నారు."

"నీ దగ్గరికి రావటంతో నేను మరీ పాడైపోతున్నానని మా మామయ్య ఉద్దేశ్యం. ఏం పాడైపోతున్నానో మరి నాకు తెలీటం లేదు."

"అది వాడ్నే అడుగు."


"ఎంతైనా చెప్పగలడు."

రుక్మిణి వచ్చింది—"ఎలాగూ వేళైంది నువ్వు ఇక్కడే భోంచేసి వెళ్ళిపో అబ్బాయ్," అంది.

"నిజమేరా. లేవే. భోంచేద్దాం, ఆకలవుతోంది."

కుర్చీ వెనక్కి నెట్టి లేచాడు కేశవరావు.

మధుకూడా లేస్తూ— "వద్దు మామయ్యా



"ఇవన్నీ మీ రచనలే నన్నమాట! సరే యివి ప్రూపించుకుందండి... వాళ్ళెంతిస్తారంటే... అంతే నే నిస్తాను!"

కూలిన గోడలు

అనవసరంగా ఎందుకొచ్చిన గొడవ? ఇంటికి పోతాను." అన్నాడు.

మధుని ఇబ్బంది పెట్టటం ఇష్టంలేక వూరు కున్నాడు కేశవరావు.

ఫోంచేసి తిరిగ్గా పడకుర్చీలో కూర్చున్న విశ్వనాథం మధుని చూస్తూ అన్నాడు—"శెలవరోజైతే మాత్రం రౌడీ వెధవలా అలా బజార్లన్నీ తిరక్కపోతే ఇంట్లో కూర్చుని చదువుకో కూడదూ?"

"బజార్లెక్కడ తిరిగాను? ఇలా కాస్సేపు కేశవ్ మామయ్య వాళ్ళింటికెళ్ళాను."

"ఘనకార్యం చేశావ్! పెద్ద మొగాడివై పోయావనేనా ఇంటిదగ్గర పనులన్నీ తప్పించుకు తిరుగుతున్నావ్? అయినా వాడికీ నీకూ కబుర్లేమిట్రా? కుర్ర వెధవ్వి నీకు బుద్ధిలేకపోతే వాడికి లేదూ?"

మధుకి అసహ్యం వేసింది. మాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయాడు. విశ్వనాథం అధికారం మధుమీద ఏ విధంగానూ పనిచెయ్యలేదు.

రామరావు కేశవ్ మామయ్యతో మధు స్నేహం అంతులేని ఆత్మీయతగా ఏర్పడింది— కేశవరావు మంచి మాటకారి. విన్నకొద్దీ వినాలనిపించేటట్లు మధురంగా మాట్లాడుతాడు— అంతేకాదు. కేశవరావు పుస్తకాలను విశేషంగా అభిమానిస్తాడు. చదువుకునే రోజులనుంచీ మంచిమంచి ఖ్యాతిచెందిన పుస్తకాలు సంపాదించి స్వంత లైబ్రరీ ఒకటి ఏర్పర్చుకున్నాడు. అది మధుకి బంగారు గని వంటిది. ఏమాత్రం అవకాశం చిక్కినా కేశవరావు లైబ్రరీలో తప్పితే మధు మరో చోట కన్పించడు. ఒక పుస్తకం చదవటం— అర్థంకాని చోట కేశవ్ మామయ్య నడిగి తెలుసుకోవటం— చదివిన ప్రతీ పుస్తకం గురించీ మామయ్యతో సంప్రదించడం — ఒక్కోసారి మామయ్యకు వ్యతిరేకంగా వాదించటం— ఈ కార్యక్రమంలో మధు ఆ సంవత్సరం రెండువందల పుస్తకాలకుపైగా చదివాడు.

"మామయ్యా! ఈ వూరు నువ్వు రాకపోతే నేను కూపస్థ మండూకంలా ఉండిపోయే వాణ్ణి. నేనూ, మా ఇల్లూ, మా తోట తప్పితే ఇంత ప్రపంచం ఉందని ఎప్పటికీ తెలిసేది?" మధు ఆనంద పారవశ్యంతో అన్నాడు ఒకసారి.

కేశవరావు నవ్వాడు— "అయితే నువ్వు నాకు చాలా ఋణపడి ఉన్నావంటావా?"

"కాదా మామయ్యా? కృతజ్ఞత ఎలా చెప్పుకోవాలో తెలీటం లేదు."

"ఏమిట్రా మధూ? బొత్తిగా నాటకం ఫక్కీలో మాట్లాడుతున్నావ్."

"అలా హాస్యం చేయకు మామయ్యా! నేను నిజమే చెప్తున్నాను".

"ఏమిట్రా నిజం? మధ్య నాదేముంది? ఇవాళ కాకపోతే రేపైనా నువ్వు ప్రయోజకుడివౌతావు. ఆ శక్తి నీలో ఉంది. నేను ఏమైనా ఆదరణ చూపించాను అంటే అది పొందగలిగే అర్హత నీకు ఉందన్న మాట. నివురుగప్పిన నిప్పు ఏనాటికైనా బయలు పడుతుంది."

కేశవ్ మామయ్య స్నేహంతో మధు చాల సెన్సిటివ్‌గా తయారయ్యాడు.

స్కూలు ఫైనలు పరీక్షలు ముగిసాయి.

మధుకి చాలా సంతోషంగా ఉంది. తాను తప్పక పాసౌతాడు. కాలేజీకి వెళ్తే ఈ యింటి పీడ విరగడైపోతుంది. ఒంటరిగా తోటంతా తిరిగి సపోటా చెట్టుక్రింద కూర్చున్నాడు మనసు ఎటో పోయింది.

"ఏంరా అంత దర్జాగా కాలుమీద కాలేసుకు కూర్చున్నావ్?"

ఉలిక్కిపడ్డాడు మధు. ఎదురుగా విశ్వనాథం తోట షికారుకి వచ్చాడు కాబోలు— నిలబడి ఉన్నాడు. మధు కోపం తొక్కిపట్టి నవ్వుతూ అన్నాడు.

"నా కాలుమీదే కాలేసుకున్నాముగానీ నీ కాలు మీదేం వెయ్యలేదుగా?" మధు నిర్భయంగా నిర్లక్ష్యంగా విశ్వనాథానికి జవాబులివ్వటం ఏనాడో అలవాటు చేసుకున్నాడు.

"అఘోరించావ్‌లే. పరీక్షలు అయిపోయాయి కాబోలు. ఎలా రాశావ్?"

"అది మాష్టర్లకి తెలియాలి."

"ఏంరోయ్! చమత్కారం నేర్చావే! మామ నేర్పుతున్నాడా? నిన్నూ ఓ డాక్టర్ని చెయ్యమన లేకపోయావ్!"

భార్య భర్తతో : ఏమండీ! దేవుళ్ళలాగ మనమూ ప్రతి సంవత్సరం పెళ్ళిచేసుకుంటూ వుంటే చాలా బాగుంటుంది కదా?

భర్త : ఔను. ఎందుకు బాగుండదూ! ప్రతి సంవత్సరమూ మీనాన్న కట్నంకూడ ఇస్తుంటే మరీ బాగుంటుంది కదూ?

గానిగ బాపూజీ (గుంతకల్)

"నీవంటి మేనమామ ఉండగా మిగిలినవాళ్ళకెన్ని గుండెలు?"

"పిచ్చి పిచ్చి వాగుడుకేంగాని తర్వాత ఏంచేద్దామనుకొంటున్నావ్?"

"ఏమీ అనుకోవటం లేదు"

"ఇంకా అనుకోవటానికేముంది ? టీచర్ ట్రైనింగ్‌కి వెళ్ళకూడదూ?"

"ఎందుకు వెళ్ళకూడదు?"

"అయితే వెళ్తావా?"

"ఎవరు? నేనా?"

"కాకపోతే నేనా?"

"ఎందుక్కూడదు?"

"వెధవ చమత్కారం మాని అడిగిందానికి చెప్పవోయ్."

"అడుగూ"

"నువ్వు టీచర్ ట్రైనింగ్‌కి వెళ్తేనే మంచిది."

"ఎవరికి?"

"ఎవరికేమిటి? అందరికీనూ."

"అందరి మంచికోసం నేను టీచర్ ట్రైనింగ్ వెళ్ళటం అసంభవం."

"ఏమిట్రా ఆ తలతిరుగుడు? చెప్పేవది వినేది లేదా?"

"ఎందుకు లేదు? అక్షరాలా......"

"అఘోరించు. నీకు మంచి చెప్తే తలకెక్కదు"

"తలకెక్కేది చెప్పటం నీకు మంచిదికాదు."

"నోర్ముయ్, వెధవా!"

విశ్వనాథం అహం దెబ్బతింది. చరచరా నడిచి వెళ్ళిపోయాడు. మధు నవ్వుకొంటూ లేచాడు.

ఆ సాయంత్రం సంగతంతా చెప్తే కేశవరావు అన్నాడు— ఆషాఢభూతిగాడి సలహాకేంలే. ఎవరైనా బాగుపడి పోతారేమోనని ఏడుస్తాడు. నువ్వు కాలేజీలోనే చేరు."

"నేను అదే అనుకొంటున్నాను, మామయ్యా! కాని డబ్బు......? నీకు తెలినిదేముంది?"

"డబ్బుకేం లేరా! చూద్దాం లే."

మధు ఇంటికి వచ్చేసరికి సావిత్రి అంది.

"మధకి రేపటికేదో తెల్ల కాయితాల పుస్తకం కావాలట. డబ్బులిస్తాను. ఓ అరదస్తా కాయితాలు తెచ్చి పుస్తకం కుట్టిపెట్టు."

మధు మాట్లాడకుండా చొక్కా విప్పి ఒంకెన తగిలించేశాడు.

"బట్టలు మార్చటం దేనికి? బజారు వెళ్ళావా?"

"వెళ్ళను."

"ఏం?"

"ఏమీలేదు."

"పాపం దానికో పుస్తకం కుట్టి పెట్టమంటేనే అంత నిర్లక్ష్యమా?"

"ఎవరికి?"

"పోనీ నాకే. వెళ్ళవు కదూ?"

"ఒకసారి చెప్పాను."

"నువ్వు పుస్తకాలు బాగా కుడతావంది మధ. అందుకే నిన్ను అడిగాను."

"దాని మెచ్చుకోలు ఎవడికీ అక్కర్లేదు."

"కృష్ణుడు ఎక్కడికి పోయాడో ఏమో! దానికి తెల్లారేసరికి పుస్తకం కావాలట."

"ఏం చిన్నత్తా? నాకూ మరి చదువంటే నీఅంత శ్రద్ధ కదూ? ఇలాంటి అవసరాలు చదువుకునే వాళ్ళందరికీ ఉంటాయని ఎప్పుడూ అనుకోలేకపోయావేం?—నీకు జ్ఞాపకం ఉందా? ఒకసారి నేను డ్రాయింగు పుస్తకంకోసం పావలా అడిగితే....."

"బాగానే ఉంది ఎప్పుడో జరిగిపోయిందంతా!... మధ నీకు చెప్పమంటే చెప్పాను."

"ఆ మాట అదే నాతో ఎందుకు చెప్పకూడదు?"

"అదేకదా చెప్పి వెళ్ళింది?"

"అది ఆర్డర్ చేసి వెళ్తే పాటించడానికి నేనేం దాని నౌకర్ని కాదని చెప్పు. కావాలంటే వచ్చాక అడగమను. అప్పుడే వెళ్ళి తెస్తాను."

కేశవ్ మామయ్య లైబ్రరీనుంచి తెచ్చుకున్న పుస్తకం తెరచుకు కూర్చున్నాడు మధు. ఓ పావు గంటలో మధ హరిగెత్తుకుంటూ వచ్చింది. ఎర్రటి మధ హరికిణిమీద దీపం కాంతిపడి చంద్రుడి నిప్పులా మెరిసింది. వస్తూనే అడిగింది మధ— "పుస్తకం కుట్టేశావా?"

"ఓ— ఎప్పుడో కుట్టేశాను."

"ఏది?"

"మీ అమ్మకి ఇచ్చాను, వెళ్ళిచూడు."

34 వ పేజీ చూడండి

పాముల నిచ్చెన



"వచ్చేవాడు యూరపు వెళ్తున్నాట్ట—" అని కాఫీ మింగించి అల్లంముక్క నోట్లో వేసుకున్నాడు చలపతి.

"హా !" అన్నాడు కంసుడు (కందాళ పాలెం సుబ్బరాముడు)

"ఇంకా చూస్తూ ఉండు. . . చాన్నాళ్ళ తర్వాత వీడు మన ఎడ్యుకేషన్ మినిస్టరయి పోతాడు—"

"బాబోయ్—" అని వణికి పోయాడు కంసు.

అది మే నెల. ఎంత క్రొత్త వాడయినా వణకవలసిన ఋతువు కాదది ఢిల్లీలో.

* * *

మూడారు ఏడాది కింద ఒకనాడు పాత ట్రంకు చేత ధరించి రాజధానిలోకి దిగాడు ఎం. ఎస్. పీతాంబరరావు అన్న నిలస్నేహితిశ్యాముడు. కరోల్బాగ్ అయితే బాగుంటుందనీ, అక్కడ దేశం వాళ్ళుంటారు కదా అనీ నెమ్మదిగా అక్కడికి చేరాడు. కాని తీరా చూస్తే ఎక్కడ దిగడమో తెలియలేదు. ఒకానొక గోల్చక్కర్ వద్ద చక్కర్లు కొడుతుండగా ఇతడిని గమనించిన రామ్మూర్తి అడిగాడు : "అయ్యా ! మీరు తెలుగు వాళ్ళా ?" అని.

అంతే ! ట్రంకును క్రిందకు దించి, అమాంతం ఎగిరి గంతేసి రామ్మూర్తిని గట్టిగా కౌగలించుకుని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు పీతాంబరుడు. ఇదేదో 'దౌర్జన్య చర్య' కాబోలు అనుకున్న కానిస్టేబిల్, హుకుంసింగు ఓ నిముషం ఆగి ఆ తర్వాత, అలవాటు చొప్పున 'చాయ్' దుకాణం లోకి దూరిపోయాడు. పాపం రామ్మూర్తి !— దేశం కాని దేశంలో దేశం వాళ్ళు ఒకరికి ఇంకొకరిని చూస్తే ఎంత ఇదో అనుకున్నాడు, పీతాంబరుని కౌగిలిని విడిపించుకున్నాడు. పీతాంబరాన్ని తన ఇంట్లోకి తీసుకెళ్ళాడు. స్నానం, భోజనం, ఉండడానికి గది— అన్నీ ఏర్పాటు చేయించాడు. "అయ్యా! మీకో ఉద్యోగం దొరికి, మీరింకో గదిలోకి మారేదాక మా ఇంట్లోనే—మా ఇంట్లో ఒకరుగా ఉండండి—" అన్నాడు శ్రీరామ చంద్రుడిలాటి రామ్మూర్తి. 'ఇంతకన్న కావలెనా ?'

ఇరవై నాలుగు ఘంటలలో స్థానబలిమి సంపాదించుకున్న పీతాంబరం స్వంత బలిమి నిమిత్తం కార్యక్రమం ఆరంభించాడు. నాలుగు రోజులలో కరోల్బాగులోని 'మన' వాళ్ళందరి జాబితాను తయారు చేశాడు. కొందరితో చుట్టరికం కలిపాడు. కొందరిని (మగవారిని) కౌగలించుకున్నాడు. కొందరితో కలిసి కృశ్చేవ్ మీద ఘాటయిన అభిప్రాయా లిచ్చాడు.... ఈ విధంగా కరోల్బాగ యింతర్వాత మోతీబాగ్, లోడీకాలనీ, ఇత్యాది చోట్ల గల 'మన' వాళ్ళందరిని పని గట్టుకుని వెళ్ళి పలకరించి వచ్చాడు. ఇష్టాధమున పక్షం రోజులలో అందరికీ తను తెలిసిన వాడయ్యాడు పీత.

ఒక నెల తర్వాత ఒక రోజు అమర్ కాలనీలో ఉన్న సుబ్బారావుగారింటికి వెళ్ళాడు పీత.

మాటల సందర్భంలో— గమనించాడు హాల్లోని టేబిల్మీద శిల్పాన్ని.

"ఆహా ! ఎంత బావుందండీ ! ఆగాయని వీణ పట్టుకోవటంలో ఎంత సొగసు ఒలికించాడండీ మహాశిల్పి ! ! చ్చొ చ్చొ చ్చొ ! ఆహా !"

"అవునండీ ! జైన్ అని నా స్నేహితుడున్నాడు కలకత్తాలో.... అతడు తయారు చేసి ఇచ్చాడు దీనిని—" అన్నాడు సుబ్బారావు.

"ఆహా ! ఏమి జీవం.... ఏమి అందం.... నిజంగా మీరు అదృష్టవంతులండీ—" అని మురిసిపోయాడు పీత.

చిరునవ్వుతో వూరుకున్నాడు సుబ్బారావు.

పీత సూచించాడు— "దీనిని గనుక "క్లోజప్" తీస్తే బ్రహ్మాండంగా ఉంటుంది.

కాబోలునని తలాడించాడు సుబ్బారావు.

"నాకు దీన్ని మాంచి 'యాంగిల్'తో ఫోటో తీసి, ఆ ఫోటోని 'పేరిస్ జర్నల్ ఆఫ్ ఆర్ట్స్'కి పంపించాలని మహా ఇదిగా ఉంది.... మీరేమీ అనుకోక పోతే ఒక్కరోజుపాటు దీనిని నాతో ఉంచుకోవడానికి అనుమతి ఇవ్వండి.... ఈ రతికావ్యాన్ని రమణీయమైన సెట్టింగ్తో నిలిపి చక్కటి ఫోటో ఒక్కటి తీసుకుంటాను."

సుబ్బారావు పలకలేదు.

"మీరేమీ జంకకండి. ఈ శిల్పాన్ని

నా ప్రాణంలా చూచుకుంటాను. మీకు మళ్ళా పువ్వుల్లో పెట్టి తెచ్చిస్తాను."

"అలాగే లెండి. మీరంతలా ఇష్టపడుతుంటే నేనెలా కాదనగలను—"

"మీకు చాల ఋణ పడ్డానండీ! సుబ్బారావు గారూ, మీలాంటి వారి కళా హృదయం నాకు తెలుసు లెండి, నాకు తెలుసు" అని తెల్లగానవ్వి ఆ 'వీణా పాణి' శిల్పాన్ని తన తోలుసంచిలో ఉంచుకున్నాడు పీత. సుబ్బారావు గారికి నమస్కారం చెప్పి బయులు దేరాడు......

ఇది జరిగిన వారానికి ఆగస్టు నెల వచ్చింది.

ఆ నెలలో పదిహేనో తారీఖూ వచ్చింది. అది, స్వాతంత్ర్య దినం.

అనేక వేల మందితో బాటు ఎర్రకోట మైదానం చేరుకున్నాడు పీత.

బ్రహ్మాండమైన దినం. కోలెడు పోలీసులు. ఉక్కుగోడలాటి బందోబస్తు. అయితేనేం, ఎలాగో దారి చేసుకుని చకచక ముందుకు వెళ్ళిపోయి తన దగ్గరున్న కెమేరాతో నెహ్రూగారిని, జనాన్ని, ఎర్రకోటనూ ఎడాపెడా ఫోటోలు తీశాడు పీత.

నెహ్రూగారు జండా ఎగరవేసింతర్వాత ప్రసంగం చేస్తున్నారు. జనం నిశ్శబ్దంగా వింటున్నారు. పీతకళ్ళు [illegible]గా ఆకుపచ్చ కోటాయన మీద పడ్డాయి. 'అయన్ని రాజమంత్రి కాదూ! దానవాయిపేటలో పసుపు మేడలో ఉండే వాడు కాదూ ఈయనా! విశాలాక్షత్తయ్యకు దగ్గర చుట్టం కూడాను. ఇక్కడో పెద్ద హేమాహేమీ అని వార్త.... ఇహనేం— ఇది మంచి సమయము, మించనీకుమూ—' అంది మనసు. ఆకు పచ్చ కోటా యన అయిదో మంత్రిగారితో ముచ్చటిస్తున్న క్షణాన తపీమని ఒక్క ఫోటో లాగేశాడు పీత. నాలుకతో క్రింది పెదవిని తడుపు కోగా అది ఆ ఉదయపు ఎండలో — త్రాచుపాములా మెరిసింది.

మూడోరోజు పొద్దున్న ఏడింటికల్లా లినోలిత్‌గో రోడ్డుమీదున్న ఒక పెద్ద బంగళాలో దర్వాన్ ముందర నిలబడ్డాడు. దర్వాన్ బీడీ ముట్టించి, కళ్ళు మూసుకుని పొగ లాగాడు.

పీత దగ్గాడు. "అయ్యగారిని చూడాలి, ఆంధ్రా నుండి వచ్చాను—" అన్నాడు.

"క్యా! ఆఫ్రికా సే ఆయే ... హాయ్ రే హాయ్" అని ఆశ్చర్యపడ్డాడు దర్వానుడు. ఈ క్రొత్త శాల్తీని పసిగట్టి, ఉరిమి తరుముదామని ఉరికి వచ్చిన 'జిమ్మీ' అన్న శౌర్యవంతమైన శ్వానము— తక్కువ ఆగిపోయింది. దాని తోకతో 'అమ్మో నాయనోయ్!' అని తోక దాదుకుని పరుగెత్తి వెళ్ళిపోయింది.

ఈలోపుగా ఆకుపచ్చ కోటాయన కారులోకి ఎక్కనుండడం గమనించిన పీత కలిమిడకి లంఘించు సింహంబు కరణి లంఘించాడు. తన సంచినుండి తీసి కాబినెట్ సైజు ఫోటోని ఆకుపచ్చ కోటా యనకు అందించాడు. ఆకో ఆ ఫోటోని చూశారు. అందులో తనూ మంత్రిగారూ ఉండడం గమ నించారు. కాస్త వెనకాతల సిగ్గుపడుతూ నిల్చి ఉంది ఎర్రకోట ....

రెండు వారాలు తిరక్కుండా ఉద్యోగం వచ్చింది పీతకు. ఇంకో వారానికెల్లా రామకృష్ణపురంలో ఒక వాటాని అద్దెకు కుదుర్చుకున్నాడు. రామ్మూర్తి కుటుంబంతో 'సహా' సినిమాకు వెళ్ళినప్పాటు పీత రామ్మూర్తి ఇచ్చిన గదిని ఖాళీ చేశాడు.

పీత ఉద్యోగంలో చేరిన నెల తర్వాత దక్షిణాది నుండి ఒక యాత్రాస్పెషల్ వచ్చింది. అందులో ఉన్న జనంలో—"ప్రపంచంలో ఎనిమిదో వింత— ఆంధ్రులలో ఐకమత్యం"— అన్న సిద్ధాంతం రాసిన డాక్టర్ సిద్ధేశ్వర్రావు, సుప్రసిద్ధ నేతా



...కారిగానూ ఉన్నారు.

ఈ ముగ్గురికీ సన్మానం చేసితీరాలని తాతారావూ, పేరిశాస్త్రీ కలిసి తీర్మానించారు. వీళ్ళిద్దరూ ఎవరూ అంటే 'సన్మానాల స్పెషలిస్టు' లని చెప్పుకోవచ్చును. "తెలుగు బిడ్డలు గడ్డను విడిచి ఇంతదూరం వచ్చినప్పుడు వాళ్ళని మనం కాకపోతే మరెవరు ఆదరిస్తారు? ఉజ్జ్వలమైన సంస్కృతికి వారసులం మనం. దానిని పోషించకపోతే—(ఛీ!) మనము మనమే" లాంటి డైలాగులు తాము అనుకుని, తాతారావూ పేరిశాస్త్రీ కలిసి పోటాపోటీని బయలుదేరి ఇచ్చినవాళ్ళ దగ్గర చందాలు, ఇవ్వనివాళ్ళ దగ్గర ప్రోత్సాహపు కబుర్లు, అయిడియాలు వసూలుచేసుకుని, ఆదివారం ప్రొద్దున అనంతపద్మనాభస్వామి ఆలయ ప్రాంగణంలో చారి, సిద్దేశ్వరరావు, మనోహరమూర్తి గార్లకు సన్మానం ఏర్పాటు చేశారు. ఆ విషయాన్ని పత్రికలలో వేయించారు. కరపత్రాలు పంచిపెట్టారు.

ఆదివారం వచ్చింది.

ఆహూతులందరూ ఆసీనులయ్యారు. పెద్దవాళ్ళు ముగ్గురికీ పూలదండలు వేశాడు తాతారావు. పేరిశాస్త్రి పెద్దలు ముగ్గురి గురించి మూడు ముక్కలు చెబుతానని లేచి నిల్చుని—"మా సంస్కృతీ సంఘం తరఫున—" అంటుండగా ఆడియన్స్ లోంచి విశ్వామిత్రుడు లేచాడు: "నాన్సెన్స్! మీది సంస్కృతీ సంఘం కాదు. మీది సమాజం. సంస్కృతీ సంఘం అంటే మాది—మా మేనమామ స్థాపించింది. కావాలంటే రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్ళండి. లేదా రిట్ పిటిషన్ పంపిస్తా, కాచుకోండి"—అంటూ మీసం ఉండాల్సిన చోట చేయి వేశాడు.

అక్కడ కూర్చున్న—(ముగ్గురి పెద్దలతో కలిపితే) ముప్పైతొమ్మిది మందిలో ఒకడయిన కంపుడి తల సిగ్గుతో ఇదివరకే వంగిపోయినది, ఇప్పుడు దానిని నేలకేసి కొట్టుకుందామనిపించింది.

రెండు నిముషాల తర్జన భర్జన తర్వాత, విశ్వామిత్రుడి వాకౌటు పిదప, పేరిశాస్త్రియొక్క మూడువేల ముక్కల పిమ్మట—పరమ రమణీయమైన నాటకీయతతో—తటాలున లేచి నిల్చుని "అధ్యక్షులవారమమతిస్తే మన ఈనాటి ఘనమైన అతిథులమీద నేను రాసిన కొన్ని పద్యాలు చదివినిపిస్తా" నన్నా డొకాయన. కాకులమధ్య ఈ గండు కోయిల ఎవరా అని గమనించిన కంపుడికి పీత కనపడినవాడాయెను....

గుటగట మూడు పద్యాలు చదివిన పీత అంతటితో ఆగలేదు. "సోదరులారా! మీ రనుమతిస్తే ఇటీవలే మొన్న మొన్ననే వెళ్ళిపోయిన సంక్రాంతిమీద నేను రాసిన గేయాన్ని మననిచేసుకుంటాను. ఈ గేయం యొక్క ప్రత్యేకత ఏమిటంటే, దీనిని కేవలం ఒక్క సంక్రాంతికే కాక సర్వ సంక్రాంతులకూ సరిపడే స్థాయిలో రచించడమైనది" అంటూ ఆ గేయం పఠించాడు. శ్రోతల చప్పట్లు వినిపించుకోకుండా అది ముగించి ఇంకా ఇలా అన్నాడు పీత:

"'వెంప్రహాగారు గతవారం రేడియోలో చేసిన ప్రసంగం విన్న తక్షణం నాలో ఉప్పొంగిన భావతరంగాలను కాగితంమీద పెట్టాను. 'ఎముకల గూళ్ళు—ప్రగతికి రాళ్ళు' అన్న ఈ గేయం తాలూకు ఇంగ్లీషు తర్జుమా నిన్ననే వెంప్రహాగారింటో ఇచ్చి వచ్చాను. మిగతా పదమూడు దేశ భాషలలోకి దీన్ని తర్జుమాచేసే విషయంమీద ఏఐయ్యార్ వాళ్ళకి రాశాను—"

ఇంక లాభం లేదనుకున్నారు కాబోలు—తాతారావూ పేరిశాస్త్రీ కలిసి పీతయొక్క చెరో రెక్క పట్టుకుని సీటుని చూపించారు.

వచ్చిన పెద్దలలో ఒకాయన—గట్టిగా ఊపిరి పీల్చుకుని "అయ్యా! ఈ మహానగరంలో మీ రింత మంది తెలుగువాళ్ళు తీరికచేసుకుని వచ్చి మాకు ముక్తకంఠంతో ఇట్లా ఘనంగా చేసిన సన్మానానికి ఎట్లా కృతజ్ఞత చెప్పాలో తెలియకుండా ఉంది—" అని కూర్చున్నారు. ఆయన వేసిన జోక్ ఇంకెవరికన్నా అర్థమయిందేమోనని పరీక్షించాడు కంపుడు. కెమెరా సరిచేసుకుంటున్న పీతకు, భారతప్రభుత్వం వారి ఒక శాఖలో అతి పెద్ద స్తంభంలాంటివారొకరితో కలిసి ముసిముసినవ్వు లాడుతున్న పేరిశాస్త్రి, తాతారావూ కన్పించారు.

[illegible]

చెప్పాడు—"నాన్నా కంపుడూ! ఇంద్రప్రస్థవాసులు మాట్లాడే భాష వేరు. అందులో సంఘసేవ అంటే 'సీనియారిటీతో పనిలేని ప్రమోషన్' అని అర్థం. సన్మానం అన్నది ఒక లక్ష్యం కాదు అది 'ఇంకో లక్ష్యానికి రాచబాట' అని తెలుగులో చెప్పాలి."

అప్పటికి అర్థమయింది. ఆ వూళ్ళో ఉంటున్న కంపుడూ అందుకున్నాడు. "అయితే మరి వలక్షమందికి మించనిదయితే సభ అని పేరు. అంతకన్న ఎక్కువమంది ఉంటే—అది మహాసభ అనుకోవచ్చు...."

"బేష్, మేనల్లుడా బేష్! నువ్వు గ్రహిస్తున్నావన్నమాట. మరొక్కటమకో బుల్లోడా—ఏదయినా హాలులోని సామగ్రి అంతా ఆరోగ్యంగా ఉంటే అక్కడ సభ గాని, మహాసభ కాని జరుగలేదని తిరుమలేశుడి భావము—"

కంపుడు నవ్వాడు. కాని అది నవ్వుకాదు—

—ఇంకోరోజు పొద్దుటివేళ.

ఆకుపచ్చ కోటాయన వాళ్ళ బంగళా వరండాలో కూర్చుని పేపరు చదువుకుంటున్నారు. ఇంతలో వాళ్ళావిడ అటొచ్చింది. ఒక్క చూపు చూసింది. పేపర్ చదివే మొగుళ్ళమీద పెళ్ళాలకుండే కోపమంతా ఆ చూపులో నిండివుంది.

"మీరేమి బొత్తిగా పట్టించుకోవడమే లేదు—" అంది త్రిపురసుందరమ్మ.

పత్రికనుండి ఇటు తిరక్కుండానే అన్నారు ఆకుపచ్చ కోటాయన. "త్రిపురం! త్రిపురం.... ఇదిగో విను! రుమానియాలో మాట్లాడుతూ కృశ్చేవ్ ఏమన్నాడంటే—"

"ఆ.... ఏమంటాడూ—ఇంటి మొగాడిని కొంపలో విషయాలు చూడమంటాడు—" అంటూ పేము కుర్చీ లాక్కుని ఆయన ఎదుట కూర్చుందావిడ.

ఆకోగారికి కృశ్చేవ్ మాటలకన్న వాళ్ళావిడ మాటలు 'మోస్ట్ అర్జెంట్' అన్పించాయి. పేపర్ క్రింద పడేశారు—"ఏమిటోయ్ నీ గోల?" అంటూ.

"అవునవును, గోలగానే ఉంటుంది! ఎందుకుండదూ—? ఒకప్రక్క రాధేమో రాత్రిళ్ళు పదింటికి ఇంటికి వస్తూంది... ఇహ, మీరో భారతదేశ సంస్కృతి, చామదుంపా అని పోరాడి సీతను బియ్యేలో సంస్కృతం తీసుకోమంటిరి. ఇప్పుడేమన్నా ఆపిల్ల నాకేదీ బోధపడ్డంలేదో నని మొత్తుకుంటూంది .... మీరేమో—"


ఆకో అడ్డొచ్చారు: "అవు త్రిపురం, నువ్వాపు! నేను చెబుతా విను .... ఇంతకూ నువ్వు సెలవిచ్చింది రెండు విషయాలు. ఒకటి—రాధ పెళ్ళి, రెండు—సీతకు ట్యూషన్ .... ఈ రెంటినీ గమనించాలి. అంతేనా?"

"ఆ!"

"ఈమాత్రం దానికి అంత పెద్ద 'నోట్' ఎందుకు రాశావో అర్థంకావడంలేదు."


"నేను ఏమిటి రాశానూ?"

"అబ్బే ఏం లేదులే! నువ్వు చెప్పినమాట నేను విన్నానుగా, ఇహ నేను చెప్పేది విను—కృశ్చేవ్ బుకారెస్టులో మాట్లాడుతూ కాశ్మీర్—"



మీ చర్మానికి తగినది

నివియా



ఇదే మీ చర్మానికి కావలసినది

నివియా క్రీమ్‌లో "యుసిరైట్" — అద్వితీయమైన, సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుచుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని మృదువుగాను, యౌవనయుతమైన ఆరోగ్యవంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి వాడదగినది. నివియా. ఇప్పుడే!

నివియా — వివిధోపయుక్తమైన క్రీమ్.

S&N



Aiyars C-248-TEL

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ & జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం. 1746, బొంబాయి-1

త్రిపురసుందరమ్మ గిరుక్కున లేచి లోపలికి వెళ్ళిపోయింది. కృశ్చేవ్ వాళ్ళావిడ కూడా ఇట్లాగే ఉంటుంది. లేకపోతే ఆ మానవుడు ఇంటిపట్టున ఉండకుండా ఎప్పుడూ దేశాలంబడి తిరుగుతుండ పేల—అని అనుమాన జాలిపడ్డారు ఆకో.

—మధ్యాహ్నమే ఆఫీసులో డిప్యూటీ సెక్రటరీ ఎందుకో తన దగ్గరికి వస్తే రాధకు సంబంధం, సీతకు ట్యూషను—ఈ రెండు విషయాలూ అతడితో ప్రస్తావించారు ఆకో. డి. సెక్రటరీ అత్యుత్సాహంతో తల ఆడించి తన గదికొచ్చి అండర్ సెక్రటరీని కేకేశారు. అం. సె. తన సెక్షనాఫీసరుకు సమస్యను వివరించాడు. రామకృష్ణాపురంలో ఉంటున్న ఆ సెక్షనాఫీసర్ ఆ సాయంకాలం తన ప్రక్కింటాయనతో కబుర్లాడుతుండగా ఊసూ వచ్చింది.

.... అంతే, ఆ పక్కింటాయన రాత్రి ఏడున్నర వేళ భోజనం కూడా చేయకుండా ఆటోరిక్షా తీసుకుని శరవేగంతో లిన్‌లిత్‌గో రోడ్ చేరాడు.

ఆకుపచ్చ కోటాయన భోజనంచేసి చేయి కడుక్కుంటుండగా దర్వాన్ వచ్చి చెప్పాడు—ఆరోజు జిమ్మీని అదరగొట్టిన వ్యక్తి వచ్చాడని. ఆకో ముందు వరండాలోకి వెళ్ళారు.

ఆ వచ్చిన వ్యక్తి సాష్టాంగపడి, లేచి సిగ్గుపడి, భక్తిప్రపత్తులతో తగుమాత్రంగా వణికి, నవ్వి ఆఖరున అన్నాడు. "తమ ఇంట్లో సంస్కృతం ట్యూషన్ చెప్పేవాళ్ళు కావాలిటగా—"

తల ఆడించారు ఆకో.

"నా ప్రాణమిత్రుడు డొకాయన ఉన్నాడు పేరిశాస్త్రి అని. అతడు సంస్కృతంలో నిధి" అని వర్ణించాడు పీతాంబరం.

"రెండింటిలో ఒక సమస్య తీరింది, హమ్మయ్య!" అని నిట్టూర్చారు ఆకో. ఆయన పీతాంబరానికి కృతజ్ఞత చెప్పుకున్నారు.

"హన్నన్న .... ఎంతమాట .... రేపొద్దున పేరిశాస్త్రిని లాక్కొచ్చి మీ పాదాలగ్గిర పడెయ్యకుంటే—" అని సెలవు తీసుకున్నాడు పీత.

అక్కడినుండి పటేల్‌నగర్ వెళ్ళి కళానిలయం లోని పెద్ద ఆఫీసరొకాయనను కలుసుకున్నాడు. అన్నానికి వెళ్ళబోతున్న ఆయన్ని ఆపి ఆయన జీవిత వివరాలడిగి రాసుకున్నాడు. "తెలుగుజాతి బాగుపడాలంటే మీలాటివాళ్ళ జీవితాలు వెలుగులోకి రావాల్సార్—" అని ఆయన్ని ఫోటో తీశాడు. చివరికి సరంజామా అంతా సర్దుకుని బయల్దేరుతూ "సార్ ! మీకు వీలుంటే కాస్త ఈ 'దీపావళి' గేయం వెలుగులోకివచ్చేట్టు చూడండి సార్—" అని రాత్రి పన్నెండింటికి చీకటిలో ఇల్లు చేరాడు.

పొద్దున్నే కళానిలయం పెద్దమీద వ్యాసం రాసి తెనుగుదేశంలో ఒక పత్రిక్కి పంపించాడు. అలాగే ఆ పత్రికకు వరసగా పది వారాలు పదిమందిమీద వ్యాసాలు పంపాడు. పేజీలు నింపడానికి వస్తువు లేని ఆ పత్రికవాళ్ళు ఈ వ్యాసకర్తయొక్క అమోఘమయిన సారస్వత సేవను ప్రశంసిస్తూ ఒక సంపాదకీయమే రాసేశారు !

పీత ఆ సంపాదకీయాన్ని కత్తిరించి, దాన్ని ఇంగ్లీషు తర్జుమాతో సహా ఇంకో పెద్ద ఉద్యోగానికి పెడుతున్న అప్లికేషన్‌తో జతపరిచి పంపాడు.

పాముల నిచ్చెన

ఇంకోరోజు "భాంగ్రా" నృత్యాన్ని గురించిన ఇంగ్లీషు వ్యాసం ఒకటి చదివాడు. పంజాబీ కథకు డొకాయన దగ్గరకు వెళ్ళి "తింటే పుణ్యాతే తినవలె, కంటే భాంగ్రాయే కనవలె" అంటూ గేయం చదివేసి ఆయనచే తన గేయాలు కొన్ని పంజాబీలోకి రాయించాడు. అందులో కొన్ని రేడియోవాళ్ళ కిచ్చాడు.

ఇంతలో వచ్చింది రిపబ్లిక్ దినం. ఎముకలు కొరికే చలి. అయినా జనం ఉత్సవాలు తిలకించడానికి తయారయ్యారు.

ఆకుపచ్చ కోటాయన ఇచ్చిన పాసుతో రాజ్‌పథ్ కు ఉత్తరంగా రాష్ట్రపతి ఆసనానికి ఎదురుగా కూచున్నాడు పీత. సైనిక విన్యాసాదులు తిలకించాడు. నలుగురికీ వినపడేట్లు "ఆ ! రాష్ట్రపతి మావూరి వాళే !" అన్నాడు. ఓ డజను

ఒకరాత్రి పది గంటలప్పుడు పోలీసు స్టేషనుకు ఫోన్ వచ్చింది.

"సార్ ! నా సైకిల్ ఒకరు తీసుకుపోతున్నారు సార్"

"ఎవరతను? ఎందుకు తీసుకుపోతున్నారు"

"లైట్ లేకుండా చీకట్లో సైకిలు తొక్కుతుంటే పట్టుకెళ్ళాడు సార్. తలమీద ఎఱ్ఱని టోపీ వుంటుంది. ఎవరివని అడిగితే పోలీసునని చెప్పాడు సార్ !"

ఆంజనేయులు (రావినూతల)

ఫోటోలు తీశాడు. అరఫర్లాంగవతల లక్షమందిలో ఒకడుగా, కానిస్టేబుల్ చేతికర్ర నీడలో కూర్చుని ఉన్నాడు—రామ్మూర్తి.

రిపబ్లిక్‌దినసందర్భంలో ప్రదానంచేసే బిరుదులను అందుకోవడానికి అనేకులు వచ్చారు. వారిలో ఒకరు మదరాసు నుండి వచ్చిన నారాయణరావుగారు. ఆయన తన గాన మాధురితో తెనుగుదేశాన్ని పాతికేళ్ళనుండి ఉర్రూతలూగించారు. ఆయన్ని దేశం ఈనాడు గుర్తించి సత్కరించింది. బిరుదు ప్రదానంచేసి రాష్ట్రపతి తనతో కరచాలనంచేసి మాటలాడిన క్షణం నారాయణరావుగారి జీవితంలో అతి గొప్పది. స్వర్గమే తన అరచేతికి వచ్చినట్టనిపించింది ఆ క్షణం ఆయనకు. సరిగ్గా ఆ క్షణాన్నే ఒక ఫోటో లాగేశాడు పీత !

మరుసటిరోజు సాయంకాలం అష్టకష్టాలూ పడి, వాకబుచేసి కనుక్కొని, నారాయణరావుగారు బసచేసిన ఇంటిదగ్గర దిగుమతి అయ్యాడు పీత. బయట ఎవరో అడ్డపెడితే వాళ్ళని తోసుకుని లోపలికి వెళ్ళిపోయి, మాట్లాడకుండా నారాయణరావుగారి చేతికి ఫోటో ఇచ్చాడు. రావుగారు ఉప్పొంగిపోయారు. ఆ పొంగులో వారింకా ఉండగానే ఠప్పున జేబులోంచి ఓ కాగితం తీసి— "మేష్టారూ! ఇది నా గుండెలనుండి వచ్చిన గీతం! వెయ్యాలి దీన్ని మీరు గానం! కావాలి నా జన్మ ధన్యం—" అని కూచున్నాడు.

నారాయణరావుగారి గొంతుకలో వెలక్కాయ పడింది. ఆయన, దానిని మింగి, ఈ గీతాన్ని కక్కారు! ఆ తర్వాత చెవులు పిండి వారినుండి ఒక యోగ్యతాపత్రాన్ని పుచ్చుకున్నాడు పీత. "మద్రాసు వస్తే తప్పక మీ దర్శనం చేసుకుంటాను—" అని అతడు బయలుదేరుతూండగా అతి త్వరలో ఏ ఖాట్మండుకో వెళ్ళి స్థిరపడితే క్షేమమని తోచింది నారాయణరావుగారికి.

పీత వెళ్ళిన అర ఘంట తర్వాత రామ్మూర్తి వచ్చాడు నారాయణరావుగారి వద్దకు.

"ఏమోయ్ రామం! నీ కోసం గంటనుండి ఎదురుచూస్తున్నా."

"ఇక్కడకనే బయలుదేరానండి. దారిలో ఇంకో పని తగిలింది. మా ఎదురింటి అబ్బాయిని ఆస్పత్రిలో చేర్పాల్సి వచ్చింది. ఆస్పత్రినుండి బస్సు దొరక్క ఆలస్యమయింది."

"ఓహో ! ఇక్కడకూడా నువ్వు వేయిళ్ల పూజారివన్నమాట. వెనకటికి బాపట్లలో మీ నాన్నా ఇంతే! అడిగినా అడగక పోయినా అందరి అవసరాలకూ ఆదుకునేవారు...... ఆ చెట్టు కొమ్మేరేగా—" అంటూ వాత్సల్యంతో చూచారు.

రామ్మూర్తి నవ్వాడు— "లెండి మేష్టారూ, టైమయింది. చాందినీచౌక్‌లో ఏవో కొనాలన్నారు కదూ—"

మేష్టారు లేచారు. దారిలో రామ్మూర్తికి, యోగ్యతాపత్రం పుచ్చుకున్న గేయకర్త కథ చెప్పారు. అతడు నవ్వి వూరుకున్నాడు........

—పీత అంతకుముందు పెద్ద ఉద్యోగానికి అప్లికేషను పంపిన ఆఫీసుకు, నారాయణరావుగారూ రాష్ట్రపతీ ఉన్న ఫోటోను పంపిస్తూ, "ఇదిగో ఈ ఎడంవైపు ఉన్న ఆయన నాకిచ్చిన యోగ్యతాపత్రం" అంటూ ఉత్తరం పంపాడు. అంతటితో వూర్కోలేదు. అనేక గుమ్మాల దగ్గర పడిగాపులు గాచాడు. అమెరికా అధ్యక్షుడుగా కావడానికి సరిపడేంత కృషిచేశాడు. మరి—కృషితో నాస్తి దుర్భిక్షం కదా!

అంచేత ఆ ఉద్యోగం వచ్చింది పీతకు. నెలకు రెండునుండి ఎనిమిదివందలు రూపాయలకు పాకింది చీకటి పాకీపట్నా. ఆరేళ్లయినా రామ్మూర్తి మూడు వందల ముప్పై ఐదులోనే ఉన్నాడు. మరి అతడికి నిచ్చెనలు వేసుకోవడం— తెలియదు గనుక! జీవితాన్నిప్పుడే నేర్చుకుంటున్నవాడు కంసుడు, అతడి జీతం రెండువందలు దాటక పోవడం సహజమే.....

నాలుగు రోజుల తర్వాత— ఒకరాత్రి త్రిపురసుందరమ్మ హెచ్చరించింది వాళ్ళాయన్ని— "ఏమండోయ్! మంచి ముహూర్తాలన్నీ దాటి పోతున్నాయి—"

"ఎక్కడికి?" అన్నారు ఏదో రిపోర్టు చదువుకుంటున్న ఆకుపచ్చ కోటాయన.

"ఆళ్లేరడి వరబడం...చెప్పేది వినండి—"

ఆ రిపోర్టులో చదివనంతవరకు గుర్తుపెట్టుకుని భార్యామణిని చూశారు ఆకో.

"ముహూర్తాలా— దాటి—పోతున్నాయా— మన పెద్దమ్మాయి రాధ ఒక ఇంటి కోడలు కావడం లేదూ అని చెప్పొచ్చాను—" అంటూ చెవిటివాడికి శంఖం వూదినట్లు చెప్పింది. త్రిపుర సుందరమ్మ ఆకో నవ్వారు!

"అలా నవ్వకండి! ఆ నవ్వు చూస్తే నాకు మహా చిరాకేస్తుంది—"

"ఇదిగో త్రిపురం........ఎందుకట్లా అన వసరంగా బాధపడతావు? నువ్వు మూడు నెలల క్రితం ఈ 'ప్రపోజల్' పెట్టావుకదూ, అప్పటినుంచీ స్మైలు నా ఎదుటే ఉంది. చూడగా చూడగా నాకో 'సొల్యూషన్' తోస్తుంది."

"మిమ్మల్ని తోస్తున్నది ఏమిటి?"

ఆకో నవ్వి చెప్పారు. "అబ్బెబ్బే! నువ్వుండ నన్ను ఇంకెవరు తోస్తార్లే........ఈ.... ఈ .... ఏదిమన రాధ పెళ్లి సమస్యకు ఒకానొక—ఒకానొక ఆవాబు—అనగాపరిష్కారం, ఆ!! అద్గదీ, పరి ష్కారం తోచుచున్నది—'

"నా దృష్టిలో ఒకబ్బాయి ఉన్నాడు. మనవాడే పొయిన్నెల దాకా మా ఆఫీసులోనే ఉన్నాడు. బియ్యే నాలుగయిదు పార్ట్లు కట్టేసి ఉన్నాడు. ఇంకో రెండు మూడు ప్రయత్నాలలో యూని వర్సిటీ వాళ్లకే వోపిక హరించిపోయి రాటీకింద డిగ్రీ ఇచ్చేయవచ్చు. ఇహపోతే పైకి రాగల లక్షణాలన్నీ ఉన్నాయి కుర్రవాడిలో. ఏం! ఇంచక్కా పాటలూ అవీ రాస్తాడు, ఫోటోలు తీస్తాడు........"

"ఇహనేం......ఇద్దరూ కలిసి పాడుకోవచ్చు— అంది త్రిపుర సుందరమ్మ నవ్వుతూ.

ఆ పాడుకోవచ్చు......కాని అతడి స్వరంకూడా ఆకారంలాగే ఉంటే మాత్రం—"

"ఆ పొదురూ మగవాడికి అందమేమిటి?"

"కుర్రవాడిది మరీ దబ్బపండు ఛాయకాదు—"

"అక్కడికి మీరేదో పసిడిఛాయ అయినట్లు—"

"అది కాదే— నేను— హుం...... అతడి ప్రక్కన నిల్చుంటేనా ఎంతో శ్రేష్ఠమైన తెలుపురంగు వాడిలా——————"

"సరనా లేదులెండి...... సంబంధం నిశ్చయం చేయండి—"

"మరి రాధ ఒప్పుకోపెద్దూ—"

"దాన్ని ఒప్పించే పూచీ నాది. ఈ సంబంధాన్ని మట్టుకు చెయ్యి జారనివ్వకండి. మరీ ఈ మధ్య వాడెవడో దిలీప్ సింగట. — తెగ వస్తున్నాడు దానికోసం. వెధవ గడ్డమూ వాడూను......." ఆ డుబ్బుని చూస్తేనేచాలు అగ్గిపెట్టి వెతక బుద్ధేస్తుంది—"

"అబ్బ......అందాక పోయిందీ వ్యవహారం— అయితే మరి ఆలస్యం అమృతం విషం—"

"పోన్లెండి. కనుక్కున్నారు కదా!" అని నవ్వింది త్రిపుర సుందరమ్మ.........

.........ప్రతీ మనిషికీ ఒక పిచ్చి ఉంటుంది. రిటైర్డ్ ఇంజనీర్ శేషయ్యగారికి కవిత్వమంటే పిచ్చి. పెళ్లయిన కొత్తల్లో వాళ్లావిడను! ఆటవెలది, తేటగీతి' లలో ఉత్తరాలు రాసేవారాయన. ఆయన ఇక్కడ అప్పుడప్పుడూ కవితా గోష్ఠులు ఏర్పాటు చేస్తుంటారు. అనవాయితీ ప్రకారం ఉగాది రోజున ఒక గోష్ఠి ఏర్పరిచారు. వూళ్లో ఉన్న పలు గురు కవితా రాధకుల్ని కేకేశారు. 'చీటికి ప్రాణము ప్రాలుసు' అన్నట్లుగా సభకు ప్రాణము మంత్రి గారుగదా..... అంచేత ఆయన వచ్చారు.

కంసుడూ వెళ్లాడు శేషయ్యగారింటికి. ఆ పాటికే వచ్చి ముందర వరసలో కూర్చుని ఉన్నాడు పీత. గోష్ఠి మొదలయింది. సభాధ్యక్షుల పరసోక్తులను సభికులు యథోక్తంగా రసించారు. గంటన్నరసేపు సరదాగా గడిచింది కవితా పఠనం ముగిసింది. మంత్రిగారు లేవగా మిగిలినవారూ ఆ పనే చేశారు. కంసుడు లేచాడు. ఎందుకో సందేహం వచ్చి పరిశీ లించాడు. పీత కనబడలేదు.! ఆశ్చర్యపడి కంసుడు అందరితోటాటు మేడమెట్లు దిగి వీధిలోకి వచ్చాడు.

అందరివద్ద సెలవు తీసుకున్న మంత్రిగారు కారువైపు తిరగగానే, తలుపు తీసి పట్టుకున్న పీత కనబడ్డాడు.

"ఏంవోయ్!" అని లాంఛనంగా ఆయన పలక రించారు. సిగ్గు, భయం, భక్తి— అన్నీ తగు పాళ్లలో కలిపి మొహానికి పూసుకున్నాడు పీత.

పేపరులో 'వాంటెడ్ కాలమ్స్' అన్నీ తిరగవేసి, ముప్ఫయిఆరవ సంవత్సరంలో ప్రవేశించిన ఓ నిరుద్యోగి మరో నిరుద్యోగితో "ఎవరికీ 35 సం॥ దాటిన వారు అవసరం లేదట, ఏం భారత దేశమో!" అనివాపోయాడు.

"అలా అనకండి మరి, 35 సం॥ దాటినవారు మాత్రమే భారత దేశపు ప్రసిడెంటు అవటానికి అర్హులు" అని ఓ దార్చాడు రెండో ఆయన.

జి. పి. మల్లికార్జున్ (న్యూఢిల్లీ)

ఆయన కారులోపలికి వెళ్లి కూచున్నారు. అందరూ నిలబడి చూస్తున్నారు. తీసి ఉంచిన కారు తలుపులు మీద చేతిని తీయలేదు పీత.

"పీతాంబరం! నువ్వూ అటొచ్చేట్లయితే రా—" అన్నారాయన. లంకకు ఎగిరిన ఆంజనేయుడిలా కారులోకి ఎగిరిపడ్డాడు పీత. తలుపు మూత పడింది. కారు బయల్దేరింది.

పైన మేడమీద తివాసీలు తీసి మడవడంలో శేషయ్యగారికి సాయం చేస్తున్న రామ్మూర్తి ఇదంతా గమనించలేదుగాని కంసుడు చూసివెళ్లి, ఇంటిదగ్గర చలపతికి చెప్పాడు.

"అనుమా! అదొక పద్ధతి......అందులో తప్పే ముందీ—" అని పెరుగన్నం ముగించి ఫ్లాస్కులో నుండి కాఫీ గ్లాసులోకి పోసుకున్నాడు చలపతి.

—మళ్లా ఆగస్టొచ్చేసరికి ప్రపంచ రాజకీయా లలో అనేక మార్పులు వచ్చాయి. కాశ్మీర్‌లాటి విషయాల మీద మన దేశాన్ని విదేశీయులు సరిగా అర్థం చేసుకోవడం లేదని తెలిసొచ్చింది. కనగా మనదేశంనుండి ఒక సాంస్కృతిక ప్రతినిధివర్గం బయలుదేరి యూరప్పు, ఇంగ్లండు, పర్యటిస్తే— అంతర్జాతీయంగా మన సంబంధాలు బాగుపడ తాయని తొమ్మిదో మంత్రిగారన్నారు. ఆ మేరకు ఆ శాఖ సెక్రటరీ వల్లసూటాయన ఏర్పాట్లు మొద లెట్టారు. సాంస్కృతిక ప్రతినిధి వర్గానికి ప్రసిద్ధ గాయకులు నారాయణరావుగారిని నాయకుడిగా సూచించారు. వల్లసూటాయనకు, క్లబ్బు మిత్రుడు ఆకుపచ్చ కోటాయన—వాళ్లావిడఒకటికి నాలుగుసార్లు చెప్పగా పీతాంబరాన్ని లిస్టులో వేయించారు. ఇది తెలిసిన నారాయణరావుగారు ప్రతి నిధివర్గంనుండి తప్పుకున్నారు. అప్పుడు పీతాం బరమే నాయకుడయాడు.! యూరప్పుకు బయలు దేరాడు............

"వేణుగాన ధురీణుడు మనోహరమూర్తి ఈ సాంస్కృతిక రాయబారులలో లేకపోవడం దారుణం! అన్నాడు ఆ ప్రతినిధివర్గం లండన్‌లో దిగిన పత్రికా వార్త అప్పుడే చదివిన రామ్మూర్తి.

"అనగా అనగా మీ ఇంట్లో రేన్నెల్నుండి చెప్ప కుండా వెళ్లిపోతూ, అడగకుండా తీసుకెళ్లిన రెండు కుర్చీలను వెనక్కివ్వకుండానే— విదేశాలకు చెక్కే సిన వాడిన్ని ఏమంటారు?—" అని ప్రశ్నించాడు కంసుడు.

"కాలుడు అనవచ్చు—" అని సూచించాడు. ఈ మారు పేర్ల విషయంలో పెద్ద రిసెర్చి చేసిన చలపతి.

రామ్మూర్తి నవ్వాడు.

"నవ్వకోయ్!........ ఈ అన్యాయం చూస్తే మనసు దహించుకు పోతుంది. అర్హత కలవారం దరూ మూరుమూలల మగ్గుతూ ఉంటే ఈ.....ఈ... పనికిరాని..........వీళ్లందరూ మన డబ్బుతో విదే శాలూ రేగడమా—" అని మండిపడ్డాడు. కంపల్సరీ డిపాజిట్ విషయాన్ని మరవలేని కంసుడు.

ఈ డైలాగు విని విసుక్కున్నాడు చలపతి. "అబ్బా కంసనాథం! అప్పుడప్పుడూ నువ్వు అజ్ఞా నంలో పడిపోతుంటావు..... ఆడ కుతూళ్లున్నవాడు ఆ మాత్రం ఆదుకోవడం సహజం. రేపు పెళ్లయి నీకూ నలుగురు కూతుళ్లు పుడితే తెలుస్తుంది. అందువలన చిట్టితండ్రీ! ఈ రొట్టె మీద కాస్త అదిగో, ఆ 'జామ్' పూసి రామ్మూర్తికివ్వు! నువ్వు నిమ్మరసంలో ఇంత ఐసుముక్క వడేసి తాగు—"...

— ఆ రోజు సాయంకాలం లండన్‌లో ఒక పెద్ద పత్రికా కార్యాలయంలో ఆ పత్రిక సంపాదకుడు, పదే పదే ధన్యవాదాలు తెలిపాడు :

"మిస్టర్— అంబర్! మీరెంతో దయతో బహూకరించిన ఈ శిల్పం బ్రహ్మాండంగా ఉంది!" అని పీతతో కరచాలనం చేశాడు. వాళ్లిద్దరి మధ్య ఉన్న పెద్ద టేబిల్ మీద—తటాకం మధ్య తామర పువ్వులా నిలిచి ఉంది 'వీణాపాణి' శిల్పం !

తృప్తిగా నవ్వాడు పీత. 'ఇతడి ద్వారా రేపో ఎల్లుండో డ్యూక్‌గారిని కలుసుకోవాలి' అను కున్నాడు.

నా జీవితంలో ఇలాంటివెన్నో చూశాను.— అన్న ట్లుగా నెమ్మదిగా, నిండుగా పారుతోంది థేమ్సునది! ★

కూలిన గోడలు

27 వ పేజీ తరువాయి

హాషీరుగా పరికిణితో ఉరుకుగా లోపలి కొచ్చింది సుధ— కాస్సేపటికి మాడ్చుకున్న ముహంతో వచ్చి అరుగుమీద కూర్చుంది.

"పుస్తకం బావుందా! నీకు నచ్చిందా?"

"ఛీ! ఛీ! నువ్వు కుట్టకపోతే నేను కుట్టించుకోలేనా? మా అన్నయ్యని రానీ".

ఇంటి పరిస్థితులూ, సావిత్రి మనస్తత్వం— మధుమీద అందరికీ ఉన్న విరసన భావం— అన్నీ కలిసి మధుపట్ల సుధకు అభిమానమేమీ కలగనివ్వలేదు. పైపెచ్చు అందరికీ ఉన్న విరసనకన్నా ఎక్కువే సుధలో ప్రబలింది.

మధుకి మాత్రం సుధ అంటే ఒకవిధమైన ప్రత్యేక అభిమానం! అందరికన్నా సుధ ఒక్కతే తనకు దగ్గర కావలసిన వ్యక్తి అనే అనురాగ భావం!

* * *

మధు తదేకంగా పుస్తకంచదువుకొంటూ కూర్చుని సుందరమ్మగారు ఎన్నిసార్లు భోజనానికి పిల్చినా లేవలేదు. గదిలోంచి హాలిట్లోకి వచ్చిన విశ్వనాథం మధు చదువుతూన్న పుస్తకం చూసి అగ్గిమీద గుగ్గిలం అయ్యాడు. "భారత కమ్యూనిస్టుపార్టీ నిర్మాణం" అక్షరాలు ఎర్రనిఅట్టమీద మల్లెపువ్వులా తెల్లగా నిగనిగ లాడాయి.

"మధుసూధనరావుగారు పెద్ద రాజకీయవేత్త లౌతున్నారే!"

మధు తలయెత్తి చూశాడు— క్షణంకూడా తడుముకోలేదు— "ఏం? కాకూడదా? రాజకీయాలు నీ ఒక్కడికే స్వంతమా?"

"నోర్ముయ్! మహా జవాబు చెప్తున్నావ్! ఇలాంటి చెత్త చదివి బాగుపడాలనేనా?"

"నేను చెడిపోతాననే నీకు విచారమా?"

"విశ్వాసం లేని వెధవ్వి! ఇంకేం మాట్లాడుతావు? ఆ కేశిగాడితో చేరి ఇటువంటి చెత్తంతా ఇంట్లోకి తెస్తే వూరుకునేది లేదు."

"పుస్తకం తెస్తే తప్పేమిటి?"

"తప్పే! నాయింట్లో నాకు ఇష్టంలేని పుస్తకాలు ఉండటానికి వీల్లేదు.

"ఇష్టంలేని పుస్తకమే ఉండకూడదంటే ఇష్టంలేని మనుషులు మాత్రం ఎలా పనికివస్తారు?"

"అంత పౌరుషం ఉంటే మహారాజులా వెళ్ళవచ్చు"

ఇద్దరిమధ్యా మాటల యుద్ధం జరిగింది. ఆ సంఘటన ఫలితం తీవ్రంగా పరిణమించింది.

సూర్యాన్ని వో యింటివాణ్ణిచేసి ఇక వేరుగా ఉంచేస్తే బావుంటుందన్న వూహ సుందరమ్మగారికి రోజుకోసారైనా వస్తూ ఉంటుందిగానీ ఎప్పటికప్పుడు సూర్యమే అడ్డు తగులుతూ వచ్చాడు. "మనం తొందర పడటం దేనికి?" అంటాడు.

"అన్నీ భరించి నోరు మూసుకుని కూర్చుంటే సవ్యంగానే జరిగిపోతోంది. వాళ్ళకి ఇష్టంలేనప్పుడు ఇంకా వాళ్ళ ఇంట్లో కూర్చోటం ఎందుకు నాయనా? మనం పోతే తేలిగ్గా వూపిరి పీల్చుకోవాలని చూస్తున్నారు."

"మనమేమీ భారంగా కూర్చోలేదు గదా అమ్మమ్మా! నా జీతం మామయ్యకే ఇస్తున్నాను. పొలం విషయమంతా తనే చూస్తున్నాడు."

"అయితే ఏం? వాళ్ళకి కష్టంగానే ఉంది."

అప్పటికలా సరిపెట్టుకుని సుందరమ్మగారు ఊరుకోక తప్పిందిగాదు.— ఎంతైనా కొడుకులు! వాళ్ళని ధిక్కరించి తను చెయ్యగలిగినా చెయ్యదు. పసివాళ్ళ మొహాలు చూస్తే ఏదో అనిపిస్తుందిగానీ తల్లి మనసు బిడ్డలకు దూరంగా పోవాలని ఎప్పుడూ కోరుకోదు.

కాని .... మధు మూలంగా ఈనాడది తప్పనిసరి అయింది.— "తప్పకుండా వెళ్తాం మామయ్యా! ఇక నువ్వు మా గురించి దిగులుపడకు."

సూర్యానికి విషయమంతా చెప్పాడు— "ఇక మనం వీళ్ళింట్లో ఉండొద్దన్నయ్యా ! ఎంతకాలం యిలా పరాయి పంచలు పట్టుకు పాకులాడుతాం ?"

అంతా విన్న సూర్యం శాంతంగా అన్నాడు—

"చూడు మధూ ! ఎంత కాదనుకున్నా చిన్నతనం మంచి వాళ్ళే చూశారు. వాళ్ళ పిల్లలతో సమానంగా చూడలేదంటే—అది మన ఖర్మ అనుకోవాలి—ఏదో చిన్న మాట పట్టింపుకి మనం ధిక్కరించిపోతే .... సమంజసంగా ఉంటుందా? చెప్పు ?"

"సమంజసాలూ గిమంజసాలూ ఇక ఆలోచించకన్నయ్యా ! చిన్నతనం కాబట్టి ఇన్నాళ్ళూ ఏం జరిగినా భరించగలిగాం—ఇకమీదట చీటికీ మాటికీ ఇటువంటి గొడవలు రాకమానవు. ప్రతీ చిన్న విషయానికీ ఓర్చుకుపడిఉంది ఖర్మ మనకేమిటి ? వాళ్ళింట్లో ఉండాలంటే వాళ్ళకి విధేయతగానే ఉండాలి—అలా కాకుంటే మన దారిన మనం పోవాలి— ఏనాడో దిక్కులేక చేరాం. ఏదో విధంగా పెంచి పెద్దవాళ్ళని చేశారు. ఏనాటికైనా మన రెక్కలు కట్టుక మనం పోకతప్పదు— ఇందులో అసమంజసం ఏముంది ?"

"మామయ్య ఏదో అన్నాడనేగా నీకింత పట్టుదల ? పోనీ పెద్దవాడు."

"పెద్దతనానికేముంది అన్నయ్యా ? ఆ స్తంభం చూడు. దానికి వంద సంవత్సరాలైనా ఉంటాయి. అంతమాత్రాన అదే మనకన్నా గొప్పదైపోతుందా? పెద్దతనం ఒక్కటే గౌరవం పొందటానికి చాలదు."

సూర్యం మాట్లాడలేదు. తమ్ముడి మనస్సు కష్టపెట్టాలనే ఉద్దేశం ఎన్నడూ లేదు.

"ఏం అన్నయ్యా ! నీ కిష్టంలేదా ?"

"అలాగే మధూ ! తప్పకుండా వెళ్దాం. ఇల్లు చూడనీ !" ఆ సంగతి నెమ్మదిగా సూర్యం విశ్వనాథంతో చెప్పాడు.

"ఇప్పు డేమైందిరా ? మీకేం లోటు జరిగిందని ?"

"ఏనాటికైనా మాకో ఇల్లంటూ ఉండాలి కదా మామయ్యా ! అంతకు తప్పితే మరే ఉద్దేశ్యం లేదు."


"నాకు తెలుసురా సూర్యం ! వాడికి ఎదురు చెప్పలేని చవటవయ్యావు. ఆ వెధవ ఎంత చెప్తే అంతేనా ? నీకైనా బుద్ధి ఉండొద్దా ?"

"అదేంకాదు మామయ్యా ! మీకైనా మావల్ల శ్రమే కదా? అంతేగాని ...."

"సరే ! వెళ్ళండిరా ! మీ అవసరాలు తీరిపోయాయి. చేసిన మేలు గుర్తు ఉంచుకునే గుణం ఎంతటివాళ్ళకి ? చివరికి నామీద నిష్ఠూరంవేసి వెళ్ళటమేగా ?"


"అన్నయ్యా!"— సూర్యంతోపాటు విశ్వనాథం కూడా తల తిప్పిచూశాడు. గుమ్మంలో మధు నిలబడి ఉన్నాడు. తీక్షణంగా చూస్తూ— సూర్యాన్ని ఉద్దేశించి అన్నాడు—"ఆయనగారి శెలవు తీసుకోకపోతే నీ ఉద్యోగం పోతుందనుకున్నావా ?'

(సశేషం



మీ చర్మానికి తగినది

నివియా



ఇదే మీ చర్మానికి కావలసినది

నివియా క్రీమ్‌లో "యుసిరైట్" — అద్వితీయమైన, సహజ ప్రకృతి పదార్థము వంటిది ఉన్నది. రోజూ స్నానం వల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుచుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది. నివియా మీ చర్మాన్ని మృదువుగాను, యౌవనయుతమైన ఆరోగ్య వంతంగాను వుంచుతుంది. మీ చర్మానికి వాడదగినది. నివియా. ఇప్పుడే!

నివియా — వివిధోపయుక్తమైన క్రీమ్.

S&N



Alyars C-248-TEL

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ & జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 1746, బొంబాయి-1

త్రిపురసుందరమ్మ గిరుక్కున లేచి లోపలికి వెళ్ళిపోయింది. క్రుశ్చేవ్ వాళ్ళావిడ కూడా ఇట్లాగే ఉంటుంది. లేకపోతే ఆ మానవుడు ఇంటిపట్టున ఉండకుండా ఎప్పుడూ దేశాలెంబడి తిరుగుతుండ పేల—అని అతడునుద జాలిపడ్డారు ఆకో.

—మధ్యాహ్నమే ఆఫీసులో డిప్యూటీ సెక్రటరీ పిలుస్తకో తన దగ్గరికి వస్తే రాధకు సంబంధం, సీతకు ట్యూషను—ఈ రెండు విషయాలూ అతడితో ప్రస్తావించారు ఆకో. డి. సెక్రటరీ అత్యుత్సాహంతో తల ఆడించి తన గదికొచ్చి అండర్ సెక్రిటరీని కేకేశారు. అం. సె. తన సెక్షనాఫీసరుకు సమస్యను వివరించాడు. రామకృష్ణాపురంలో ఉంటున్న ఆ సెక్షనాఫీసర్ ఆ సాయంకాలం తన ప్రక్కింటాయనతో కబుర్లాడుతుండగా ఊవూ పొచ్చింది.

.... అంతే, ఆ పక్కింటాయన రాత్రి ఏడున్నర వేళ భోజనం కూడా చేయకుండా ఆటోరిక్షా తీసుకుని శరవేగంతో లిన్‌లిత్‌గో రోడ్ జేరాడు.

ఆకుపచ్చ కోటాయన భోజనంచేసి చేయి కడుక్కుంటుండగా దర్వాన్ వచ్చి చెప్పాడు—ఆరోజు జిమ్మీని అదరగొట్టిన వ్యక్తి వచ్చాడని. ఆకో ముందు వరాండాలోకి వెళ్ళారు.

ఆ వచ్చిన వ్యక్తి సాష్టాంగపడి, లేచి సిగ్గుపడి, భక్తి! వినయాలతో తగుమాత్రంగా వణికి, వచ్చి ఆఖరున అన్నాడు. "తమ ఇంట్లో సంస్కృతం ట్యూషన్ చెప్పేవాళ్ళు కావాలిటగా—"

తల ఆడించారు ఆకో.

"నా ప్రాణమిత్రుడు డోకాయన ఉన్నాడు పేరి శాస్త్రి అని. అతడు సంస్కృతంలో నిధి" అని వర్ణించాడు పీతాంబరం.

"రెండింటిలో ఒక సమస్య తీరింది, హమ్మయ్య!" అని నిట్టూర్చారు ఆకో. ఆయన పీతాంబరానికి కృతజ్ఞత చెప్పుకున్నారు.

"హన్నన్న .... ఎంతమాట .... రేపొద్దున పేరిశాస్త్రిని లాక్కొచ్చి మీ పాదాలగ్గిర పడెయ్యమంటండీ—" అని సెలవు తీసుకున్నాడు పీత.

అక్కడినుండి పటేల్‌నగర్ వెళ్ళి కళానిలయం లోని పెద్ద ఆఫీసరొకాయనను కలుసుకున్నాడు. అన్నానికి వెళ్ళబోతున్న ఆయన్ని ఆపి ఆయన జీవిత వివరాలడిగి రాసుకున్నాడు. "తెలుగుజాతి బాగుపడాలంటే మీలాటివాళ్ల జీవితాలు వెలుగులోకి రావాల్సార్—" అని ఆయన్ని ఫోటో తీశాడు. చివరికి సరంజామా అంతా సర్దుకుని బయల్దేరుతూ "సార్ ! మీకు వీలుంటే కాస్త ఈ 'దీపావళి' గేయం వెలుగులోకివచ్చేట్టు చూడండి సార్—" అని రాత్రి పన్నెండింటికి చీకటిలో ఇల్లు చేరాడు.

పొద్దున్నే కళానిలయం పెద్దమీద వ్యాసం రాసి తెనుగుదేశంలో ఒక పత్రిక్కి పంపించాడు. అలాగే ఆ పత్రికకు వరసగా పది వారాలు పదిమందిమీద వ్యాసాలు పంపాడు. పేజీలు నింపడానికి వస్తువు లేని ఆ పత్రికవాళ్ళు ఈ వ్యాసకర్తయొక్క అమోఘమయిన సారస్వత సేవను ప్రశంసిస్తూ ఒక సంపాదకీయమ్మే రాసేశారు !

పీత ఆ సంపాదకీయాన్ని కత్తిరించి, దాన్ని ఇంగ్లీషు తర్జుమాతో సహా ఇంకో పెద్ద ఉద్యోగానికి పెడుతున్న అప్లికేషన్‌తో జతపరిచి పంపాడు.

పాముల నిచ్చెన

ఇంకోరోజు "భాంగ్రా' నృత్యాన్ని గురించిన ఇంగ్లీషు వ్యాసం ఒకటి చదివాడు. పంజాబీ కథకు డోకాయన దగ్గరకు వెళ్ళి "తింటే పుల్కాలే తినవలె, కంటే భాంగ్రాయే కనవలె" వంటూ గేయం చదివేసి ఆయనచే తన గేయాలు కొన్ని పంజాబీలోకి రాయించాడు. అందులో కొన్ని రేడియోవాళ్ల కిచ్చాడు.

ఇంతలో వచ్చింది రిపబ్లిక్ దినం. ఎముకలు కొరికే చలి. అయినా జనం ఉత్సవాలు తిలకించ డానికి తయారయ్యారు.

ఆకుపచ్చ కోటాయన ఇచ్చిన పాసుతో రాజ్‌పథ్‌కు ఉత్తరంగా రాష్ట్రపతి ఆసనానికి ఎదురుగా కూచున్నాడు పీత. సైనిక విన్యాసాదులు తిలకించాడు. పలుగురికి వినపడేట్లు "ఆ! రాష్ట్రపతి మావూరి వారే !" నన్నాడు. ఓ డజను

ఒకరాత్రి పది గంటలప్పుడు పోలీసు స్టేషనుకు ఫోన్ వచ్చింది.

"సార్ ! నా సైకిల్ ఒకరు తీసుకుపోతున్నారు సార్"

"ఎవరతను? ఎందుకు తీసుకు పోతున్నారు"

"లైట్ లేకుండా చీకట్లో సైకిలు తొక్కుతుంటే పట్టు కెళ్ళాడు సార్. తలమీద ఎఱ్ఱని టోపీ వుంటుంది. ఎవరివని అడిగితే పోలీసునని చెప్పాడు సార్ !"

అంజనేయులు (రావినూతల)

ఫోటోలు తీశాడు. అరఫర్లాంగ దూరంలో లక్షమందిలో ఒకడుగా, కానిస్టేబుల్ చేతికర్ర నీడలో కూర్చుని ఉన్నాడు—రామ్మూర్తి.

రిపబ్లిక్‌దినసందర్భంలో ప్రదానంచేసే బిరుదులను అందుకోవడానికి అనేకులు వచ్చారు. వారిలో ఒకరు మదరాసు నుండి వచ్చిన నారాయణరావు గారు. ఆయన తన గాన మాధురితో తెనుగుదేశాన్ని పాతికేళ్లనుండి ఉర్రూతలూగించారు. ఆయన్ని దేశం ఈనాడు గుర్తించి సత్కరించింది. బిరుదు ప్రదానంచేసి రాష్ట్రపతి తనతో కరచాలనంచేసి మాటలాడిన క్షణం నారాయణరావుగారి జీవితంలో అతి గొప్పది. స్వర్గమే తన అరచేతికి వచ్చినట్టనిపించింది ఆ క్షణం ఆయనకు. సరిగ్గా ఆ క్షణాన్నే ఒక ఫోటో లాగేశాడు పీత !

మరునటిరోజు సాయంకాలం అష్టకష్టాలూ పడి, వాకబుచేసి కనుక్కుని, నారాయణరావుగారు బసచేసిన ఇంటిదగ్గర దిగుమతి అయ్యాడు పీత. బయట ఎవరో అడ్డుపెడితే వాళ్ళని తోసుకుని లోపలికి వెళ్ళిపోయి, మాట్లాడకుండా నారాయణరావుగారి చేతికి ఫోటో ఇచ్చాడు. రావుగారు ఉప్పొంగిపోయారు. ఆహెంగురో వారింకా ఉండగానే తాప్పున జేబులోంచి ఓ కాగితం తీసి— "మేష్టారూ! ఇది నా గుండెలనుండి వచ్చిన గీతం! వెయ్యాలి దీన్ని మీరు గానం! కావాలి నా జన్మ ధన్యం—" అని కూచున్నాడు.

నారాయణరావుగారి గొంతుకలో వెలక్కాయ పడింది. ఆయన, దానిని మింగి, ఈ గీతాన్ని కక్కిరి! ఆ తర్వాత చెవులు పిండి వారినుండి ఒక యోగ్యతాపత్రాన్ని పుచ్చుకున్నాడు పీత. మద్రాసు వస్తే తప్పక మీ దర్శనం చేసుకుంటాను—" అని అతడు బయలుదేరుతూండగా అతి త్వరలో ఏ ఖాట్మండుకో వెళ్ళి స్థిరపడితే క్షేమమని తోచింది నారాయణరావుగారికి.

పీత వెళ్ళిన అర ఘంట తర్వాత రామ్మూర్తి వచ్చాడు నారాయణరావుగారి వద్దకు.

"ఏంవోయ్ రామం! నీ కోసం గంటనుండీ ఎదురుచూస్తున్నా."

"ఇక్కడకనే బయలుదేరానండి. దారిలో ఇంకో పని తగిలింది. మా ఎదురింటి అబ్బాయిని ఆస్పత్రిలో చేర్పించి వచ్చింది. ఆస్పత్రినుండి బస్సు దొరక్క ఆలస్యమయింది."

"ఓహో ! ఇక్కడకూడా నువ్వు వేయిళ్ల పూజారివన్నమాట. చిన్నప్పుడు బాపట్లలో మీ నాన్నా ఇంతే! అడిగినా అడగక పోయినా అందరి అవసరాలకూ ఆదుకునేవారు....... ఆ చెట్టు కొమ్మరేగా—" అంటూ వాత్సల్యంతో చూచారు.

రామ్మూర్తి నవ్వాడు— "లెండి మేష్టారూ, టైమయింది. చాందినీచౌక్‌లో ఏవో కొనాలన్నారు కదూ—"

మేష్టారు లేచారు. దారిలో రామ్మూర్తికి, యోగ్యతాపత్రం పుచ్చుకున్న గేయకర్త కథ చెప్పారు. అతడు నవ్వి వూరుకున్నాడు.........

—పీత అంతకుముందు పెద్ద ఉద్యోగానికి అప్లికేషను పంపిన ఆఫీసుకు, నారాయణరావుగారూ రాష్ట్రపతీ ఉన్న ఫోటోను పంపిస్తూ, "ఇదిగో ఈ ఎడంవైపు ఉన్న ఆయన నాకిచ్చిన యోగ్యతాపత్రం" అంటూ ఉత్తరం పంపాడు. అంతటితో వూరుకోలేదు. అనేక గుమ్మాల దగ్గర పడిగాపులు గాచాడు. అమెరికా అధ్యక్షుడుగా కావడానికి నరిపడేంత కృషిచేశాడు. మరి—కృషితో నాస్తి దుర్భిక్షం కదా!

అంచేత ఆ ఉద్యోగం వచ్చింది పీతకు. నెలకు రెండునుండి ఎనిమిదివందలు రూపాయలకు పాకింది చీకటి పాకినట్లు. అరేళ్లయినా రామ్మూర్తి మూడు వందల ముప్పై దగ్గరే ఉన్నాడు. మరి అతడికి నిచ్చెనలు వేసుకోవడం— తెలియదు గనుక! జీవితాన్నిప్పుడే నేర్చుకుంటున్నవాడు కనుకు, అతడి జీతం రెండువందలు దాటక పోవడం సహజమే.....

నాలుగు రోజుల తర్వాత— ఒకరాత్రి త్రిపురసుందరమ్మ హెచ్చరించింది వాళ్ళాయన్ని— "ఏమండోయ్! మంచి ముహూర్తాలన్నీ దాటి పోతున్నాయి—"

"ఎక్కడికి?" అన్నారు ఏదో రిపోర్టు చదువుకుంటున్న ఆకుపచ్చ కోటాయన.



జరిగిన కథ

అదృష్టం వున్నా, ఆనందానికి నోచుకోని వృద్ధమూర్తి సుబ్బయ్య. బదిలీ అయిన వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్ రామారావుకు వాళ్ళింట్లో గది అద్దెకు దొరుకుతుంది. విపరీత పరిస్థితుల్లో తారసపడిన ప్రసాద్‌ను దుర్గయ్య ఆదరిస్తాడు. అనుకోకుండా అతనికి విమల, కమలలతో పరిచయ మౌతుంది. రామారావు గీసిన చిత్రాలను విమల మెచ్చుకొంటుంది. కమలను చూచిన ప్రసాద్ ఆమెమీదనే తన దృష్టిని లగ్నం చేస్తాడు. రామారావుకు హిందీ నేర్పటానికి సుబ్బయ్యగారు, విమలను నియోగిస్తారు. కమల, ప్రసాద్‌లు సన్నిహితు లవుతారు. కాని, ఆమాట విని, సుబ్బయ్యగారు మండిపడ్తారు—కమల మనస్సును మార్చటానికి ఆయన ప్రయత్నం ప్రారంభిస్తాడు. సుబ్బయ్య గారింటికి వెళ్లాలనుకొన్న ప్రసాద్‌కు రామారావు కనుపిస్తాడు.

12

రాత్రి పదిన్నర గంటలకు ప్రసాద్, మెల్లిగా స్టేషనునుంచి బయల్దేరాడు. అవి చీకటి రాత్రులు. రామనగరానికి ఎలక్ట్రిక్ దీపాలు వచ్చి రెండేళ్లే అయింది. స్టేషను వద్ద నుండి బయల్దేరిన రోడ్డు సుబ్బయ్యగారింటి వద్ద మలుపుతిరిగి, మరికొంచెం దూరం సాగి, మరొక మలుపు తిరిగి, సుమారు ఒక ఫర్లాంగు దూరం వెళ్ళాక ఆగిపోతుంది. ఆ రోడ్డుకి ఒకవైపే ఇళ్ళు ఉన్నాయి. రెండో వైపు అన్నీ పొలాలే. అసలు ఉన్న బజారు కొద్దిపాటిది అయినా, అది స్టేషనుకు రెండో వైపు ఉంది. అక్కడ టీ దుకాణాలు రాత్రి తెల్లవార్లూ తెరచి ఉంటాయి, మనుషులు తెల్లవార్లూ తిరుగుతూ ఉంటారు. సుబ్బయ్యగారిల్లు ఉన్నవైపు, బజారు గాని, దుకాణాలు గాని ఏవీ లేవు. అందువల్ల చీకటి పడ్డాక అటువైపు ఎవ్వరూ తిరగరు. రాత్రి ఎనిమిది గంటలకు నిశ్శబ్దం రాజ్యం చేస్తూంటుంది. సుబ్బయ్యగారింటికి వీధివైపు ఎలక్ట్రిక్ వీధి దీపం ఉంది గాని, ప్రక్కగానూ పెరటివైపూ అంతా చీకటిగా ఉంటుంది.

అప్పుడప్పుడు రాత్రిళ్ళు, దూరంగా ఉన్న గొల్లవాళ్ళ ఇళ్ళ దగ్గర్నుంచి, 'గొల్ల సుద్దులు' పాటలూ, వాటితో పాటు శబ్దం విన్పిస్తూంటుంది. ప్రసాద్ మెల్లిగా సుబ్బయ్యగారింటికి ప్రక్కగా, చీకటిగా ఉన్న చోటుకి జేరుకుని, మేడవైపు చూశాడు. కమల ఏదో చదువుకుంటోంది. ప్రసాద్ మనసులో కొంత సంతోషం కలిగింది. ఆమెను చూసి ఎన్నో యుగాలైనట్టుంది. ఆమె కోసం తను ఏ పనైనా చెయ్యగలననిపించింది.

అతను ఒకసారి ప్రహరీ గోడవైపు చూశాడు. సుబ్బయ్యగారు తనింటికి చుట్టూ, నల్గాలుగు అడుగుల ఎత్తున్న ప్రహరీ గోడ కట్టించాడు. బుచ్చి శాస్త్రి చెప్పిన విధానం అవలంభించాలంటే ప్రహరీ గోడ దూకి వెళ్ళాలి. అది చాలా ప్రమాద కరమైన పనిలా తోచింది ప్రసాద్‌కి.

బుచ్చిశాస్త్రిగారి లాంటి వాళ్ళకి, పీట వేసుకుని వంటింట్లో కూచొని, "అమ్మా దీపం వెలిగించండి", "ఒకసారి 'మమ' అనుకోండి", "పూజ ప్రారం

చండి," "మరో రూపాయి దక్షిణ చదివించండి", అని ఉత్తరువులు జారీ చెయ్యడమే గాని, గోడ దూకడాలూ, ఒంటరిగా ఉన్న అమ్మాయిలతో మాట్లాడడాలూ, మొదలైన విషయాలేం తెలుస్తాయి ! ఏదో పన్లు తొందరగా అయిపోతాయని ఆయన సలహా ఇచ్చాడు. పాపం ! నిజమే కాబోలు అని ప్రసాద్ ఒప్పేసుకున్నాడు.

ఇప్పుడు పధ్నాలుగు అడుగుల గట్టి రాతి గోడని దూకడం మాటలా ? సరే దూకేడే అనుకో. సరిగ్గా ఆ సమయంలో గోడకి అవతల వైపు సుబ్బయ్యగారుంటే ? మరి దాంతో, ప్రేమ కథ అడ్డం తిరుగుతుంది. అయినా ఇంట్లో వాళ్లంతా పడుకున్నారని గారంటీ ఏమిటి ? కమల ఇంకా పడుకో లేదు.

అప్పుడే పదకొండు గంటల బండి వచ్చింది. ఇంకా పదకొండయినా దాటలేదు. ఒకవేళ సుబ్బయ్యగారి భార్య మెలకువతోటి ఉంటే ?

మళ్లీ కమల జ్ఞాపక మొచ్చింది. కమల ! ఆ పేరులో ఎంత మాధుర్యం. హృదయం చెప్ప లేని ఆనందంతో గంతులేస్తుంది. ప్రేమకోసం కష్టాల్ని భరించిన వాళ్లెంతమంది లేరు ? బిల్వమంగళుడు ఎంత సాహసం చేశాడు, చింతామణి కోసం. ధనుర్దాసు? అసలు వాళ్లకిలాటి గోడలు ఒక లెక్కా ?

రైలు దిగిన ప్రయాణీకు డెవడో వస్తున్నట్లు దూరంగా రోడ్డు మీద కన్పించింది. ఇక ఆలస్యం చేస్తే ప్రయాణీకులెవరైనా ఇటు రావచ్చు. అందుకని ప్రసాద్ వెంటనే గోడ వద్దకు వెళ్లాడు. రెండు మూడుసార్లు ఎగిరి, జారి పడ్డాడు పట్టు దొరకక. కాని చివరకు అతి కష్టం మీద గోడ పైభాగాన్ని అందుకోగలిగాడు. ఎలాగైనా, ఆటలలో ఆరితేరిన ఘటం కాబట్టి, శరీరం కసరత్తు చేసి ఉన్నదవడం వల్లా, మెల్లిగా గోడ మీదకు చేరుకొగలిగాడు. గోడ మీద నుంచి క్రిందికి దూకడంలో కొద్దిగా చప్పుడైంది గాని ఇంట్లో ఎవరూ కదిలినట్లు లేదు. అక్కడక్కడ గదులలో చిన్న బల్బులు తప్ప, లైట్లు ఆర్పివేయబడి ఉన్నాయి. ఎక్కడో తలుపు కొట్టిన శబ్దమైంది.

ప్రసాద్ మెల్లిగా మేడమెట్ల వద్దకు జేరుకుని, జాగ్రత్తగా మెట్లెక్కడం ప్రారంభించాడు. మెట్లెక్కి కమల గది వద్దకు చేరుకునేసరికి ఆమె, అప్పుడే లేచి లైటార్పేసే ప్రయత్నంలో ఉంది. తలుపు దగ్గరికి వెళ్లి మెల్లిగా "కమలా !" అని పిల్చాడు. ఆమె ఆశ్చర్యంతో కళ్లు పెద్దవి చేసి, "మీరా ?" అంది.

ప్రేమికులు, కొంతకాలం వియోగం అనుభవించిన తరువాత కలుసుకున్నప్పుడు వారిలో అనేక రకాలయిన ఉద్రేకాలు కలుగుతాయి. తాము ఎవరి కోసం పరితపిస్తున్నామో వారిని చూడగలిగాము కదా అన్న అధిక సంతోషంతో బాటు, అనుమానం, భయం మొదలైనవి కూడా కలుగుతాయి. ఎవరైనా చూస్తారేమో ? ముఖ్యంగా తన తండ్రి చూస్తే భయంకర పరిణామాలు కలుగవచ్చునే భయంతో కమల గుండె కొట్టుకుంది. అయినా తన కోసం ఇంత ధైర్యం చేసి వచ్చిన యువకుణ్ణి మెచ్చుకోకుండా ఉండనూ లేక పోయింది.

"ఎలా వచ్చారండీ ? అమ్మయ్యో ! నాన్నగారు చూస్తే ?" అంటూ మెల్లిగా లోపలికి రావడానికి జంకుతున్న ప్రసాద్‌ని ఆమె లోపలికి రానిచ్చింది. ప్రసాద్ లోపలికి వస్తూ, "భయం లేదు. నీతో రెండే రెండు ముక్కలు మాట్లాడదామని వచ్చాను" అన్నాడు. కాని, విధి ఆ రెండు ముక్కల్నీ అతను మాట్లాడకుండా చేసింది.

క్రింది మెట్లవద్ద బూట్ల చప్పుడైంది. క్రింద నుంచి, "అలాగేనమ్మా" అన్న రవికుమార్ గొంతుక విన్పించింది. కమల ఒక్క అంగలో గది బయటకు వెళ్లి క్రింది మెట్లవద్ద నున్న రవి కుమార్‌ని చూసి, మళ్లీ గదిలోకి వచ్చింది, ప్రసాద్ వైపు చూసి, "అన్నయ్య" ! అంది ఖంగారుగా. ఇద్దరికీ ఏం చెయ్యడానికి తోచలేదు. అవతల బూట్ల చప్పుడు దగ్గరకాసాగింది. ఆ క్షణంలో కమల, గదికి రెండో వైపున ఉన్న ద్వారం తీసి, అటువైపున ఉన్న వరాండాలోకి ప్రసాద్‌ని పంపించచ్చు. కాని ఆ మాత్రం కాలం కూడా ఉండక పోవడం వల్లనో, సరిగ్గా ఆ సమయానికి ఆ వూహ తోచక పోవడం వలననో, రవికుమార్ ఆఖరి పై మెట్టు ఎక్కేసరికి ప్రసాద్ గబుక్కున మంచం క్రిందకి దూరాడు.

"ఇంకా నిద్రపోలేదా ? చిన్నా" అని అడిగాడు రవికుమార్, కమలని చూసి. అతను కమల ఈ పాటికి నిద్రించి ఉంటుందనుకొన్నాడు. "లేదన్నయ్యా. నువ్వు రేపొస్తానన్నావ్ ?" అంది కమల.

"వెళ్లిన పని అయిపోయింది. అందువల్ల తిరిగి వచ్చేశాను." అనేశాడు తేలికగా. తను తిరిగి రావడం వల్ల ప్రసాద్ వేసుకున్న పధకం ఎలా తల క్రిందులైందో అతనికి తెలియదు. ఆ గదిలోనే మంచం క్రింద విశ్రాంతి తీసుకుంటున్న ఒక వ్యక్తి దూషణాలతో అభిషేకం చేస్తున్నాడని తెలిసుంటే రవికుమార్ అంత తేలికగా ఆ మాట అనగలిగి ఉండేవాడుకాదు. పైగా తను ఏ నిముషంలో, ఎంత తొందరగా బయటికి వెళ్తాడా ? అని ఇద్దరు ప్రేమికులు ఎదురు చూస్తున్నట్లు, అతను అక్కడ ఉంటున్న ఒక్కొక్క క్షణం ఒక్కొక్క యుగంలా వారు భావిస్తున్నట్లూ కూడా వూహించగల శక్తి లేదు. అసలక్కడి నుంచి కదలాలని అభిప్రాయం లేనట్లు అతను బూట్సు విప్పుకోవడం మొదలెట్టాంటే కమలకు తోచింది.

"నే పడుకుంటా నన్నయ్యా. నిద్రొస్తోంది." అంది కమల అతన్ని సాగనంపే వుద్దేశంతో.

"నువ్వు క్రిందికి వెళ్లి అమ్మకు సాయంగా పడుకో. అక్కయ్య పడుకోడానికి వీల్లేదుట. అమ్మ నిన్ను పంపించమంది. నేను ఈ గదిలో పడుకుంటాను. అన్నాడు. కమల గుండెల్లో రాయి పడింది అటు మంచం క్రింద ప్రేమికుణ్ణి వదిలి వెళ్లడానికి ఆమెకు కాళ్లు రావటం లేదు. తనే మాత్రం పొరపాటుగా ప్రవర్తించినా రవి కుమార్‌కి అనుమానం కలుగడం తథ్యం. అసలటువంటి పరిస్థితులలో ఏం చెయ్యాలో కూడా కమలకు తోచలేదు. తల్లికి ఎవరో ఒకరు ఆడపిల్లలు సాయం పడుకోవాలి. ఆమె జబ్బు మనిషి కాబట్టి. విమల ఇలాంటి సమయంలోనే, లోపలికి రాకపోవడం, చాలా దురదృష్టం. ఇక ఇప్పుడు చెయ్య వలసిదల్లా, ఏదో ఒక వేషం కల్పించి రవి కుమార్‌ని ఒకసారి క్రిందికి రప్పిస్తే ప్రసాద్‌కి బయటకు వచ్చే అవకాశం దొరుకుతుంది. అందువల్ల ఆ ఉద్దేశంతోనే, కమల, "అలాగే" అని క్రిందికి వెళ్లిపోయింది. ఆమె క్రిందికి వెళ్లిపోవడంతోనే ప్రసాద్‌కి కళ్లు చీకట్లు క్రమ్మినట్లయింది.

రవి కుమార్, తను కమల గదిలో నిద్రిస్తానని చెప్పడంలో చాలా నిగూడార్థముంది. అసలతని వుద్దేశం వేరు. కొన్ని రోజులుగా, కమల గదిని పరిశోధించి ఆమెకీ, ఆ రౌడీ (ప్రసాద్) కి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు పట్టుకుందామని అతను ప్రయత్నిస్తున్నా, తగిన అవకాశం ఇంత వరకూ అతనికి చిక్కలేదు. ఆ ప్రయత్నానికి తగిన సమయం ఇప్పుడు దొరికింది. ఇప్పుడు తీరికగా గదంతా వెతకవచ్చు. ఆ ఉత్తరాల్ని నాశనం చేస్తేనే గాని అతనికి మనశ్శాంతి లేదు. అందుకని ముందు తన పరిశోధన ఆమె టేబిల్‌తో ఆరంభించాడు. తరువాత బీరువా వగైరాలను వెదక డానికి నిశ్చయించుకున్నాడు.

క్రిందికి వెళ్లిన కమలకు, తల్లి ప్రక్క మార్చడం, వేణ్ణీళ్లతో కాచడం, కాళ్లు పట్టడం వగైరాలు చేస్తూ ఒక అరగంటకు పైగా ఇతర పనేదీ చెయ్యడానికి వీలు లేకుండా గడిచింది.

గదిలో పడుకుంటానని చెల్లెలికి మాట ఇచ్చిన పెద్దమనిషి, దేనికోసమో వెదకడం ప్రారంభించి, అసలా ప్రయత్నమే మానేసినట్లు కన్పించాడు ప్రసాద్‌కి. అయినా అనేక సంవత్సరాలు పరీక్షల్ని ఎదుర్కొన్న వ్యక్తి కాబట్టి, చివరకి బి. ఏ. పరీక్షలో కూడా ఏ ప్రమాదమూ లేకుండా ఉత్తీర్ణుడయ్యాడు కాబట్టి, ప్రసాద్ అంతగా జంక లేదు.

పరీక్షా విధానంలో ఉండే విశిష్టతలలో ఒకటి— జీవితంలో తరుచూ ఊహించనిది తటస్థ పడుతూ వుంటుందని, తెలుసు కోవడం. పుస్తకాలు క్షుణ్ణంగా చదివామనుకొని పరీక్షకు కూచుంటారు విద్యార్థులు. కాని ఏం లాభం ? వీళ్లు ఫలానావి చదివారని ఆ పరీక్షకుడికి ఎలా తెలుస్తుందో ఏమో, టపీమని వీళ్లు చదవనివి ఇచ్చి వూరుకుంటాడు. అప్పుడు వాళ్ల మొహాలు చూసుకోవాలి. వెనకటికి ఒక మహారాజు, సరదాగా వేటకు వెళ్లి, అక్కడ మరింత సరదాగా ఒక ముని మెళ్లో చచ్చిన పాముని వేసి, నవ్వుకుంటూ ఇంటికి వచ్చాడట. ఇంటికి వచ్చాక తెలిసిన విషయమేమిటంటే, ఆ మునీశ్వరుడి కొడుకు ఆ రాజుకు దారుణమైన శాపం ఇచ్చాడని తత్ఫలితంగా వారం రోజులలో తక్షకుడనే పాముచే కరువబడి ఆ మహారాజు మరణిస్తాడనీ, ఇలాంటి దారుణమైన పరీక్షనెదుర్కోవడం వలననే ఆయనను పరీక్షన్మహారాజని అన్నారుట. అప్పటినుంచి జీవితంలో పరీక్షలు చాలా ముఖ్యమనీ, విద్యార్థులకు ఆరోగ్యకరమని ఈ విధానం ప్రవేశపెట్టబడింది.


ఇలాంటి పరిక్షా విధానాన్ని చిన్నప్పటి నుంచీ సంవత్సరానికి మూడేసిసార్లు ఎదుర్కొనే విద్యార్థులకు, జీవితంలో అనుకోని దేదైనా జరుగగానే ఖంగారు పడక పోవడం అలవాటయిపోతుంది. ప్రసాద్‌కి, అకస్మాత్తుగా రవికుమార్ వచ్చాడని బెంగ లేదు కాని, ఈ గదిలో అతను తనను చూస్తే, పాపం అమాయకురాలు కమలకు లేనిపోని కళంకం వస్తుందనే బాధపట్టుకుంది. ఈ రోజుల్లో ప్రేమికుల గురించి ఎన్నైనా చెప్పవచ్చును గాని, తాము ప్రేమించిన అమ్మాయిల మీద మాత్రం ఈగ


కొలనిప్పారనే విషయం ఒప్పుకు తీరాలి. అసలు కమల వచ్చే అపఖ్యాతి గురించే గనక ఆలోచించకపోతే, అమాంతంగా రవి కుమార్‌ని పచ్చడి చేసి మరీ బయటికి వెళ్ళి వుండేవాడు ప్రసాద్. కాని కాస్త ముందు వెనకలాలోచిస్తే, ఇది ఎంత ఘోర

మనసున మల్లెలు

మైన అపవాదుగా పరిణమించ గలదు!

అందుకని మంచం క్రింద శరీరాన్ని కుంచించుకుని క్రుంగిపోతున్నాడే గాని ఏం చెయ్యాలో అతనికి





తోచలేదు. అతనికి హఠాత్తుగా ఒక విషయం జ్ఞాపక మొచ్చింది. ప్రొద్దున్న రామారావుగారి మేడ మీద నుండి చూసి నప్పుడు, ఈ గదులకు అవతల అవతల వైపు ఒక వరండా వున్నట్లు కన్పించింది. ఆ వరండాలోకి వెళ్ళే ద్వారం కూడా, మంచం క్రిందనున్న అతనికి కన్పిస్తోంది. ఇప్పుడు కావలిసిందల్లా, ఎలాగో ఒకలాగ రవి కుమార్, రెండు నిముషాల సేపు గది బయటికి వెళ్తే చాలు. కాని ఎలాగ వెళ్తాడూ అన్నదే ప్రశ్న? దానికి అన్నింటికన్నా ఎక్కువ మార్కులున్నట్లూ అది బాగా రాస్తే, పాసవ్వొచ్చు అన్నట్లూ తెలుస్తోంది.

రవి కుమార్ టేబిలూ, బీరువా కూడా వెదికి వాటిలో కమల ఉత్తరాలేవీ లేవనే నిర్ణయానికి వచ్చాడు. ఇహ వెదక వలసింది పెట్టె, తక్కిన గదిలో మూల మూలలూను. పెట్టె, మంచానికి దగ్గరగా వుంది. అటు రాబోతున్న రవి కుమార్‌కి, మంచం క్రింద నుంచి ఏదో వస్తువ బయటికి వచ్చి, బీరువా వెనక్కి వెళ్ళిపోతున్నట్లు కన్పించింది. అది సన్నగా పల్చగా, పొడుగ్గా పాములా కన్పించింది. రవి కుమార్ ఎగిరి ఒక్క గంతేశాడు. "పాము రోయ్!" అని అరుస్తూ మరుక్షణంలో గది బయటకు పరిగెత్తాడు.

జరిగిన దేమిటంటే మంచం క్రింద నున్న ప్రసాద్‌కి, మెదడులో ఒక ఆలోచనపుటల వచ్చింది. అతను కాలేజీలో చదువుతున్నప్పుడు హాస్టల్లో ఇద్దరి కుర్రాళ్ళని ఇలాగే భయ పెట్టాడు. నల్లటి, పొడుగాటి, గుడ్డనొకదానిని తీసుకుని దానిని సన్నగా, పొడుగ్గా మడిచి, ఒక చివర ఒక రకమైన ముడి వేస్తే అటు వైపు పాము తలకాయలా వెడల్పుగా వుంటుంది. ఆ తల ముందు వచ్చి, (కాస్త చీకటిగా వున్న చోటులో) వెనకాల తక్కిన గుడ్డ గనక వస్తే అది పాములా కన్పిస్తుంది. అదృష్టవశాత్తు ఆ రోజు ప్రసాద్ జేబులో నల్లని గుడ్డ మీద తెల్లని చుక్కలున్న జేబురుమాలుంది. దానితో పాము ఆకారం తయారు చేసి, మెల్లగా మంచం క్రింద నుంచి బీరువా వైపు తొయ్యనారంభించాడు. రెండూ గోడకానుకుని వున్నాయి. ఈ వుపాయం పని చేస్తే పని చేస్తుంది. లేకపోతే లేదని తెగించాడు. రవి కుమార్ అది నిజంగా పామనుకున్నాడు.

వెంటనే ప్రసాద్, పైకి వచ్చి, గభాలున తలుపు తీసుకుని అవతల వరండాలోకి వెళ్ళి పోయాడు. వరండా చివరిదాకా వెళ్ళి అక్కడి నుండి మేడ క్రిందికి దిగడానికి ఏదైనా ఆధారముంటేమోనని చూడ సాగాడు.

బయటికి పరిగెత్తిన రవి కుమార్, నౌకరు పైడి తల్లిని తనతో మేడ మీదకి తీసుకొచ్చాడు. వాడికి పాముల్ని పట్టుకోవడం వచ్చు. వాడు గదంతా వెదికి, "పామూ లేదూ, ఏటీ లేదు బాబూ." అన్నాడు. అప్పుడు ఇంక తాను ఆ గదిలో పడుకోదల్చుకో లేదని, తను కూడా క్రిందికి వెళ్ళి పడుకుంటానని అన్నాడు రవి కుమార్. అలా అని వెళ్ళిపోబోతుండగా, ఆ గదికి వరండా వైపునున్న తలుపు తీసి వుండడం చూశాడు. "ఒరేయ్! పైడీ!" అని కేకేశాడు. వాడు "ఏటి బాబూ?" అనడగ్గా "ఆ తలుపెవరో తీశారురా. ఇంతసేపూ ఆ తలుపు వేసి వుంది. నేను నీ కోసం వస్తున్నప్పుడు కూడా వేసుంది. మనం ఇప్పుడు వచ్చే సరికి

తీసుంది" అన్నాడు. "అయితే ఎవడో వచ్చినాడు బాబూ." అన్నాడు పైడి.

ఇద్దరూ ఒకరి మొహాల వైపు ఒకరు చూసుకున్నారు. ఇద్దరి మనసులలోనూ ఒకే ఆలోచన స్ఫురించింది. ఇంతసేపూ ఆ గదిలో దొంగ వున్నాడన్న మాట! వాడిప్పుడు వరండాలోకి వెళ్ళిపోయాడు. వాణ్ణెలాగైనా పట్టుకోవాలనే నిర్ణయానికి వచ్చారిద్దరూనూ. వరండా నుండి క్రిందికి మెట్లు లేవు. ఒకవేళ దూకదల్చుకున్నా, బయటికి పారిపోవడానికి ఒక కొట్టు అడ్డం వుంది. దానిని దాటితే పెరటిల్లు వస్తుంది. ఆ ఇంట్లోంచి పెరట్లోకి వెళ్తేనే గాని, దొంగ పెరటి ద్వారా బయటికి పారిపోలేడు. కాబట్టి పెరట్లో కాస్తే దొంగ తప్పక దొరుకుతాడు.

"ఒరేయ్ నువ్వు పెరటి వైపు వెళ్ళరా పైడీ. అటువైపు దొంగ కనుక వస్తే పట్టుకో." అని పైడిని పెరట్లోకి పంపించి, ఒక కర్ర తీసుకుని తను మేడ మీద వరండాలోకి వెళ్ళాడు. అక్కడ ఎవరూ కన్పించలేదు. వరండా చివరి వరకూ వెళ్ళి క్రిందికి కొట్టు వైపు చూశాడు. ఏ అలికిడీ లేదు. రవి కుమార్ చాలా ధైర్యం గల యువకుడు. ఎవడో దొంగ తన ఇంట్లో దూరితే సహించే వ్యక్తి కాడు. పెరటి వైపు పైడితల్లి వున్నాడు. వీధి వైపు తండ్రి పడుకుని వున్నాడు. కాబట్టి దొంగకి పారిపోయే మార్గం లేదు. తను కొట్టు వైపు వెళ్తే దొంగ దొరికి తీరతాడు. అనుకొని గబగబా మేడ దిగ నారంభించాడు.

వరండాలోకి వచ్చిన ప్రసాద్, గదిలో రవి కుమార్, పైడి అనుకున్న మాటలు విన్నాడు. వినగానే అతనికి వాళ్ళిద్దరూ దొంగ కోసం వెదుకుతారని తోచింది. వరండా చివరికి వెళ్ళగానే క్రిందికి వెళ్ళడానికి, నీటి గొట్టం ఒకటి ఆధారంగా కన్పించింది. రవి కుమార్ వరండాలోకి వచ్చేటప్పటికి, ప్రసాద్ అప్పుడే ఆ నీటి గొట్టం సహాయంతో జారి క్రిందికి వెళ్ళిపోయాడు. వరండా చివరికి రవి కుమార్ వచ్చేసరికి, ప్రసాద్ కొట్టు లోపలికి వెళ్ళి అతనికి కన్పించకుండా దాక్కున్నాడు. కొట్టు లోపల చీకటిగా వుంది.

మరి కొద్ది నిముషాలు కొట్టు లోపల దాక్కో వచ్చుననీ, ఈ లోపల బయటికి వెళ్ళే అవకాశం గురించి ఆలోచించ వచ్చుననుకొని, ప్రసాద్, చీకట్లో పాత డబ్బాలూ, కర్రలూ, బొగ్గులూ బస్తాలూ తగుల్తుంటే తుడముకుంటూ ఒక మూలకి వెళ్ళాడు. వెంటనే ప్రసాద్‌కి ఆ చీకట్లో తళ తళమని మెరుస్తున్న బాకొకటి కన్పించింది., ఆ బాకును ఎవరో పట్టుకుని తన వైపు చూపిస్తున్నారు. మెల్లిగా "నోరెత్తావంటే జాగ్రత్త!" అన్న మాటలు విన్పించాయి.

ఆ మాటలు బొంగురు గొంతుకతో అన్నట్లున్నాయి. ఎవరో, ఆ చీకట్లో మంచి ఒడ్డూ పొడుగూ వున్న మనిషిలా కన్పించాడు. మొదట గాభరా పడ్డ ప్రసాద్‌కి, కొట్లో తనతో బాటు మరొక వ్యక్తి వున్నాడనీ, అతను ఆ ఇంటి వ్యక్తి కాడనీ, తనను గోల చెయ్యవద్దనీ, బెదిరిస్తున్నాడనీ తెలిసింది. ఆ వ్యక్తి కోరుతున్నదల్లా, నిశ్శబ్దం! అసలతను కోరక పోయినా, ప్రసాద్ నిశ్శబంగా అలాగా వుండ దల్చాడు. అందుకని 'అలాగే' నని తలవూపాడు. "ఏమన్నా దొరికిందా?" అని అని అడిగాడు ఆ పెద్ద మనిషి.

మామూలుగా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి, ముందు, అసలు ఆ ప్రశ్న అర్థమేమిటో బోధపరచుకోవటం కష్టం. కాని, ఆపత్సమయంలో మనిషి యొక్క మెదడు 'రేజర్ బ్లేడు'లా పని చేస్తుందంటారు. అందుకని తనతోబాటుగా కొట్టుని తాత్కాలిక నివాసం చేసుకున్న మిత్రుడు, ఈ ఇంట్లోని వస్తువుల్ని పట్టుకు పోయే ప్రయత్నంతో ఉన్నాడనీ, తను కూడా ఆ కోవలోకి చెందిన వాడినని అభిప్రాయాన్ని రవికుమార్, పైడితల్లులతో బాటు పంచుకుంటున్నాడనీ, అందుకని తనకే కేమైనా దొరికిందా? అని ప్రశ్నిస్తున్నాడనీ గ్రహించాడు, ప్రసాద్. తన మీద అటువంటి దోషారోపణ చేసినందుకు, వాడి పళ్ళు ఏ మాత్రం గట్టివో తెలుసుకుని ఉండేవాడు గాని మరొక సమయంలో, ప్రస్తుతం ఆ చర్య పనికిరాదనీ, కొంత రాజకీయ చతురత నుపయోగించి బయట పడే మార్గం చూడాలనీ నిశ్చయించి, "ఏమీలేదు" అన్నాడు. ఆ రెండో మనిషి, "హు!" అనుకుని

కొన్ని సంవత్సరాల క్రితం అయిక్యరాజ్యసమితిలో ప్రపంచ నాయకులందరూ సమావేశం అయ్యారు. అప్పుడు భారత దేశం వారందరికీ విందు భోజనం ఏర్పాటు చేసింది. అందులో శ్రీ కృశ్చేవ్‌కి జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా వడ్డించారు. పథ్యం మీద ఉన్నా శ్రీ కృశ్చేవ్ నెహ్రూ వడ్డించారు కదా అని 'కబాబ్' మొదలయినవి ఆరగించారుట...

"లాభం లేదు. బయటకు పారిపోదాం" అన్నాడు బొంగురు గొంతుకతో.

తన మనస్సులో ఉన్న భావాల్ని అంత చక్కగా చెప్పినందుకు ప్రసాద్‌కి చాలా ముచ్చటేసింది. కాని పెరట్లో పైడి, కాసి ఉన్నాడనీ, రవికుమార్ అప్రమత్తతతో తనను వెంటాడుతున్నాడనీ, జ్ఞాపకమొచ్చి "ఎలా?" అన్నాడు. "ఉష్" అని మెల్లిగా మాట్లాడమని సౌంజ్ఞ చేశాడు, ఆపద్బాంధవుడు. ఆ సమయంలో రవికుమార్ అటు వచ్చాడు. అక్కడ గోడవద్ద నున్న స్విచ్ కోసం తడుముతున్నాడు.

మరొక్క క్షణంలో తను ఇద్దరకూ కలుగబోతున్న ఆపద, ఆ కాంతాకనకాల చోరులకి అర్థమైంది. వెంటనే రవికుమార్ నెత్తిమీద దబ్బుమని ఒక దెబ్బ పడింది. గబగబ ఆ రెండో వ్యక్తి రవికుమార్‌ని కొట్లోకి లాగి, కాళ్ళూ చేతులూ కట్టేశాడు. నోట్లో గుడ్డ కుక్కేశాడు. అసలు దెబ్బ తగలగానే రవికుమార్ తెలివి తప్పిపోయి పడిపోయాడు. అందుకని తరువాత కార్యక్రమం సులభమైంది. ప్రసాద్‌కి ఈ హింసాత్మక చర్య అంత రుచించలేదు. కాని ప్రస్తుత పరిస్థితులలో అంతకన్నా చెయ్యగలిగిందేమిటో అతనికి బోధపడలేదు. సునాయాసంగా బైటికి వెళ్ళిపోవచ్చు ననుకున్న తను, చాలా క్లిష్ట పరిస్థితులలో ఇరుక్కున్నాడు. ఈ కొద్ది నిముషాలలోనూ, తనకు మంచి ధైర్యాన్నిచ్చిన బొంగురు గొంతుక సహాయకునితో చెడ్డ తెచ్చుకోవడం అంత వాంఛనీయంగా లేదు. కాని, ప్రేయసి అన్నకు అటువంటి మర్యాద జరుగుతూంటే చాల కష్టం అనిపించక పోలేదు.

రవికుమార్ తన మార్గాన్నింక నిరోధించ లేడని రూఢయ్యాక, ప్రసాద్, అతని స్నేహితుణ్ణి తరువాత కార్యక్రమం గురించి ప్రశ్నించాడు. ఆ విషయం అప్పుడే ఆలోచించిన వాడిలాగా అతను, "వీధి గదిలో నుండి వెళ్ళిపోదాం." అన్నాడు మెల్లిగా. పెరట్లో పైడి ఉండడమే కాక, అప్పుడే కొంచెం అలజడి ప్రారంభమై ఆడవాళ్ళ గొంతుక విన్పిస్తోంది. వీధివైపు వెళ్ళగలిగితే బాగానే ఉంటుంది. కాని అక్కడ విధిగా ఇంటి యజమాని ఉండి ఉంటాడని ప్రసాద్‌కి అనుమానం వేసింది. "మరి ఇంటాయన అక్కడ ఉంటే?" అని రహస్యంగా అడిగాడు. దానికి బొంగురు గొంతుక మిత్రుడు," ఫరవాలేదు. మత్తుమందు మహాత్యంలో నిద్రనుండి లేవలేడు." అని ప్రసాద్ చెయిపట్టుకుని గబగబ వీధి గదిలోకి తీసుకు వెళ్ళి తలుపుతీసి, బయటికి లాక్కుపోయాడు. అతను చెప్పినట్లుగానే, అక్కడే నిద్రిస్తున్న సుబ్బయ్యగారు గాఢనిద్రలో నుండి లేవనే లేదు. బయటికి వచ్చాక ఇద్దరూ చెరో దారినా పరిగెత్తారు.

13

రామారావుగారు బెడ్డింగు సర్దుకుంటున్నారు. పొద్దున్న సవారు పది గంటలకు అతని సుసేమీ బాగులేదు. అసలు రామనగరానికి వచ్చిన దగ్గర నుండి అతనికి మనశ్శాంతి లేకుండా ఉంది. విమలను చూసిన దగ్గర్నుండీ, అంతవరకూ స్థిమితంగా ఉన్న అతని హృదయం, హఠాత్తుగా పరిగెడ్తుండడం ప్రారంభించింది. ఆమెకు చదువు చెప్పడం, ఆమె వద్ద హిందీ నేర్చుకొనడం మొదలెట్టాక మనస్సు బొత్తిగా అయోమయ స్థితిలో పడిపోయింది. ఆఫీసు విషయాల్లో శ్రద్ధ బాగా తగ్గిపోయింది. ఎంతసేపూ విమల దర్శన మెప్పుడవుతుందా? అని ఎదురు చూడడంతో కాలం గడిచిపోతోంది. ఇలా ఎంత కాలం తనీ బాధ భరించడం? అతనికి బెడ్డింగు సర్దుకోవడం కూడా విసుగనిపించింది.

కాస్సేపు సర్దడం ఆపి మంచం మీద కూర్చొని ఆలోచించసాగాడు. తను ఇంతగా ప్రేమిస్తున్న విమలను వదిలి వెళ్ళడం సాధ్యమవుతుందా? అనక పోయినా వెళ్ళక తప్పదు. విమల తన హృదయాన్ని ఎప్పటికీ విప్పి చెప్పక పోతే తను ఎంత కాలం ఈ బాధ భరిస్తాడు? తను ఆమెను ప్రేమిస్తున్నానన్న విషయం ఆమె ఏ నాడో గ్రహించి ఉంటుంది. అయినా, తన మనసు బయట పెట్టక పోవడంలో ఆమె ఉద్దేశం ఏమిటి? ఆమె ఒక్కసారి, "మీరంటే నాకు ఎంతో ఇష్టమండీ." అని అని ఉంటే తనకే కష్టమే లేకపోను. ఇప్పుడు, ఆమెకు తన మీద ప్రేమ లేదనుకోవలసిందేగా! ఇవాళ అలాంటప్పుడు ఇక్కడ ఉన్నను చూస్తూ మనసుతో

మగ్గిపోవడం కన్నా, ఒకసారి దేశమంతా తిరిగి వస్తే కొంత మనశ్శాంతి కలుగుతుంది కదా. అందుకని ఆఫీసుకు రెండు నెలలు సెలవు పెట్టి, కాశీ, రామేశ్వరం మొదలైన పుణ్యక్షేత్రాలూ, ఢిల్లీ ఆగ్రా మొదలైన చరిత్రాత్మక పట్టణాలు చూసి వద్దామని నిర్ణయించాడు. ప్రేమ అనేది ఎంత మధురమో, అంత బాధాకరము కూడా నని అతనికి తెలిసింది.

మళ్లీ బెడ్డింగు సర్దడం ప్రారంభించాడు అతన్ని చూసిన వారెవరైనా, హృదయంలో హాలాహలాన్ని భరిస్తూ, వదనంలో దరహాసాన్ని ప్రకటిస్తున్నాడని గ్రహిస్తారు. బెడ్డింగు సర్దుతూ టేబులు సొరుగులోంచి ఒక బొమ్మ తీశారు. అది చేతిలో పట్టుకుని, దానివైపు చూస్తూ అది బెడ్డింగులో పెట్టాలా ? వద్దా? అని ఆలోచించ సాగాడు. అది అతను గీసిన, విమల బొమ్మ దాన్ని చూస్తూ ఆయన నిట్టూర్చాడు.

"నేను లోపలికి రావచ్చునా ?" అన్న మాటలు వెనుక నుండి విని ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు. ద్వారం వద్ద నిల్చున్న ప్రసాద్‌ను చూసి, "ఆ !" అని "రండి." అని ఆహ్వానించాడు ప్రసాద్ లోపలికి వస్తూనే రామారావు చేతిలోని బొమ్మ చూసి, "ఏదీ ఆ బొమ్మ ఇలా ఇవ్వండి." అని అడిగాడు. రామారావుగారతని చేతికి బొమ్మ ఇచ్చేసాడు.

ఈ అందమైన యువకుణ్ణి చూసినప్పటి నుంచీ రామారావు కతని యందెంతో సదభిప్రాయం ఏర్పడి, ఇద్దరి మధ్యా స్నేహం వృద్ధయింది. ఇంత వరకూ తన ప్రేమ గాధను ఆయన ఎవరితోనూ చెప్పలేదు. ఇప్పుడు విమల బొమ్మను, ప్రసాద్ చూడడంతోనే, అనేక ప్రశ్నలు రావచ్చని అతనికి తోచి, ఏమైనాతను తన విచారం ప్రసాద్‌తో పంచుకుంటే, అందులో నష్టమేమీ లేదనిపించింది. ప్రసాద్ బొమ్మను పరీక్షించాడు.

"మీరీమెను ప్రేమిస్తున్నారని నేనెప్పుడో గ్రహించాను. ఈపాటికి బహుశా అంతా నిశ్చయమై పోయుంటుందనుకుంటున్నాను. నిజమేనా ?"

రామారావుకి ప్రసాద్ మాటలు ఆశ్చర్యం కలిగించాయి. తన మనస్సులోని విషయాన్ని అతను అప్పుడే గ్రహించేసాడు, ఇంక ఇతని వద్ద తక్కిన విషయాలు దాచటం వల్ల ఎక్కువ ప్రయోజనం కన్పించలేదు.

"ఏదీ నిశ్చయం కాలేదు. అసలు ఆమె నన్ను ప్రేమించనే లేదు." అన్నారు విచారంగా. ప్రసాద్‌కు జాలేసింది.

"మీ ప్రేమను ఆమె నిరాకరించిందా ?" అని అడిగాడు, ఆశ్చర్యంగా.

"ఆమె నిరాకరించలేదు" అన్నారు రామారావు.

"మరి ఆమె మీ ప్రేమ నంగీకరించలేదన్నట్లున్నారు. మీరామెతో మీ ప్రేమ తెలియ బరుస్తూ మాట్లాడినప్పుడు, ఆమె నిరాకరించిందనే కదా మీ ఉద్దేశం."

"అది కాదు. నేనలామెకు నేను నా ప్రేమను తెలియబరుస్తూ మాట్లాడలేదు."

"మరైతే ఆమె మిమ్మల్ని ప్రేమించ లేదని మీకెలా తెలుసు ?"

"ఆమె తను ప్రేమిస్తున్నట్లు నాతో ఒక్క మాట కూడా అనలేదు."

మనసున మల్లెలు

"మీరామెతో మీ ప్రేమ గురించి చెప్పారా ?"

"చెప్పలేదు." అని, రామారావు ఆలోచిస్తూ "చెప్పాలంటారా ?" అన్నారు.

ప్రసాద్ నవ్వాడు. "మీరామెతో మీ ప్రేమ గురించి ఏమీ చెప్పకుండానే, ఆమె మీతో ఆ విషయం ఎల్లామాట్లాడు తుంది ?" అన్నాడు.

"ఆవిడ మనసు తెలుసుకోకుండానేనెలా చెప్పడం ?"

"బలేవారే. అయితే ఆమె తన హృదయం, మీరు కోరకుండా, విప్పిచెప్తుందనుకుంటున్నారా ? అసలామె కూడా, మీ గురించి, ఇలాగే ఆలోచిస్తోందేమో ?"

రామారావుకి బుర్రలో అనేక ఆలోచనలు పరిగెత్తాయి. ప్రసాద్ చెప్పింది నిజమేననిపించింది. తను అనవసరంగా బాధపడుతున్నాడు. అసలు తన ప్రేమను వ్యక్తపరచందే, ఆమె ఎలా చెప్తుంది? ఆ సంగతి తనకెప్పుడూ తట్టలేదు. ప్రసాద్ చెప్పగానే అతని హృదయం చాలా వరకూ తేలికిచ్చింది. ఇప్పుడు తను ఆమెకి చెప్పితీరాలి. చెప్పాక ఆమె ఏమంటుందో తెలుసుకోవాలి.

"మీరు చెప్పింది నిజమే. నేనామెతో నా ప్రేమ గురించి ఎంత మాత్రమూ చెప్పలేదు. చెప్తే ఆమె నా గురించి చెడ్డగా అనుకుంటుందేమో అనే భయంతో చెప్పలేదు. ఆమె చెప్తుందేమోనని ఎదురు చూశాను."

"స్త్రీ మనస్తత్వం మనం గ్రహించాలిగాని, ఆమె తనంతట తానుగా చెప్పదు. పురుషుడు తన ప్రేమతో ఆమెను తన దానిగా చేసుకోడానికి, ఎన్నో సార్లు ఆమెకు తన ప్రేమను వ్యక్తం చెయ్యాలి. మొదట్లో నిరాకరించినా, తరువాత ఆమే క్రమంగా పురుషుని మీద జాలికొద్దీ అతని ప్రేమ నంగీకరిస్తుంది."

"నాకిదంతా తెలియదు సుమండీ అయితే ఇప్పుడేం చెయ్యాలంటారు ?"

"ముందు మీ ప్రేమను ఆమెకు తెలియ జెయ్యండి"

ఈ సలహాకి రామారావు చాలా సంతోషించాడు గాని, వెంటనే పెద్ద సందేహం ఒకటి వచ్చింది. "ఎలా, తెలియ చెయ్యడం ?" అన్నారు.

"ఏముందీ, మీరామె వద్ద హిందీ చదువు కుంటున్నారు కదా. ఆ సమయంలో, చుట్టు ప్రక్కల ఎవరూ లేకుండా చూసి, చెప్పెయ్యండి. ఆమె విని నూరుకుంటే ఆమె కిష్టమన్నట్లే. వినగానే కోపాన్ని ప్రకటించినట్లైతే ఇష్టం లేనట్లూ, ఆమె ఇష్టాన్ని ప్రకటిస్తే, వరుసగా రెండు మూడు రోజులు మీ ప్రేమ గురించి మాట్లాడి, తరువాత వివాహం చేసుకుందామని చెప్పండి."

"ఇష్టం లేకపోతే ?" అన్నాడు రామారావు విచారంగా. ప్రసాద్ చిన్న చిరునవ్వు నవ్వాడు. "మిమ్మల్ని చూసి ఎవరిష్టపడరండి ? మీకా సందేహం అక్కర్లేదు. అయినా ఆ విషయం నేను గ్యారంటీ ఇవ్వగలను. ఆమె ఇష్టపడి తీరుతుంది" అని ప్రసాద్ చెప్తూంటే రామారావు సందేహాలన్నీ తీరిపోయి, మొహంలో కూడా చిరునవ్వుదయించింది. ప్రసాదంటే అతనికి గురి ఏర్పడింది.

"మీ మాటలు వింటూంటే, నాకు చాలా ధైర్యం వస్తున్న మాట నిజమే కాని, నేరుగా నోటితో చెప్పడం అంటే మహా చికాకుగా ఉంటుందండీ."

"పోనీ, కాగితం మీద రాయండి." అన్నాడు ప్రసాద్ తేలికగా.

"ఆ !" అన్నాడు రామారావు సంతోషంగా. "నిజంగా అలాగే చేస్తాను. అయితే కాగితం మీద రాస్తే ఫరవాలేదంటారు ?"

"దానినే ప్రేమలేఖ అంటారండీ. అసలు అది ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తుంది."

వెంటనే రామారావు కాగితం పెన్నూ తీసుకు వచ్చాడు. "చెప్పండి, ఏం రాయాలో !" అన్నాడు ప్రసాద్‌ను చూచి. "నన్ను చెప్పమంటారా ?" అని ఆశ్చర్యంగా అడిగాడు. రామారావు అసలు తన బుర్ర పని చెయ్యడం లేదనీ, తనింత వరకూ, విమల తనను ప్రేమించటం లేదనే బాధతో కృంగి కృశించి పోయి, చివరకు మనశ్శాంతి కోసం దేశాలు తిరిగి వద్దామని బయల్దేరుతున్నాననీ, అంతలో ప్రసాద్ వచ్చి అసలు లోపం తనలోనే ఉందని తెలియజేశాక ఒక్కసారి ఈ బాధంతా ఉత్సాహంగా మారిపోయిందనీ, ఈ ఆవేశంలో ఏం రాయాలో ? ఎలా రాయాలో ? తనకు తెలియటం లేదనీ, కాస్త ప్రసాద్ సాయం చెయ్యాలనీ అన్నాడు.

"అయితే కానియ్యండి. ముందర, ప్రియమైన కమలకూ, అని రాయండి."

రామారావుగారు రాస్తూ, "ప్రియమైన క— కమల కాదండీ, విమల."

"ఓ, సారీ! విమల కదూ? అవునవును. ప్రియమైన విమలకూ"


"అసలింతసేపటి నుంచీ అడుగుదామనుకుంటున్నాను, మీరు కమల్ని ప్రేమించారు కదూ ?" అని అడిగాడు రామారావు.

"అవునండీ" అన్నాడు దిగులుగా ప్రసాద్. రామారావు అడుగగానే తను కమల్ని మొదట చూచిన దగ్గర్నుండీ, ఇప్పటి వరకూ జరిగినదంతా ఆయనకు చెప్పేసాడు. ఆయన చాలా సానుభూతి చూపించారు. తను కూడా వీలైనంత సాయం చేస్తానని చెప్పారు. ప్రేమికుల్నిద్దర్నీ కలుపడానికి.

మరొక అరగంట కష్టపడి ప్రసాద్ సహాయంతో రామారావు ఒక ఘాటైన ప్రేమ లేఖ తయారు చేశాడు. తరువాత కాఫీ త్రాగి వద్దాం పదమన్నాడు. కాని ప్రసాద్, కాఫీ త్రాగడానికి అతన్ని ఒక్కడ్నే వెళ్లమనీ, తనకు ఆ గదిలో కిటికీ వద్ద పనుందని చెప్పాడు. జేబులోంచి ఒక కాగితం తీసి "చూశారూ, ఇది నేను కమలకు అంద జెయ్యదల్చుకున్నాను. ఆమె ఆ మేడ మీద వరండాలోకి రాగానే విసురుతాను. రెండు రోజుల క్రిందట ఆమెను కలుసుకోడానికి ప్రయత్నించాను గాని, వీలుకాలేదు" అన్నాడు. రామారావు సరేనని బయటకు వెళ్లిపోయాడు. ప్రసాద్ కిటికీ వద్ద నుల్చుని కమల కోసం ఎదురు చూడసాగాడు. అతను ఆశించినట్లుగానే మరొక అయిదు నిముషాలలో కమల, ఆ వరండా మీదకు వచ్చింది. ఆమెను చూడగానే, ప్రసాద్ ఉత్సాహంతో తన ఉత్తరానికి ఒక రాయి కట్టి సరిగ్గా ఆమె కాళ్ల వద్ద పడేట్లు విసిరాడు.

తరువాత జరిగిన విషయం ప్రసాద్‌ని ఒక చిన్న షాక్ తినిపించింది.

(సశేషం)



సుఖ స్వప్నములు వుడ్‌వార్డ్స్ కు ధన్యవాదాలు!

కుట్టునొప్పి, పుల్లదనం, కడుపు ఉబ్బరం, పళ్లుచేయునపుడు కలిగే జబ్బులకు, వాడేది వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్

తెలివైన తల్లులు 100 ఏళ్ల నుంచి వాడుచున్నారు.



Alyars ATC-508 TEL

"ఎన్నాళ్ళని అలా ఉండటం. మేమూ పెళ్ళి ప్రయత్నాలు చేశాం. ఇంకేముంది, వెంటనే మూర్ఛలు మొదలెట్టాయి. ఇక పెళ్ళి ఆశ వదులుకున్నాం. ఈ జబ్బు ఏ మందులకు నయంకాలా. ఆఖరుకు తనే చెప్పింది. 'నా కిక పెళ్ళి వద్దు. చదువుకుంటాను' అని. ఏలాగోలా తను మనుషుల్లో పడటమే ముఖ్యం అనిపించి ఆగిపోయిన చదువు మళ్ళీ మొదలు పెట్టించాం. అప్పటి నుండి రోజులు మామూలుగానే గడిచిపోతున్నాయి. ఇప్పటికి నాలుగేళ్ళ సంగతి ఇది. మే మున్నంత వరకు సరే. తరువాత తన గతేమిటా అని బాధగా వుంది మాకు. అబ్బాయికి చెల్లెలంటే ప్రాణం. కాని ఎల్లకాలమూ, అంటే పరిస్థితులు ఎటు పోయి ఎటు వస్తాయో అన్నదే బాధగా ఉంది" అంటూ నిట్టూర్చా రామె. నాకు ఏదో కథ వింటున్నట్టుంది. కాని ఆ కథలో నాయకి జానకి అని గుర్తుకు రాగానే కన్నీళ్ళాగలేదు.

పెద్దవారు తమ సరదాలు, సంతోషాలకోసం చిన్నప్పటినుండి పసివాళ్ళను పరిహాసాలతో ఏడిపించి ఆనందిస్తూంటారు. కాని ఆ పసిహృదయాలు ఎలా పెనవేసుకుపోతాయో, వాళ్ళ మనసులో ఎన్ని భావాలు చెలరేగుతాయో ఎవరికి తెలుసు ? "అదిగోనే నీ భర్త వచ్చాడు." అనగానే సిగ్గుతో పారిపోయే పిల్లని చూసి నవ్వేయటంతో తీరిపోతుంది వారి సరదా. కాని, జానకిది ఎంత లోతు మనసు. మనసుకు తగిలిన గాయం మానటానికి కాలమే సంజీవిని అంటారు. కాని అదే జానకి మనసులో ఎంతగా చోటు చేసుకుంటే ఇలా నిలిచిపో గలుగుతుంది ?

తరువాత ఆర్నెల్లకుపైగా అక్కడున్నారు వాళ్ళు. వెళ్ళిపోయేందుకు మూడు రోజులు ముందు జానకి మా యింట్లోకి వచ్చింది. ఆరోజు తరువాత ఇప్పుడే మళ్ళీ ఇంట్లోకి అడుగుపెట్టడం ఆపిల్ల. నా కెందుకో భయం వేసింది. ఆ పిల్ల మనసు నొప్పించకుండా ఉండాలని ఎంతో జాగ్రత్తగానే ఉన్నాను. కాని జానకే అడిగింది.

"అమ్మ మీతో అంతా చెప్పింది కదూ ?"

"ఆఁ"

"కాని పిన్నీ! వాళ్ళ కింకో సంగతి తెలియదు. మాకు పెళ్ళయిపోయింది ఇదిగో" అంటూ తన మెళ్ళోని లాకెట్ తీసి చూపించింది. అందులో నవ్వుతూన్న ఒక కుర్రాడి ఫోటో ఉంది.

"మా పెదనాన్న కూతురి పెళ్ళిలో మాంగల్యధారణ అవుతూండగా అనంతం బావ దీన్ని నా మెడలో వేసి "ఇదే మన పెళ్ళి" అని నవ్వాడు. పెద్దవాళ్ళ ఎదుట పెళ్ళి కానంతమాత్రాన ఇది పెళ్ళి కాకపోతుందా ? నే నిప్పుడు విధవను కానా ? నాకు మళ్ళీ పెళ్ళి చెయ్యాలని వీళ్ళ ఆరాటం...."

నేను ఏదో చెప్పాలని నోరు తెరిచాను.

"మీరు చెప్పేది నాకు తెలుసు. ఇప్పుడు ఎంతో మంది బాల విధవలు పెళ్ళి చేసుకుంటున్నారు నిజమే. వాళ్ళ కిష్టమైతే చేసుకుంటారా. కాని నేనెప్పుడూ అలా ఆలోచించలేదు. నా తత్వానికి సరిపడదు." అంది.

"అలాగే అనుకో. కాని అమ్మాయ్ మీ అమ్మా నాన్న ఉన్నంతవరకూ ఫరవాలేదు. తరువాత ఎలాగన్నదే వాళ్ళ బాధ" అన్నా.

పౌత్ హౌస్

14 వ పేజీ తరువాయి

"పెళ్ళి కాకపోతే ఎలాగన్నది వాళ్ళ బాధయితే పెళ్ళయితే ఎలా గన్నది నా బాధ. ఆమాట తల్చుకుంటూనే తెలివితప్పి పడిపోయే నేను, జీవితాంతం ఇంకోమనిషిని భరించగలనా ? నాతోబాటు ఇంకొక జీవితాన్ని కూడా శూన్యంలోకి లాగటమే అవుతుంది. కాదంటారా ?"

ఆ మాటకేం బదులు చెప్పాలో తెలియలేదు. మౌనంగా ఉండిపోయాను.

వాళ్ళు వెళ్ళిపోయిన రెండవరోజు దిగారు శంకర్రావుగారు. భార్య సుశీలమ్మగారికి ముప్పైఆరు, ముప్పైఎనిమిదే ళ్ళుంటాయి. కాని ఇంకా చిన్నగా కనిపించేవారు. వారికి పదేళ్ళ కుర్రాడు రఘు, ఎనిమిదేళ్ళ పిల్ల సుగుణ.

చిన్నపిల్లలతో ఇదో కొత్తరకమైన మార్పు. పిల్లలు అల్లరిచేస్తూ ఆడుకుంటూ కాంపౌండంతా తెగ తిరిగేవారు. సుగుణ చిన్న బిందె తీసుకుని నాతోబాటు మొక్కలకు నీళ్ళు పోసేది. మహా చురుకైన పిల్లలు. చదువులోనూ అంతే. మంచి మార్కులు తెచ్చుకునేవారు.

అస్తమానం "మామ్మ, మామ్మ' అంటూ ఇంట్లోకి పరుగెత్తుకుని వచ్చేవారు. సుశీలమ్మగారు మధ్యాహ్నం పనంతా అయ్యాక ఎప్పుడయినా వచ్చేవారు. నేను వెళ్ళే అవసరమే ఉండేదికాదు.

ఒకరోజు రఘూ, సుగుణా "మామ్మా మా ఇంటికి రావాలి" అంటూ చెరో చెయ్యి పట్టుకుని లాక్కుపోయారు. అలా వాళ్ళు అల్లరి చేస్తూంటే మా పెద్దబ్బాయి పిల్లలు గుర్తుకొచ్చారు.


సుశీలమ్మగారితో మాట్లాడుతూంటే అక్కడి టేబుల్‌మీది దంపతుల ఫోటో నన్నాకర్షించింది. ఎవరిదని అడిగాను. "మా అమ్మాయీ, అల్లుడూ. పెళ్ళయి రెండేళ్ళయింది. ఇపుడు అయిదవ నెల. పురిటికి తీసుకురావాలి" అన్నారు సుశీలమ్మగారు. ఫోటో చేతికి తీసుకుని చూశాను. అమాయికంగా వికసించిన గులాబి పువ్వులా ఉంది. ఇంట్లో చిన్నపిల్లల కేరింతాలు విని ఎన్నాళ్ళయిందో, వాళ్ళమ్మాయి పురిటికి వస్తుందని విని ఆనందమయింది.

ఏడో నెల్లో గాబోలు శంకర్రావుగారు వెళ్ళి కూతుర్ని తీసుకొచ్చారు. వాళ్ళు బట్కా దిగుతూంటే నేను తలుపు దగ్గర నిల్చున్నా. నా కిప్పటికీ బాగా జ్ఞాపకం. సన్నగా కళ్ళల్లో జీవమే లేనట్టుగా ఉన్న ఆ అమ్మాయి తండ్రితోబాటు లోపలికి వచ్చింది. ఫోటోకి, ఈ పిల్లకి ఏమాత్రం పోలికల్లేవు. ఎముకలు పొడుచుకొచ్చినట్టున్నాయి. కడుపుతో ఉన్నా ఏమాత్రం నిండుదనం లేదు.

సుశీలమ్మగారు కూతుర్ని డాక్టర్‌కి చూపించారు. నీరసమని చెప్పి తగ్గటానికేవో టానిక్కులు రాసిచ్చారు. కాని, వచ్చినప్పుడెలా ఉందో అల్లాగే ఉంది ఆ అమ్మాయి, ఇందిర. ఆమె నవ్వగా చూడలేదెప్పుడూ నేను.

ఒకరోజు మధ్యాహ్నం ఇందిర భోంచేసి పడుకున్నాక సుశీలమ్మగారు మా ఇంటికి వచ్చారు.

"పిల్ల కేదో మనసులో బాధ ఉన్నట్టుంది. ఈ సమయంలో అలాంటివి ఉండటం మంచిది కాదు." అన్నాను మాటవరుసగా.



"దాని మనో రోగం తగ్గేదికాదు, ఈసారి ఈ గండం గడిచివెలా బయటపడుతుందా అని బెంగగా ఉందండి నాకు" అన్నారావె.

ఈ పిల్ల జీవితంలో ఏం రాశావురా దేవుడా అను కున్నా మనసులోనే. ఆమె చెప్పినదాని సారాంశ మిది.

ఇందిర వాళ్లకు మొదటిపిల్ల. ఎంతో గారా బంగా పెంచారు. ఎస్సెల్సీదాకా చదువుకుంది. అమాయకమైన పిల్ల. ఏమాత్రం గడుసుదనం లేదు. పుస్తకాలు చదువుకుంటూ ఊహా లోకంలో విహరించే మనస్తత్వం.

తల్లి దండ్రి మంచి సంబంధమే చూశారు ఇందిరకు. కుర్రవాడు బి. ఏ. పాసయ్యాడు. పల్లెలో కావలసినంత భూమీ, లంకంత ఇల్లూ. ఒక్క పల్లెటూరన్న మాట తప్ప మరింకేం లోటూ లేదు. చదువుకున్నవాడు కదా, ఎక్కడైనా ఉద్యోగం చూసుకోకపోతాడా అన్న ఆశతో కుర్రాడి రూపమూ చదువూ చూసి పెళ్లి చేశారు. కాని

ఔట్ హౌస్

అతను ఉద్యోగం చేయదల్చుకోలేదు. పల్లెటూ ళ్లోనే స్థిరపడ్డాడు.

ఆ ఇంట్లో అడుగు పెట్టగానే ఆ వాతావరణం ఇందిరను ఉక్కిరిబిక్కిరి చేసింది. అత్తవారింట్లో అందరూ అతి మొరటు మనుష్యులు. ఏమాత్రం నాజూకు లేదు. ఇంట్లో చచ్చే చాకిరీ పైగా అత్తగారి తీక్ష్ణమైన వాగ్బాణాలు, చేతగాకపోయినా పను లన్ని నేర్చుకుని సర్దుకుని పోగలిగింది ఇందిర. కాని మనసుకు తగిలే గాయాలకు తట్టుకోలేక పోయింది. కారణం భర్త మనస్తత్వం. చదువు కున్నాడన్న మాటేగాని సంస్కారం సున్న. పైగా పూలరంగడు. ఇక ఇందిర కక్కడ చోటెక్కడిది? ఆ వేడికి తట్టుకోలేక మలమలా మాడి పోయింది.

తల్లి కాబోతున్నానన్న సంతోషం ఒక్కటే ఆమెకు కనిపిస్తున్న కాంతిరేఖ. కానీ తనున్న పరి స్థితుల్లో బిడ్డను కళ్లారా చూడగలనా అన్నదే బెంగ. ఇక్కడికొచ్చేముందు రాత్రి ఇక ఆపుకోలేక ఆ మాటే భర్తతో అంటే.

"ఛస్తే పీడా వదులుతుంది. తేభ్యం మొహమూ, నువ్వూనూ. కాస్త ఆరోగ్యం ఉన్నదాన్ని కట్టుకు సుఖపడతాను." అన్నాట్ట. అంతకన్నా మంచి మాటలు అతన్నుండి ఆశించకపోయినా అసలే జీవి తంమీద ఆశ కరువైన ఆ పిల్లను ఆమాటలు మరింత క్రుంగదీశాయి.

"నువ్వూరికే బెంగపెటుకోకమ్మా. ఇల్లా బ్రతి కడంకన్నా చావడం నయం." అంటుంది ఏంచేయ మంటారు. చెప్పండి" అని కన్నీరు కార్చారు.

ఎంత శ్రమకయినా ఓర్చుకోగలదు స్త్రీ. కాని భర్త హృదయంలో విశ్రమించే ఆ అవకాశంలేని స్త్రీకి చోటెక్కడుంటుంది? ఏమని ఓదార్చాలో తెలియలేదు నాకు.

తరువాత వారం రోజులకు గాబోలు సుగుణ పరిగెత్తుకుంటూ వచ్చి :

"అక్కయ్య గది తలుపులు తియ్యడం లేదు. అమ్మ నిన్ను పిలుస్తోంది రామామ్మా" అంది ఆత్రు తతో వెళ్లాను. గదికి కిటికీలన్నీ మూసి ఉన్నాయి. తలుపులు లోపల గడియ వేసి ఉన్నాయి. ఆఖరికి తలుపులు బద్దలు కొట్టాల్సి వచ్చింది. ఇందిర తెలివి లేని పరిస్థితుల్లో మంచంమీద పడి ఉంది. వెంటనే హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. అక్కడ మూడ్రోజులు కొట్టుకులాడింది ఇందిర ప్రాణం. మళ్లీ తెలివిరాకనే ప్రాణం పోయింది. ఇక ఆ తల్లి దండ్రుల బాధ చూడలేక పోయాను. రఘూ, సుగుణ అక్కయ్య కోసం బెంగెట్టుకుని ఏడ్చి ఏడ్చి అలసి పోయారు. ఈ వార్త అందినా ఇందిర భర్త తాలూకు వాళ్లెవరూ తిరిగి చూడలేదు. సుశీ లమ్మగారి తల్లి వచ్చారు. ఇందిరంటే ఆమెకెంతో ప్రాణంట. "ఆ కటికవాళ్ల చేతిలో పెట్టి ఇందిరను చంపుకున్నామే తల్లీ" అంటూ రోదించిందావె. రఘు భద్రంగా దాచుకున్న సంచితెచ్చి మా ముందు కుమ్మరించి "ఇవన్నీ అక్కయ్య బాబుకోసం దాచాను. ఇపుడేం చెయ్యాలో చెప్పండి" అని పొర్లిపొర్లి ఏడి చాడు. రంగురంగుల గిలకలు, చిన్న చిన్న బొమ్మలు ఉన్నాయందులో.

సుశీలమ్మగారి తల్లి వారం రోజులపాటక్కడే ఉన్నారు. అందర్నీ తమ వూరికి తీసుకుపోవాలని ఆమె సంకల్పం. శంకర్రావుగారుకూడ సెలవుపెట్టి, అందరితోబాటు వెళ్లిపోయారు.

నాకూ కష్టంగానే ఉంది. మాటిమాటికీ సరోజ గుర్తుకు రాసాగింది. ఒకసారి వెళ్లివద్దామని మా వారితో పోరుపెట్ట సాగాను. వెళ్లి సరోజను చూసే వరకూ నా మనసు కుదుటబడలేదు. ఆయన వారం రోజులు మాత్రం ఉండి వచ్చారు. నేను మాత్రం పెద్దబ్బాయీ, కోడలూ పిల్లల్ని చూడందే రానన్నాను. అక్కడా ఓ పదిహేను రోజులున్నాను. పిల్లలతో రోజులు గడచిందే తెలీలా.

"ఇక్కడ ఉండిపొండత్తయ్యా." అంటూ బతి మాలపెట్టింది పెద్ద కోడలు.

"అవునే అమ్మాయ్. అక్కడెవరుంటారు. ఈ వయస్సులో ఆయన్ని ఉడకేసుకు తినమంటావా? అన్నాను. ఆ మాట విని కోడలు చిన్నబుచ్చుకుంది. "మీరే లక్కడికి ట్రాన్స్ఫర్ చేయించుకుంటే బావుం టుందే అమ్మాయ్. స్వంత ఇల్లు కట్టుకున్నామన్న



మాకెగాని అందరం కలిసి ఉన్నదెప్పుడు చెప్పు? మీరూ అక్కడికే వచ్చి, కృష్ణకీ పెళ్ళయిందంటే మా క్కావలసిందేముంది చెప్పు?'' అని నచ్చ చెప్పాను.

నెలరోజులతర్వాత ఇంటిముందు రిక్షా దిగేసరికి మొక్కలకు నీళ్ళు పోస్తున్న పద్దెనిమిదేళ్ళ పిల్ల

''ఓహో పిన్నిగారు వచ్చేశారన్నమాట. రండి, రండి'' అంటూ గేటు తెరచినా చేతిలోని సూట్ కేస్ అందుకుంది. తెల్లబోయి చూస్తుంటే ''బాబాయ్ రాయలేదన్నమాట, నా సంగతి పోని వ్వండి. అదిగో ఆ అవుట్‌హౌస్‌లోని అమ్మాయిని'' అంటూ సూట్‌కేస్ మెట్లమీద పెట్టి తాళం చెవి కోసం పరిగెత్తింది. అపుడు గుర్తుకొచ్చింది. శంకరరావుగారు వెళ్ళిపోయారని, కొత్తవారు వచ్చారని మావారు రాసిన సంగతి.

తాళంచెవి తెచ్చి తాళం తీసింది.

''మీరొస్తారని బాబాయ్ చెప్పారు. ఇల్లంతా తుడిపించాం. మీరు స్నానం చేయండి పిన్ని. నేను కాఫీ పట్టుకొస్తాను.''

ఆపిల్ల మాటల కాశ్చర్యపోతున్నాను నేను అంతలో ''స్నానానికి వేన్నీళ్ళు కావాలా పిన్నీ'' అంది.

''ఏమిటమ్మాయ్ నేను మా ఇంటికి కాక మీ ఇంటికి వచ్చినట్టున్నానే. నీ మర్యాదలూ అవి చూస్తే'' అన్నాను నవ్వి.

'కాక. ఇప్పుడు నేనేగా ఇల్లు కనిపెట్టుకుని ఉన్నదీ'' అని గంభీరంగా అనబోయి నవ్వేసింది.

'అది సరేగాని అమ్మాయ్. నా సంగతులు ఇన్ని తెలుసుకున్నావుగాని నేను కాఫీ తాగనన్న సంగతి చెప్పలేదా మీ బాబాయ్. ఇహ నేను నీళ్ళు పోసు కోను. సరేనా?'' అని సంచిలోనుండి కొన్ని పళ్ళూ, పూలూ తీసి ఆ పిల్ల చేతిలో పెట్టాను.

''అంటే ఇక వెళ్ళమని శెలవన్నమాట'' అని చకచకా మెట్లు దిగి వెళ్ళిపోయింది. నేనూ నీళ్ళు పోసుకుని నా పనులు పూర్తిచేసుకుని బయటపడే సరికి సిద్ధంగా ఉంది. నన్ను చూడగానే

''పరిచయంచేస్తున్నా. ఈమె మాఅమ్మ.'' అంది.

నలభయ్యేళ్ళ వితంతువొకామె నవ్వుతూ నమస్కరించింది.

''నా చెల్లి రమ బడికి వెళ్ళింది. అన్నయ్య ఆఫీసుకు వెళ్ళాడు. మేమింతమందిమేనన్నమాట.''

''ఇంతకూ నీ పేరేమిటో చెప్పనేలేదే?'' అన్నా.

''ఇంకా తెలియలా? మాటల మల్లక్క'' అంది చటుక్కున.

''ఎప్పుడూ ఇంతే. శుద్ధ వాగుడు కాయ. నిముషం వూరుకోదు గదా. మిమ్మల్నిప్పుడే విసిగిస్తోందన్నమాట. ఏమిటే పేరడిగితే ఆ పొగరు మోత్తనం.'' అన్నారు ఆమె.

చేతులు కట్టుకుని తలవంచుకుని నిలబడి ''నా పేరు మాలతి అండి'' అనేసి పకపకా నవ్వేసింది.

''ఒక్క నిమిషం గంభీరంగా ఉండటం చేతగాదు గదా'' అన్నారు మాలతి తల్లి.

ఇలా పరిచయమయింది మాలతి వాళ్ళ కుటుంబం.

వాళ్ళన్నయ్యకు నూట యాభై రూపాయల జీతం. మాలతి హిందీ టీచరుగా పనిచేస్తోంది. చెల్లెలు థర్డ్‌ఫారమ్ చదువుతోంది. గుట్టుగా కాలక్షేపం చేస్తున్నారు.

ఇదివరకు అవుట్‌హౌస్‌లో దిగినవాళ్ళతో నాకు కలిగిన మనఃక్లేశాలవల్ల ఇకమీదట ఎంతలో ఉండాలో అంతలో ఉండాలనుకున్నమాట వాస్తవం. కానీ మాలతి నా తోనే కాదు ఇంట్లోఅందరితోనూ ఎంతో చనువుగా మెలగేది. వాళ్ళు ఆ ఇంట్లో దిగినప్పటినుండి మా వారిని చెయ్యి కాల్చుకోనియ్యకుండా రెండు పూటలా వాళ్ళింటినుండే భోజనం తెచ్చి పెట్టే దట. ఉదయం టైముండదు గనుక వంట అంతా తెచ్చి పెట్టి గిన్నెల్లో అమర్చి వెళ్ళిపోయేదట. రాత్రిళ్ళు మటుకు తనే స్వయంగా దగ్గర కూర్చుని వడ్డించేదట. మావారు:

''ఆ అమ్మాయి వంకాయి కూర వండుతుంది, మా క్షేమంగా ఉంటుందనుకో'' అని మెచ్చుకున్నారు.

ఆఖరికి కృష్ణనికూడా విడచి పెట్టలా మాలతి. వాడొచ్చిన రోజు తను ఇంట్లోకి రాగానే

''అన్నయ్యొచ్చినట్టున్నాడే. గది తెరచి ఉంది. అవునా పిన్నీ?'' అంది మళ్ళా.

''కాఫీ నాకూ ఓ గ్లాసు ఇవ్వటం మరచిపోకేం అన్నయ్యని కేకేసి వస్తాను'' అంటూ తిన్నగా కృష్ణ గదిలోకి వెళ్ళి:

కొందరు పెద్దమనుష్యులు అనాథాశ్రయం స్థాపించి ఒక ధనవంతుని దగ్గరకెళ్ళి, ధనవంతునితో ''ఏమండీ! మేము అనాథాశ్రయం స్థాపించాము. ఏమైనా యిప్పించండి'' అన్నారు.

ధనవంతుడు ''నా దగ్గర ముగ్గురు అనాథ బాలలున్నారు. వారిని తీసికెళ్ళండి'' అన్నాడు.

సుబ్బారెడ్డి (కోవెలకుంట్ల)

''ఇదిగో అన్నాయ్ కాఫీకి వంటింట్లోకే రావాలి. ఎవరా ఈ చెల్లాయ్ అని చూస్తున్నావా? నేను మా పిన్ని కూతుర్నిలే త్వరగా రా'' అంటూ తీసుకు వచ్చింది.

తెల్లబోతూవంటింట్లోకి అడుగుబెట్టాడుకృష్ణ.

''మన అవుట్ హౌస్‌లో వాళ్ళ అమ్మాయిరా, మాలతి'' అంటూ పరిచయం చేశాను.

మాలతి అంత అరమరిక లేకుండా, కబుర్లు చెప్పేస్తుంటే ఎవరు మాత్రం ముభావంగా ఉండగలరు? కృష్ణకూడా చనువుగానే పలకరించే వాడు. ఓ మారు అన్నాడుకూడా:

''ఇన్ని రోజులకు నిజమయిన సరోజ దొరికింది అమ్మా నీకు'' అని.

సంవత్సరాలు గిర్రున తిరిగిపోతున్నాయి. కృష్ణ చదువు పూర్తయి ఉద్యోగంకోసం చూస్తున్నాడు. పెద్దబ్బాయికి ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ అయ్యే సూచనలేవీ కనుపించటం లేదు.

మాలతి ఇంట్లోవాళ్ళంతా ఎంతో మంచివాళ్ళు. ఆ మాటంటే నీ మటుకు నీకు అందరూ అలాగే కలబడతారులే అంటాడు కృష్ణ.

ఉన్నట్టుండి ఓ రోజు మాలతి వాళ్ళమ్మగారు చెప్పిన వార్తవిని బెదరిపోయాను. మాలతి అంత పని చేస్తుందంటే నమ్మలేక పోయాను. ''మీరు చెబితే వింటుంది. కాస్త నచ్చచెబుదురూ'' అందా విడ. ఎవరో అబ్బాయిని ప్రేమించిందట. ఇంట్లో వాళ్ళు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా అతడినే పెళ్ళి చేసుకుంటానని కుండబద్దలు గొట్టినట్టు చెప్పేసిందట. వాళ్ళన్నయ్య మొదటి నుండి అదోమాదిరి స్వభావం కలవాడు. సంకోచం అతనికి. చెల్లెలి నిర్ణయాన్ని మార్చటానికి అతనివల్ల కాలేదు. ఇహ తల్లి. మాలతి అన్ని విషయాలు విడమర్చి చెబుతూంటే మాట్లాడే అవకాశమే దొరికేది కాదామెకు. ఆఖరికి నా వరకూ వచ్చింది.

ఓ శలవు రోజున తీరికగా వచ్చింది మాలతి.

''ఇహ చెప్పండి పిన్నీ. మీదాకా వచ్చిందిగా గ్రంథం అమ్మ చెప్పిందిలెండి. అందరూ కాదనే వారే. మీరే మంటారు?''

ఏమన్నా? నన్ను కళ్ళముందు మెదిలింది. నేనేం బదులుచెప్పక వూరుకున్నాను.

''ఇప్పుడు నా వెన్నేళ్ళో తెలుసా పిన్నీ'' అంది మళ్ళీ మాలతి.

''పద్దెనిమిదేళ్ళుంటాయి కదూ?'' అన్నా.

''కాదు ఇరవయి రెండు దాటి ఇరవైమూడో సంవత్సరం నడుస్తోంది తెలుసా?''

''అయితే ఏమంటావ్?''

''అదే చెప్పబోతున్నా. అన్నయ్యకేమో ఇరవ య్యేనిమిది దాటాయి. నాకు పెళ్ళయితే గాని అతనికి కాదు. కట్నం లేందే తగిన సంబంధం రాదు—మా అమ్మ వాళ్ళ దృష్టిలో. కట్నం ఇచ్చుకునే తాహతు లేదు గనుక నేనూ, నాతోండి అన్నయ్యా ఇల్లా ఉండాల్సిందే. మా ఇద్దరి సంపాదన తప్పితే వెనుక ఆస్తిపాస్తులేవీ లేవు కదా. ఉన్నదేదో నాన్న పోయాక అన్నయ్య చదువుకు హరించుకుపోయింది. రమ పెళ్ళికి తయారుగా నిల్చుంది. మమ్మల్ని ఆక్షేపించేవాళ్ళే గాని అక్కరతో ఆదుకునే బంధువు లెవరూ లేరు. అమ్మకూ ఇద్దరు అన్నయ్య లున్నారు. ఏం లాభం? ఓమారు చిన్నమామయ్య ఓ సంబంధం తెచ్చాడు. ఆయనకి యాభై ఏళ్ళుంటాయి. ఇంటినిండా గంపెడు పిల్లలు. ''ఛస్తే చేసుకోను పో''మ్మన్నా. దాంతో ఆయనకి కోపంవచ్చి మా గడప తొక్కడం మానేశాడు. ఇంతలో నా ఖర్మ మా పెద్దత్తయ్య పురుడొచ్చి చనిపోయింది. ఇహ వాళ్ళ కళ్ళు నామీద పడ్డాయి. ''పరాయివాళ్ళ కయితే ఇవ్వకపోవటం సబబే గాని మీ సొంత అన్నయ్య ఇల్లు నిలబెట్టలేవూ'' అని పీక్కు తిన్నారు అమ్మని. కాదనటంతో వాళ్ళూ దూరమయ్యారు నాకు. అంతా నా మంచికేలే అని పించింది నాకు.

''అన్నయ్యకు సంబంధాలొస్తున్నాయి గాని 'ముందు మా పిల్లకి ఎక్కడయినా మంచి సంబంధం చూసిపెట్టండి' అంటుంది. అమ్మ చాదస్తంగాని వాళ్ళ పిల్లకు సంబంధాలు వెతుక్కోలేకనే చస్తున్నారు గదా. ఇంకొకళ్ళకి కూడా ఎలా వెతికి పెట్టగలరు? ఇంతోటి సంబంధం ఎక్కడా దొరకదనా? అమ్మకు చెబితే తెలియదు. ఏం

ఔట్ హౌస్

చెయ్యాను. చెప్పండి. అన్నయ్యకు పెళ్లి కావాలి. వాళ్లు సుఖంగా ఉండాలి. అదే నా ఆశ. అందుకే మురళి పెళ్లి చేసుకుంటా నన్నప్పుడు పరేశన్నా. మా కొళ్లు కాదన్న లోటూ లేదు. అమ్మా నాన్నలందరు కొప్పుకోరో నా కర్థంకాదు. మనవాళ్లేవరూ మాట గడప తొక్కరంటుంది. ఇప్పుడు వాళ్లొచ్చి మమ్మల్ని ఉద్ధరించేది అంటూ ఏముంది గనక! అన్నయ్యకి పెళ్ళవుతుంది. ఇక రమ సంగతి. అప్పటి పరిస్థితినిబట్టి ఎలా జరగాలో అలా జరుగుతుంది.

"పిన్నీ మీరు అమ్మకు నచ్చజెప్పరూ? వాళ్ల ఆశీర్వాదం లేందే పెళ్లి చేసుకోవటం నా కిష్టం లేదు. కాని తప్పదంటుంది. మొన్ననే రిజిస్ట్రార్ ఆఫీసుకు అప్లికేషన్ పెట్టుకున్నాం.

"మీరూ నన్నాశీర్వదించరా పిన్నీ?"

మాలతి కళ్లు ఎర్రగా ఉన్నాయి. గలగలా మాట్లాడుతూ చలాకీగా తిరిగే పిల్లలో తన కుటుంబాన్ని గురించి ఇంత ఆలోచనా, జీవితాన్ని గురించి ఇంత ఆవేదనా ఉన్నాయని నా కంత వరకూ తెలియదు. నా కళ్లు చెమర్చాయి.

"ఎందు కాశీర్వదించనమ్మా? నువ్వు నిన్ను కున్న జీవితంలో సుఖపడాలని మనఃపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను." అన్నాను.

ఆనందం పట్టలేక నన్ను గట్టిగా పట్టుకుని, "మీరన్నా గ్రహించారు నా కంతే చాలు" అంది.

నే నెంత చెప్పినా నా శ్రీవారు ఒప్పుకో లేదు. పైగా నేను మాలతిని పెంచుకుని పెద్దదాన్ని చేసినట్లుగా కోపమొచ్చినట్లుంది.

మాలతి పెళ్ళికి నేనూ, మావారూ, కృష్ణా అందరం వెళ్ళొచ్చాం. మురళికి తల్లి తప్ప మరె వ్వరూ లేరు. మాలతికి ఎంతో ఆనందంగా ఉంది మేము రావటం.

"తల్లి, అన్నయ్యా లేని లోటు కనిపించ కుండా చేశారు" అంటూ కన్నీరు పెట్టుకుంది. మురళి ఎంతో మంచివాడు. వాళ్లిద్దరూ సుఖ పడగలరనే అనిపించింది నాకు. వచ్చేటప్పుడు అంది.

"అప్పుడు పిన్నీ, నేను ఉద్యోగం వదిలిపెట్టను. అయినా ఇబ్బందుల్లేరు" అంది.

నిజమే. మంచిదే అనిపించింది.

రెండవసారి సరోజను అత్తవారింటికి పంపించి నంత పనయింది నాకంతా.

మాలతి వున్నట్లు ఆర్నెల్లు తిరక్కుండానే వాళ్లన్నయ్యకు పెళ్లయింది. జరుపాలనే వాళ్ళు ఇళ్లు మారారు.

ఈసారి ఎలాంటివాళ్లొస్తారో అనుకుంటూ ఉండగానే నేను వచ్చాయండి. నా వారితో ఎవరో కొత్తవాళ్లొస్తున్నారు. లేచి ఇంట్లోకి వచ్చాను.

"ఇదిగో, ఈ తాళంచెవి ఇలా ఇవ్వు. పిల్లల్ని చూసుకుని రేపే దిగుతారట. మంచి రోజట రేపు" అన్న మావారి కంఠం వినపడింది.

తాళంచెవి ఇచ్చి రేపటినుండి కొత్తవారితో పరిచయం [illegible] అనుకుంటూ ఇంట్లోకి అడుగు పెట్టాను. ★

కార్యసిద్ధి

ముద్దా చాల్త్రిబాబు

3

వచ్చాడు మహారాజు కులగురువయిన శుక్రాచార్యుణ్ని పిలిపించాడు. ఆచార్యుడితో సహా తన రహస్య మందిరం చేరుకున్నాడు.

"గురు వర్యా ! — తాము త్రికాలజ్ఞులు. తపస్సంపన్నులు. గొప్ప అనుభవం కలవారు. ఒక్క విషయం అడగ దలచి మీకిప్పుడు శ్రమ ఇచ్చాను" అన్నాడు.

"ఎందుకింత కలవరం రాజా ? — నువ్వు నన్నెందుకు పిలిపించావో నాకు తెలుసు. నిన్ను మింగేవాడు కైలాసంలో పుట్టి పెరుగుతున్నాడని వదంతి పుట్టింది కదా. ఇందులో గల ఆంతర్యం ఏమిటో తెలుసుకోవాలని ఆత్రంతో ఉన్నావు. అవునా ? — ఆకాశవాణి పలికిన పలుకులు అబద్ధం కాదు. అటువంటి వాడు నిజంగా పుట్టాడా లేదా ? — అని అనుమానించ వలసిన పని లేదు. ఇప్పుడు కైలాసంలో ఆ నిసుగు పుట్టి పెరుగుతున్న మాట నిజం. అక్షరాలా నిజం. వాడు సామాన్యుడు కాదు. పొట్టివాడు. గట్టివాడు. ఏనుగు తొండం వాడు. ఎలుక వాహనం వాడు. వాడి రూపు రేఖలు వింతయినవి. వాడి గాథలు చిత్రమయినవి. ఆ గాథలన్నీ చెబుతా. సావధానంగా విను," అని సమాధానం చెప్పాడు.

శుక్రాచార్యుడు చెబుతున్నాడు.

సింధురాజు వింటున్నాడు. —

"రాజా ! — విను : పూర్వకాలమందు మన రాక్షస వంశంలో గజాసురుడనే గొప్ప పరాక్రమశాలి ఉండేవాడు. నీలాగానే అతనూ ఈశ్వరుణ్ని గురించి ఘోరమయిన తపస్సు చేశాడు.

పరమేశ్వరుడు ప్రత్యక్షమై, "గజాసురా ! — నీ భక్తికి మెచ్చాను. ఏం గావాలో కోరుకో !" అని అడిగాడు.

అందుకు గజాసురుడు ——

"మహా దేవా ! — నాకు అష్టయిశ్వర్యాలూ అష్ట దిక్పాలకుల మీదా అధికారం కావాలి. అందుకు కావలసిన భుజబలం అనుగ్రహించు. అంతేకాదు, నువ్వే నా హృదయంలో వుండి, ఎల్లప్పుడూ నన్ను కాపాడుతూ వుండాలి. ఇష్టపడినా అంతట నేను కోరితేనే తప్ప, మరణమనేది నా దగ్గరకే రాకూడదు ...." అని కోరుకున్నాడు.

"సరే" నన్నాడు, శివుడు.

మామూలు ధోరణితో భక్తుడి కోరికలు తీర్చి పోదామని వచ్చిన పరమేశ్వరుడు మారు మాటాడక గజాడి హృదయంలో ఉండి పోవలసి వచ్చింది ! —

శివుడి వాహన మయిన నందీశ్వరుడు దిగాలు దిగాలుమంటూ కైలాసం చేరుకున్నాడు. నాథుడు లేని నందీశ్వరుడ్ని చూసి పార్వతీదేవి కళవెళ పడ్డది. చెప్పలేక చెప్పలేక నందీశ్వరుడు జరిగిన సంగతి వెల్లడించాడు.

దుఃఖం భరించలేక పోయింది పార్వతి. నందీశ్వరుడ్ని వెంటబెట్టుకుని వెంటనే వైకుంఠం చేరుకుంది.

ఆమె మనస్సులో ఆవేదన గ్రహించాడు మహా విష్ణువు :

"దేవీ ! — నీకు వచ్చిన భయమేమీ లేదు. ఈ రాక్షసులకు మనం ఎన్ని వరాలిచ్చినా వాళ్ళు సుఖపడలేరు. ఎవళ్ళనీ సుఖపడ నివ్వరు. పైగా — ఈ వరాల వల్ల వాళ్ళ ప్రాణాల మీదికి వాళ్ళే తెచ్చుకుంటారు. మొన్న మొన్న భస్మాసురుడి సంగతి ఏమయింది ? వాడి చావు వాడే తెచ్చుకున్నాడు కదా ? — ఇప్పుడు ఈ గజాసురుడి గతీ అంతే. కొద్దికాలం ఓపిక పట్టు, దేవీ ! — సమయం వస్తుంది. రాగానే నిమిషంలో నీ నాథుడ్ని విడిపించి తెస్తా ! — " అంటూ ధైర్యం చెప్పాడు. లక్ష్మీదేవి పార్వతిని ఓదార్చింది.

తీరని విచారంతో పార్వతి కైలాసం చేరుకుంది ! —

* * *

పరమేశ్వరుడి వల్ల సమస్తమయిన వరాలూ ఒక వంకా, తనకు మరి చావే లేదుకదా అన్న గర్వం ఒక వంకా, గజాసురుడి అహంకారాన్ని అంకపొంకాలుగా ప్రజ్వలింప జేశాయి. అందుచేత ఇష్టం వచ్చినట్టు ప్రజను పట్టి పీడించ సాగాడు. రాజ్యంలో వుండే అందమైన ఆడవాళ్ళ నందర్నీ చెరబట్టాడు. అడ్డం వచ్చిన వాళ్ళని చిత్రవధ చేయించాడు. ఈ ఘోరాలకు దేవతలే కాదు, రాక్షసులు సయితం గజాసురుడి పేరు చెబితే గడగడ లాడ సాగారు.

గజాసురుడు పట్టపగ్గాలు లేకుండా ఉన్నాడు. జనకంటకుడయ్యాడు.

అయితే, ఆ రాక్షస రాజు మహాభోగి. కళాపోషకుడు. నిత్యమూ విలాసాలతో, వినోదాలతో, వేడుకలతో సంతోషంగా కాలం గడిపేవాడు. ఇందుకు గాను, దేశ దేశాలనుంచి గాయకులను, వేషగాళ్ళనూ, నాట్యకత్తెలనూ రప్పించేవాడు. నృత్య గాన వినోదాలతో సదా కొలువు సాగించి, వాళ్ళను సన్మానించేవాడు.

ఆనాడు భాద్రపద శుద్ధ చవితి :

గజాసురుడి కొలువుకి చిత్రమయిన గంగిరెద్దు మేళం వచ్చింది. ఆ వచ్చిన గంగిరెద్దు — 'బసవన్నా !' అని పిలిస్తే తలూపుతుంది. తప్పటడుగులు వేస్తుంది. అంతేకాదు — రంభ, ఊర్వశి, తిలోత్తమ లాంటి దేవ లోకపు అప్సరసలలాగా రకరకాలుగా నాట్యం చేసి చూపిస్తుంది.

గంగిరెద్దు ఆటకు గజాసురుడు పరవశుడయ్యాడు : "సెహబాస్ ! — అద్భుతం ! — అత్యద్భుతం!! — మీకేం కావాలో కోరుకోండి ! —" అని అడిగాడు.

రాజు నోట ఈ మాట వచ్చేసరికి సన్నాయి మేళగాడు మరింత హుషారుగా వాయించ సాగాడు—

"కొమరారు నాచిన్ని కోడె బసవన్నా ! —
అమరారి పురములో ఆడు బసవన్నా ! —
పెబువు గారికీ దణ్ణం పెట్టూ
పాదం పచ్చి భక్తిని పట్టూ
పట్టు శాలువలు కప్పేదరంటా
కాసులు మువ్వలు కట్టేదరంటా
డూడూడూడూ — ఎంకన్నా!
డూడూడూడూ — బసవన్నా !
ఏడుకొండలా ఈస్పెరుడండీ
ఎండి కొమ్ములా బసవయ్యాండీ
డూడూడూడూ — ఎంకన్నా !
డూడూడూడూ — బసవన్నా ! — "

అని పాట పాడుతూ వుంటే, అందుకు తగినట్టుగా, లయా, తాళం తప్పి పోకుండా గంగి రెద్దు అడుగులు వేసి నాట్యం చేసింది ! —

రాజు సంతోషానికి అంతులేదు !! —

సమయం కనిపెట్టి సన్నాయిమేళగాడు, "మా రాజా ! — మరి మాట తప్పరు గదా ? — మా బసవన్న కోరింది ఇస్తారు గదా ? — " అని గజాసురుడి కేసి చూశాడు.

"మాట తప్పడం మా వంశంలోనే లేదు. ఏం కావాలో కోరుకో. సందేహ మెందుకూ ? — " అన్నాడు గజాడు.

"అటయితే, మా రాజా ! — తమరిలో దాగున్న శివయ్య కావాలంట పెబో, మా బసవయ్యకు ! — ' అని చెప్పాడు, సన్నాయి మేళగాడు.

ఉలిక్కి పడ్డాడు, గజుడు.

కార్యసిద్ధి

అట్టి వైమరచినట్టయింది.

మరుక్షణంలో గంగిరెద్దు వేషం మాయ మయింది. అందుకు బదులుగా ఆ చోట — నంది, నారదుడూ, దేవేంద్రుడూ, బ్రహ్మ, విష్ణువూ కనిపించారు.


మహావిష్ణువు చిరునవ్వుతో, "ఏం గజాసురా! నువు ఇచ్చిన మాట తప్పవని నాకు తెలుసు ....." అంటూ మళ్లీ సూచనగా హెచ్చరించాడు.

"అటు సూర్యుడు ఇటు పొడుస్తాడేమో గాని, గజాసురుడు మాత్రం మాట తప్పడు. సాక్షాత్తు నారాయణుడే నోరు తెరిచి అడగటం కన్నా నాకావ ల్సిందేమిటి ? — అయితే, నాదీ ఒక్క కోరిక. మన్నించాలి!" అని షరతు పెట్టాడు, గజుడు.

"గజాసురా! — ఎప్పుడేది అడిగితే లేదన్నాం ? — సాధుబాధ లేని కోరిక ఏదయినా సరే, కోరుకో నీ యిష్టం" అని బదులు చెప్పాడు, వాసుదేవుడు.

"దేవా! — నీకా భయం అక్కర్లేదు. నేనే నీతో ఐక్యమై పోయే ఈ శుభ సమయంలో ఇంకా నావల్ల సాధుబాధా స్వామీ ? — మహా భోగాలన్నీ అనుభవించేశాను. మరే ఐహిక వాంఛా లేదు నాకు. నేను భౌతిక దేహం విడిచిన తరువాత నా శిరస్సు ముల్లోకాల్లోనూ పూజ అందుకునేటట్టు అనుగ్రహించు. నా చర్మాన్ని పరమేశ్వరుడు ధరించే టట్టు వరం ప్రసాదించు. అంతే! —" అని చెప్పి తన మాట నెరవేర్చుకుందుకు సిద్ధంగా వున్నాడు, రాక్షస రాజు.

"నందీశ్వరా, వూ! ——" అని సంజ్ఞ చేశాడు, మహావిష్ణువు.



విష్ణుమూర్తి అలా అనడమే తడవుగా నందీశ్వ రుడు అట్టే వెనక్కు గబగబా వెళ్లాడు. ఒక్క వూపున విసురుగా వచ్చి వాడి అయిన కొమ్ముంతో గజాసురుడి గుండె చీల్చి వేశాడు! — రాక్షస రాజు హృదయంలోంచి అపురూప మయిన ఒక వెలుగు వచ్చి విష్ణుమూర్తితో ఐక్యమై పోయింది! — బందీగా వున్న పరమేశ్వరుడు బయట పడ్డాడు!! —

* * *

త్రిలోక సంచారి అయిన నారద మహాముని ద్వారా ఈ శుభవార్త పార్వతికి తెలిసింది. ఇంత కాలంగా నాథుణ్ని ఎడబాసి వున్న దేవికి మనసులో చెప్పలేని ఆనందం కలిగింది! — ఆరాటం పుట్టింది.

భర్త వచ్చేసరికి ముచ్చటగా అలంకరించుకుని సిద్ధంగా ఉండాలి! — పార్వతి మనసులో ఆలోచ నలు పరిపరి విధాల పరుగులెత్తాయి.

వెంటనే దేవి స్నాన మందిరానికి వెళ్లింది. వంటికి సంపెంగ నూనె రాసుకుంది. సుగంధ ద్రవ్యాలతో నలుగు బెట్టుకుంది.

అంతలో ఆమెకు మెరుపులాగా ఏదో గుర్తుకు వచ్చింది: "అయ్యో! — నాది ఎంత మందమతి ? — గుమ్మంలో ఎవరూ కాపలా లేరే, మగవాళ్లెవ రయినా చటుక్కున లోపలికి వచ్చేస్తే ? —"

పతి వస్తాడన్న సంతోషంలో మునిగి వున్న పార్వతీదేవి తన పొరపాటు గుర్తించి, సిగ్గు పడింది.

తక్షణమే —

తను నలుచుకున్న నలుగు పిండి అంతా పోగు చేసింది. కన్నూ, ముక్కూ తీరుగా అమర్చి, చక్కటి ఆకారం ఒకటి తయారు చేసి ప్రాణం పోసింది.

బంగారు వన్నెతో తళతళ మెరిసి పోతున్న ఆ పిల్లవాడు లేచి, దేవికి నమస్కరించాడు. "అమ్మా! — ఏమిటి ఆజ్ఞ ? —" అని అడిగాడు.

ముద్దులు కురిసే ఆ పసివాణ్ణి చేరదీసుకుంది, పార్వతి. అట్టే హత్తుకుంది. ముద్దు పెట్టుకుంది. బ్రహ్మసృష్టిని మించిన తన నేర్పుకు తనే లోలోపల పొంగి పోయింది. ముద్దులు మూటగట్టే ఆ బాలుణ్ని ఎంత చూసినా తనివి తీరలేదు, ఆమెకు.

అయితే —

అంతలోనే భర్త వస్తాడన్న వార్త ఆమెను తొందర పెట్టింది! —

"నాయనా! — నేను స్నానం చేసి వస్తా. అందాకా గుమ్మంలోనే కూచో. ఎవళ్లనీ లోపలికి రానియ్యకూ ? —" అని చెప్పింది, పార్వతి.

"అలాగే అమ్మా! —" అంటూ ఆ బంగారు బొమ్మ వెళ్లి గుమ్మంలో కూచున్నాడు.

అంతులేని ఆత్రంతో ఇల్లు చేరుకున్నాడు, పరమేశ్వరుడు. పార్వతి కోసం కలవరించి పోతూ గబగబా వచ్చేశాడు, లోపలికి. కావలి కూచున్న పిల్లవాడు అడ్డు తగిలాడు. శివుడు వాణ్ని లక్ష్య పెట్టలేదు. ససేమిరా పోనివ్వనని అటకాయించాడు కుర్రవాడు. "హా, నన్నే ఎదిరిస్తావా, కుర్రకుంకా!" అంటూ అహంకారంతో వాడి తల తెగ వేశాడు, ఈశ్వరుడు!! —

* * *

చక చక లోపలికి వచ్చేశాడు, పరమేశ్వరుడు!

ఎంతో కాలం తరువాత వేటికి మళ్లీ నేత్రోత్స వంగా కంటబడ్డాడు, నాథుడు! — పార్వతి పరవశం చెందింది. జలజల ఆనంద బాష్పాలు రాలాయి! —

ఆ సంతోషంలో ఆమె అట్టే కిందికి చూసింది. తల తెగి పడి వున్నాడు, పసివాడు! — ఆమె నలుగు పిండితో సృష్టించిన ఆ పసివాడు! —

"అయ్యో, నాయనా! —" అంటూ మూర్ఛ పోయింది, దేవి! —

జరిగిన సంగతి తెలుసుకున్నాడు, పరమేశ్వరుడు. సతిని సేద దీర్చాడు. ఓదార్చ బోయాడు.

స్పృహ వచ్చిన పార్వతి శాంతించ లేదు. ఉగ్ర రూపం దాల్చింది! — ఆమె ఉగ్రానికి కైలాసం

[illegible]
ఇటు బ్రహ్మలోకం కంపించింది. ప్రళయం అప్పుడే ప్రారంభమయిందా అని భయపడి ముక్కోటి దేవతలూ దిగి వచ్చారు.

బ్రహ్మదేవుడు ప్రత్యక్షమయ్యాడు. మహా విష్ణువు సాక్షాత్కరించాడు ! —

త్రిమూర్తులు ముగ్గురికీ కారణం తెలిసింది. విష్ణువు బ్రహ్మ వేపు చూశాడు. బ్రహ్మ శివుడి కేసి చూశాడు. శివుడు తన చేతిలో వున్న గజముఖుడి తలకాయను బ్రహ్మకు అందించాడు. బ్రహ్మ దాన్ని అందుకున్నాడు. పడివున్న బాలుడి మొండేనికి తగిలించి, ప్రాణం పోశాడు ! —

పార్వతికి మనసు కొస్తంత శాంతించింది. కాని తృప్తి పడలేదు.

" ముచ్చట పడి నే సృష్టించుకున్న బాలుడికి ఈ ఏనుగు ముఖం ఏమిటి ? — ఈ వికార రూపమేమిటి ? — ఇలా వుంటే వీణ్ణి ఎవరు చేరదీస్తారు ? — ఎవరు పూజిస్తారు ? — పదుగురూ చూసి నవ్వరా ? — " అంటూ దేవి తన ఆవేదన వెల్లడించింది.

అందుకు పరమేశ్వరుడు, " దేవీ ! — ఏనుగు ముఖమని ఎందుకు ఊపడిస్తావు ? — ముల్లోకాల్లోనూ పూజలందుకునేటట్టు, భక్తాగ్రేసరుడయిన గజాసురుడికి మహా విష్ణువు వరమిచ్చి వున్నాడు. ఆ గజాసురుడి శిరస్సే ఇది. కనుక, నీ బిడ్డడు ముల్లోకాల్లోనూ పూజింప బడతాడు " అని జవాబు చెప్పాడు.

దేవికి ధైర్యం చిక్కింది ! —

"అమ్మా, పార్వతీ !— లోక కల్యాణం కోసం ఒకానొక ఘనకార్యం సాధించటానికి ఈ పిల్లవాడీ విధంగా జన్మించాడు. వీడు సామాన్యుడు కాడు. కంసుణ్ణి చంపిన కృష్ణావతారంలాగా శిష్ట రక్షణ కోసం, దుష్ట శిక్షణ కోసం ఇప్పుడీ బిడ్డ అవతరించాడు. నీ కొడుకు దైవాంశ సంభూతుడు. చిరంజీవి. ఇతనికి సమస్తమయిన శుభాలూ కలిగి తీరుతాయి !" అంటూ బ్రహ్మదేవుడు దీవించాడు.

సంతోషించింది దేవి !—

"ఈశ్వరీ !— ముల్లోకాల ప్రజలూ నీ ముద్దు బిడ్డణ్ణే మొట్టమొదట పూజిస్తారు. ఇతణ్ణి పూజించి ప్రారంభించే ఏ కార్యానికీ గాని విఘ్నం రాదు. అందుకనే నీ కొడుకు నేటి నుండీ 'విఘ్నేశ్వరు'డనే పేరుతో పూజింప బడతాడు. మన కళ్ల యెదుట ఈ పిల్లవాడు దేవగణాలకే అధిపతి కాబోతున్నాడు. సంతోషమే కదా ?—" అని అభయమిచ్చాడు, శ్రీ మహావిష్ణువు.

పరమానంద భరితురాలైంది, పార్వతి !—

తన చిన్నారి తొండం వూపుకుంటూ, చిన్ని అడుగులు వేసుకుంటూ, మెల్లని నూపురాలతో ఆ పిల్లవాడు వెళ్లి, త్రిమూర్తులకూ నమస్కరించాడు !— అందరికీ మనసు ముచ్చటేసింది. పుష్ప వర్షం కురిసింది. దేవ దుందుభులు మోగాయి. ముల్లోకాల ప్రజలూ జేజేలు కొట్టి కీర్తించారు.


శ్రీ గణాధీశాయ
శివకుమారాయ
నాగముఖ తుండాయ
నాగ భూషాయ

వృషభ వాహన సతికి
వెలయ బుట్టితివి
బుధులు సన్నుతిసేయ
మతులు కెక్కితివి
పలుకు లన్నియు నీవె
భావములు నీవె

వెలయు విద్యలు నీవె
వేదములు నీవె..... !

"నాయనా, సింధూ !— అంతగా మెచ్చి భయ పడుతున్న ఆ శిశువే ఇలా కీర్తింప బడుతున్న వినాయకుడు. చిత్రాతి చిత్రమైన ఆతని లీలలు అనేకంగా ఉన్నాయి." (సశేషం)







ఉరుటావూపక్షి కథ

అడవుల్లోఉండే గురానీజాతి ముతా దొర ఒకతనుండేవాడు. అతనికి 'ఉరూ' అనే కూతురుండేది. ఉరూ చాలా అందకత్తె. ఎంతో మంచిది కూడా. తల్లిదండ్రులంటే చాలా భక్తితో మసలుకునేది.

కాని ఒకరోజు ఉరూ ప్రేమలో పడిపోయింది. 'క్యామే' అనే వీరుడిని ప్రేమించింది. ఈ క్యామే ఉరూ ముతావాడు కాదు. పైగా గురానీ జాతి విరోధుల జాతివాడు. యుద్ధంలో తన తండ్రికి ఖయిదీగా చిక్కాడు!

పెళ్ళికి అనుమతి ఇవ్వమని తండ్రిని కోరింది ఉరూ. తండ్రికి కోపం వచ్చింది. "ఉరూ, ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదని నీకూ తెలును! మళ్ళీ ఈ సంగతి నాదగ్గర చెప్పక!" అని కోప్పడ్డాడు.

ఉరూ జవాబు చెప్పలేదు. అడవిలోకి పారిపోయింది. ముతా దొర కూతురు వెంట వెళ్ళలేదు. కొంతసేపు కన్నీరుకార్చి తనే ఇంటికి తిరిగివచ్చేస్తుందనుకున్నాడు. కాని రాత్రి గడిచి, తెల్లవారినా ఇంకా రాకపోయేసరికి కొంచెం కంగారుపడ్డాడు. కొడుకులుని వెంటబెట్టుకొని అడవిలోకి బయల్దేరాడు. అడవినంతా వెతికారు కాని ఉరూ కనిపించలేదు. మర్నాడు ఊళ్ళో వాళ్ళంతా వెతకడం మొదలుపెట్టారు. అడవి లోపలికి లోపలికి చొచ్చుకుపోయారు. చివరకు కారడవి భూతంగా పేరు పొందిన 'కురుపిరా' ఏలే ప్రదేశం దగ్గిరికి చేరుకున్నారు.

అక్కడ, ఒక చెట్టు కొమ్మలమధ్య నిశ్శబ్దంగా, ఎటో చూస్తూ కూర్చొని ఉన్న ఉరూని చూశారు ఇద్దరు అన్వేషకులు.

ఇద్దరూ ఆమెని పిలిచారు. ఆమె మాత్రం వినిపించనట్లు అలాగే ఎటో చూస్తూ ఉండిపోయింది. ఇద్దరూ కొంచెం దగ్గిరికి వెళ్లారు. వెంటనే ఆమె పారిపోయింది. ఇంకా అడవి లోపలికి వెళ్ళి మరొక చెట్టు కొమ్మల్లో కూర్చుంది.

ఆ చెట్టు కురుపిరా రాజ్యంకిందికి వస్తుంది. ఈ ఇద్దరికి అందులో కాలుపెట్టే ధైర్యం లేకపోయింది. వచ్చినదారినే వెళ్ళి తమ దొరతో జరిగినదంతా చెప్పారు.

దొరా, దొర భార్యా అక్కడికి పరిగెత్తుకుని వెళ్ళి, పరానరి చెట్టు మొదలు పక్కనే నుంచుని కూతురిని పిలిచారు. "ఉరూ, దిగిరా! ప్రమాదం జరిగేముందే దిగిరా!" అన్నారు.

ఆ అమ్మాయి విన్నట్లయినా లేదు. రాతి విగ్రహంలాగ కూర్చుంది.

"ఉరూ! మాకు భయం వేస్తోంది, నీకేం ప్రమాదం వస్తుందో అని," అంటూ నాపోయింది వాళ్ల అమ్మ. "కురుపిరా రాజ్యంలోకి మనుషులిని కాలుపెట్టనివ్వదు కదా! ఇంకా మించిపోలేదు, పోదాం రా! వెనక్కి తిరిగి ఉన్న వాడికాళ్లూ, భయంకరమయిన పళ్లూ, ఆ నవ్వూ తలుచుకుంటేనే భయంగా ఉంది. నా చిట్టితల్లీ రామ్మా!"

అప్పటికీ కదల్లేదు ఉరూ. ఆమె తలిదండ్రులిద్దరూ విచారంగా తిరిగి వెళ్లిపోయారు. దూరంగా కురుపిరా భయంకరాట్టహాసం వినిపించింది.

మర్నాడు ఉరూ చెల్లెళ్లూ, అక్కయ్యాలూ, అన్నయ్యాలూ, తమ్ముళ్లూ అందరూ వచ్చి వేడుకున్నారు. "వినమ్మా! నువు లేకపోతే మా కెలాగో ఉంది. రా!" అని పిలిచారు. "నువు పెంచిన పందిపిల్ల నీ కోసం బెంగపెట్టుకుంది! అమ్మ నీకని కొత్త చెప్పులు అల్లుతోంది తెలుసా?"

ఉరూ మాటాడకుండా కూర్చుంది. దూరంగా కురుపిరా భయంకరాట్టహాసం వినిపించింది.

మూడవరోజు గురానీ భూతవైద్యులంతా అక్కడ చేరుకున్నారు. కురుపిరా వల్ల హాని రాకుండా మంత్రాలు చదివారు. ఉరూని ఆవేశించిన శక్తిని పారదోలటానికని ఏవేవో ప్రయోగాలు చేసిచూశారు. కాని ఏమీ లాభం లేకపోయింది. ఉరూ మౌనంగా ఎటో చూస్తూ ఉండిపోయింది. చివరికి చెట్టు వెనకాల భయంకరంగా నవ్వుతూ కనిపించాడు కురుపిరా. వెనక్కి తిరిగి ఉన్న పాదాల మీద ఎగిరి గంతులు వేశాడు.

రాత్రికూడా అయింది. "క్యూమేని పంపి చూస్తేనో?" అని అడిగింది ఉరూ తల్లి. "అతని మాట కాదనలేదేమో!"

"అతను మన శత్రువు! మనకి సహాయం చేస్తాడా?" అన్నాడు దొర సందేహంగా.

"ఉరూ అంటే అతనికి చాలా ప్రేమ! ఉరూ వెళ్లిపోయినప్పటి నుంచీ తిండీ, నిద్రా లేవతనికి పాపం!" అంది దొర భార్య.

దొర క్యూమేని విడుదల చేశాడు. రాత్రికి రాత్రే అతను ఉరూ కూర్చున్న చెట్టుదగ్గిరికని పరిగెత్తుకుంటూ వెళ్ళాడు. ఆ రాత్రి చుక్కయినా పొడవలేదేమో, కారడవి, అసలే చీకటిగా ఉంది. దారి తెలియని క్యూమే కాలుజారి ఒక లోయలోకి దొర్లిపడిపోయాడు; ప్రాణాలు పోగొట్టుకున్నాడు.


మరుపటి దినం భూతవైద్యులు క్యూమే శవంచూసి ఉరూ దగ్గిరికివెళ్ళి అసలు సంగతి చెప్పకుండా ఇంటికి తీసుకుపోవడానికి ప్రయత్నించారు.

లాభం లేకపోయింది. ఉరూ నిశ్శబ్దంగా, నిశ్చలంగా కూర్చుని ఉండిపోయింది. చివరికి. భూతవైద్యులలో ముఖ్యుడు ఇలా అన్నాడు: "ఉరూ, నువ్వింకా ఇలా కూర్చుని లాభం లేదు. క్యూమే ఇక లేడు."

వెంటనే ఆ అమ్మాయి ఒక పెద్ద కేక వేసింది, ఆ కేకతో అడవి మారుమూలలు వణికినట్లన్నాయి. కొమ్మమీద కూర్చుని ఉన్న ఉరూ భూతవైద్యుల కళ్లముందే మాయం అయింది. అదే స్థానంలో ఒక వింత పిట్ట కనిపించింది. ఏడుస్తున్న ఇటువంటి పిట్టని వారంతకు ముందు చూడలేదు, దూరంగా కురుపిరా భయంకరాట్టహాసం వినిపించింది.


ఆ పక్షికి 'ఉరూటావూ' అని పేరు పెట్టారు—అంటే 'ఉరూ యొక్క భూతం' అని అర్థం.

ఇప్పటికీ ఉరూటావూ చెట్ల కొమ్మలలో కూర్చుని విచారంగా అరుస్తూనే ఉంటుంది. ★



అవీ-ఇవీ-అన్నీ

"టెలివిజన్ మూలంగా అమెరికాలో చిత్రనిర్మాణ సంఖ్య దెబ్బతిన్నది"



ఫిలిం జర్నలిస్టుల సంఘం విందు సందర్భంలో అక్కినేని దంపతులు.

పర్యటనానంతరం అక్కినేని అభిప్రాయం. మద్రాసులో ప్రేమగా పలు సన్మానాలు.

"అరువందలనించి రెండువందల దాకా చిత్రాల సంఖ్య అమెరికాలో తగ్గిపోడానికే కాదు టెలివిజన్ గల యితర ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ దేశాలతో సహా చిత్రనిర్మాణ సంఖ్య తగ్గిపోడానికి టెలివిజన్ కారణమని, అమెరికా ఆహ్వానంపై తెలుగు చిత్ర ప్రతినిధిగా 102 రోజులు పర్యటన చేసుకుని తిరిగి వొచ్చిన శ్రీ నాగేశ్వరరావు అభిప్రాయం. [ప్రత్యేక గోష్ఠి పోయిన సంచికలోనే వేశాము.]

అక్కినేని నాగేశ్వరరావును మద్రాసు ప్రేమగా సన్మానించింది. ఫిలిం జర్నలిస్టుల సంఘం, శ్రీ యింటూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన, విందు యిచ్చింది. దక్షిణాది నటీనట సంఘం శ్రీ రంగారావు, శ్రీ మందరం, శ్రీ నాగేశ్వరరావుల నాట వేదికమీద సన్మానించింది. శ్రీ నాగేశ్వరరావు ఫిలిం జర్నలిస్టుల సంఘం చేసిన విందులో చాలాసేపు మాట్లాడినప్పుడు— అతనిమీద అమెరికను "బ్రాడ్వే" నాటకాలు, థియేటర్, టెక్నిక్, — లక్షణ తీవ్రమైన ముద్ర వేశాయన్నది స్పష్టమైంది. న్యూయార్కులో దిగగానే తొలిసారిగా తాను "ఏక్టర్" (నటుడు) అనే విషయం—ఒక అమెరికన్‌కు ఎలా చెప్పారో శ్రీ నాగేశ్వరరావు ఈ సందర్భంలో చెప్పారు. "సూర్యకుమారిగారు నన్నో తంబురా తెమ్మన్నారు. అది పట్టుకుని వెళ్ళాను. అక్కడ దిగగానే పి. జి. కృష్ణయ్య (జర్నలిస్ట్) సూర్యకుమారిగార్ని స్వాగతం పలికారు. ఒక అమెరికను తంబురాతో ఉన్న నన్ను "ఆర్ యూ ఎ మ్యుజిషియన్ ?" అని అడిగింది. నేను దానికి "ఐ నో నథింగ్ అబౌట్ మ్యూజిక్" (నేను సంగీతానికి నా పెదాలు కదుపుతాను) అని చెప్పాను. ఆమె ఆశ్చర్యపోయింది. "ఐ యామ్ ఏ యాక్టర్ (నేను నటుణ్ని)" అని చెప్పగా అమెరికన్ నవ్వుతూ గ్రహించినట్లు అక్కినేని చెప్పారు. "వాళ్ళ ఆతిథ్యం అమోఘం."

"భారతదేశంలో సామాన్య మానవుడు టెలివిజన్ కొనుక్కొనే దశ లేదు గనుక యిక్కడ టెలివిజను సినిమామీద దెబ్బతీయలేదని" కూడా శ్రీ నాగేశ్వరరావు నమ్మకం. అక్కడ తన అభిమాన నటుడు గ్రెగరీపెక్‌ను కలుసుకోలేకపోయినా అతను ట్రిక్ ప్రయాసగా నటించిన ఒక "ఏక్టర్ వర్క్‌షాప్" (నట శిక్షణాలయం) లో గ్రెగరీపెక్ నటించిన ట్రిక్ ఫొటో ఒక 'పిక్చర్'గా చూసి ఉంచిన దాన్ని చూశామన్నారు. "డిస్ట్రిబ్యూషన్" దానికి సినిమా నిర్మాణం మీద గల "ఆధిపత్యం" గురించి ప్రశ్నలు రాగా దాని వంతగా తెల్సుకోలేక పోయా నన్న శ్రీ నాగేశ్వరరావు ఉద్దేశంలో అక్కడి నిర్మాణ విధానం— మన సినీ నిర్మాణ విధానం— "పెద్ద"— "చిన్న" (బిగ్, స్మాల్) "స్కేలు" పరిశ్రమలుగా మాత్రమే ఉన్నాయి. "కేవలం టెలివిజను మాత్రమే గాక ఇతర్రా గల వినోదాలు, నైట్ క్లబ్బులు, రాకన్‌రోలు ట్విస్ట్ కాన్‌కాన్, ఫేన్ డాన్సింగ్, బెలీ డాన్సింగ్ ఇతరమైన కార్నివాల్ మార్కు వినోదాల ప్రభావం కూడా ఉండటం వల్ల సినిమాల సంఖ్య పడిపోగల అవకాశాలున్నాయేమో ?" అన్న ప్రశ్నకి "అలా తాను అనుకోడంలేదని అవన్నీ కొద్దిగా చూడగల అవకాశం దొరికినా టెలివిజనువల్లనే తాను పర్యటించిన అన్ని ప్రాంతాలలోను (జర్మనీ, ఫ్రాన్సులతో సహా) సినిమాల నిర్మాణ సంఖ్య పడిపోయిందని భావిస్తున్నా" మన్నారు. మన "బొట్టు" గురించి "ఎందుకు పెట్టుకుంటా" రని వాళ్ళు అడిగితే అది "వివాహం అయిన చిహ్నా" మని తాను చెప్పానని, "బొట్టు లేని స్త్రీ అవివాహిత లేదా విధవ అని తెలియబర్చడానికేమో" నని జవాబులు చెప్తూ వచ్చానని జర్నలిస్టులతో ముచ్చటిస్తూ అన్న అక్కినేని "అమెరికా సినిమాలలో పాటలు ఎందుకు ఉండవు ? మన సినిమాలలో మల్లే పాటల హిట్ అవడంమీదా వాళ్ళా సినిమాలు ఎక్కువగా ఎందుకు తియ్యరు ? అనే ప్రశ్న ఎక్కడా అడగడం తాను చెయ్యలేదనీ కూడా అన్నారు.

మర్నాడు, దక్షిణాది కళాకారుల సంఘం ఆధ్వర్యాన మద్రాసులోని రసికరంజనీసభా హాలులో శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు, జకార్తాలో ఉత్తమ నటుడుగా ఎన్నికైన శ్రీ ఎస్. వి. రంగారావుకు, మద్రాసు శాసన పరిషత్తుకు సభ్యులుగా ఎన్నికైన వి. ఎస్. టి. మందరం గారలకు సన్మానం జరిగింది.

అనుకొన్న ప్రకారం నగర మేయర్ అయిన ఎస్. కృష్ణమూర్తి సమావేశానికి సమయానికి హాజరవనందున, వారి స్థానే తమిళ నటుడు శ్రీ ఎస్. ఎస్. రాజేంద్రన్ అధ్యక్షత వహించారు. నటుడు శ్రీ తంగవేలు సభికులకు స్వాగతం చెప్పారు.

సభ ప్రారంభంలో దక్షిణాది నటులు శ్రీ ఎం. జి. రామచంద్రన్, ఎస్. ఎస్. రాజేంద్రన్ ఆదితరులు, పలు సంస్థలు సన్మానితులను పుష్పమాలాలంకృతులను చేశాయి. శ్రీ పి. పుల్లయ్య ప్రసంగిస్తూ ముగ్గురు సన్మానితుల ప్రతిభా విశేషాలను కొనియాడారు. నాగేశ్వరరావుగారు కళా విద్యార్థిగా అమెరికా వెళ్ళటం ముదావహమనీ, శ్రీ రంగారావుకు జకార్తాలో బహుమతి లభించటం ఆనందదాయకమనీ చెబుతూ, శ్రీ మందరం ప్రతిభావంతులని పుల్లయ్యగా రన్నారు.

ఆనంతరం శ్రీమతి అంజలీదేవి ప్రసంగిస్తూ "ఈనాడు జరిగే సన్మానం నాకే జరిగినట్లుగా భావిస్తున్నాను. ముగ్గురు అగ్రగణ్యులను దక్షిణాది నటీనటుల సంస్థ సన్మానించటంకన్నా ఆనందదాయకం మరోటి ఉండబోదు" అన్నారు.

"శ్రీ రంగారావుగారంటే నటుడుగా నా కెంతో గౌరవం. వారు సహజమైన నటులు" అని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

శ్రీ రంగారావు మాట్లాడుతూ, 'సమాజంలో కళాకారుని పాత్రను వివరించారు. కళ, కళాకారుల మధ్య ఆంతర్యాన్ని విపులీకరిస్తూ ఆత

య్యైనా, కళాకారులమా సమాజ శ్రేయస్సును కోరా లని ఆయన ప్రస్తావించారు.

శ్రీ తంగవేలు వందన సమర్పణతో సభ ముగి సింది.

మూడోనాడు ఆంధ్రా కల్చరల్ అండ్ సోషల్ క్లబ్‌వారు మద్రాసు ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి జోతి వెంకటాచలం అధ్యక్షతన సన్మా నించినప్పుడు కూడా ప్రేక్షకులకు తదితర బంధు కోటికి అక్కినేని అవే యాత్రా విశేషాలను చెప్పారు. జర్నలిస్టుల విందు సన్మానానికి శ్రీగోటేటి వందన సమర్పణ చేశారు. ఆంధ్రా క్లబ్ సన్మానానికి శ్రీ రామినీడు (క్లబ్ కార్యదర్శి) స్వాగతం పలికారు. శ్రీ పేకేటి వందనసమర్పణ చెప్పారు. జర్న లిస్టుల విందు రోజున వాన పడ్డది. ఆంధ్రా క్లబ్ వారి సన్మానం రోజున శ్రీ పేకేటి వరుణదేవుడికి కూడా వందన మర్పణ చేయగలిగారు. ఆరోజున శ్రీ నాగేశ్వరరావును శ్రీ కపిం కాశీపతి (ఫిలిమ్ సెన్సార్ ఆఫీసర్) "అవతలి ప్రపంచంలోకి (అదర్ వరల్డ్) విజయవంతంగా కళా ప్రతినిధిగా వెళ్ళి వచ్చినందుకు" అభినందించారు. "అర్థ జగత్తు చుట్టివచ్చిన" తమ సహచరుణ్ణి కల్చరల్ క్లబ్ సభ్యుల తరఫున సన్మానపత్రం చదివి శ్రీ గుమ్మడి పూలదండలు వేసి, ప్రేక్షకులకు నాగేశ్వరరావుకు తృప్తి నివ్వగల వాలుగేసి మాటలతో, ఆప్యాయ తతో సావిత్రి, జమునలు, "కుండలు బద్దలు కొట్టడం అలవాటుగల దీశాలి" వంటూ రచయిత శ్రీ బి. రాధాకృష్ణ [అక్కినేనిని] మెచ్చుకున్నారు. శ్రీ జగ్గయ్య, శ్రీ చెంగయ్య రాసిన పద్యాన్ని (ఆంగ్లంలో) చదివారు. బాలానంద సంఘం తర ఫున ఒక బాలునితో సహా అనేక సంస్థలు దండలు వేశారు. అమెరికను "కల్చరల్ అసిస్టెంట్ ఆఫీ సర్ శ్రీ పీటర్ రాయిస్, తెనుగు చీఫ్ ఎడిటర్ శ్రీ బి. ఎస్. ఆర్ కృష్ణలు కూడా వచ్చారు గనుక తాను ఇంగ్లీషులో తన అనుభూతులను అందిస్తా నంటూ శ్రీ నాగేశ్వరరావు ధైర్యంగా ధాటిగా చాలాసేపు ఇంగ్లీషులో మాట్లాడి అభిమానులను సంతోషపెట్టడమే కాక అమెరికా యాత్ర విశేషాలను అమెరికా సాధించిన అభివృద్ధిని మెచ్చుతూ వివ రించారు. చివర్న తెనుగులోకి తన ఉపన్యాసం మార్చి "మద్రాసు తనకు తల్లి వంటిదని— సినిమా పరిశ్రమయే తన విశ్వవిద్యాలయమని" సెలవిచ్చారు. అందరికీ థాంక్స్ చెప్పి తిరిగి వెళ్తున్న నాగేశ్వరరావును ఒక వృద్ధ "పునిస్త్రీ" తల నిమిరి "నువ్వు తెనుగు రత్నానివి—నిన్ను తెర మీదనేగాని ఇలా చూడగల అవకాశం ఇన్నాళ్ళకు గాని నాకు కలగలేదు అలా ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్నాను" అంటూ—ఆప్యాయత వర్షించింది. "ఇంగ్లీషులో అలా ధైర్యంగా మాట్లాడినందుకు మెచ్చుకొనితీరాలి"—అంటూ ఒకరిద్దరు కాలేజీ అమ్మాయిలూ— "మొత్తంమీద తన పట్టు దలను కృషినీ యీవిధంగా కూడా నిరూపించుకుని రెండు భాషల్లోను "కుండలు బద్దలు కొట్టి" మాట్లాడి ప్రశంస లందాడని పలువురు అభిమా నులూ 'భూప్రదక్షిణం 102 రోజుల్లో చేసి వచ్చిన తెనుగు చిత్తరంగ ప్రతినిధియైన యీ నటుణ్ణి ప్రశం సించడం — అతను 3 వ తేదీన హైదరా బాద్‌కు విమానంలో వెళ్ళిపోడం వరకు జరిగిన సన్మానాల విశేష సారాంశం.

విద్యుచ్ఛక్తి కొరత యున్నా (కాల్‌షీట్‌లు ఉండవుగా) నిర్మాతలు, దర్శకులు, తారలు విరివిగా ఈ సభల్లో పాల్గొనడం—వాళ్ళ అభిమానుల్లైన ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించడమే గాక వాన పడకుండా కాపాడి వరుణదేవుడు దయతల్చడం— సన్మానసభల నిర్వాహకులను కూడా చాలినంత తృప్తి పరిచాయి— నాగేశ్వరరావును అతను ఉన్న హోటలుకి వెళ్ళి కూడా దండలు వేసి ప్రశంసించిన వారున్నారు. "ఆంధ్రపత్రిక అభ్యుదయ కళామండలి' వారు శ్రీ నారాయణస్వామి నాయకత్వాన 1 వ తేదీన శ్రీ నాగేశ్వరరావును పూలమాలాలంకృతుణ్ణి చేసి కుశలప్రశ్నలు వేశారు.

వి వా హం

(శ్రీజి.టి. శాస్త్రి) ఈనెల 2వ తేదీన మద్రాసులో 'ధర్మప్రకాష్'లో తమ కుమారుడు వి. గంగాధరన్‌కు చి. సౌ. భగీరధితో వైభవంగా వివాహం జరిపించారు. ఉదయం ముహూర్తమునకు బంధుమిత్రులు అనేక మంది వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

కొత్త సినీమా పత్రిక

సినిమా మాసపత్రిక "మాగాపురావున్ పత్రిక" మాగాపురావున్, కె. ఎం. సరోజల సంపాదకత్వాన వెలువడిన ప్రారంభ సంచిక మా కార్యాలయానికి చేరింది. ఈ తొలి సంచికను శ్రీ గంగాధర్ వేసిన సావిత్రి ముఖచిత్రంతో అలంకరించారు. ఇందులో సినిమా పరిశ్రమకు సంబంధించిన వ్యాసాలు, వార్తలు, వ్యాఖ్యలు చాలా ఉన్నాయి. వెల : 40. పై. ప్రచురణ స్థానం : 9, ఎస్. ఎం. కె. మొదలి స్ట్రీట్, మద్రాసు 4. ★

మద్రాస్ సినీమా వార్తలు

బాబూ మూవీస్ 'తేనెమనసులు'


బాబూ మూవీస్ వారి "తేనె మనసులు" చిత్రాన్ని నూతన తారాగణంతో దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు నాల్గుస్వర కాల్‌షీట్లు పర్యాయం పూర్తి చేశారు. ఇందులో కృష్ణ, రామ మోహన్, సంధ్యారాణి, సుకన్య, పి. వెంకటేశ్వర రావు, పుష్ప కుమారి, యం. వి. చలపతిరావు, కోనేశ్వరరావు, వాణిబాల, జి. యస్. ఆర్. మూర్తి, బేబీ రోజారాణి, మొదలగువారు వున్నారు.

ఈ చిత్రంలోని నూతన నటీమణులకు శిక్ష ణివ్వటానికి శ్రీమతి సావిత్రి గణేషన్ ముందం వేసినట్లు తెలుస్తున్నది.


ఈ చిత్రానికి కథ : కవిత్రయం ఆదుర్తి సుబ్బారావు, ఆచార్య ఆత్రేయ, మరియు ముళ్ళ పూడి వెంకట రమణ. మాటలు : ఆచార్య ఆత్రేయ. సంగీతం : కె. వి. మహదేవన్. ఛాయ : పి. యల్. రాయ్. సహాయ దర్శకుడు : కె. విశ్వనాథం. నిర్మాత : పి. సుందరం. దర్శకుడు : ఆదుర్తి సుబ్బారావు. రికార్డింగ్ చేయడానికి నాలుగు పాటలు సిద్ధంగా వున్నట్లు తెలుస్తోంది.

తమిళంలో 'రాముడు—భీముడు'

సురేష్ ప్రొడక్షన్స్ వారు. తెలుగులో నిర్మించిన "రాముడు — భీముడు" చిత్రం విశాలాంధ్రలో



'దాగుడు మూతలు'లో ఒక దృశ్యం.


భారత దేశాన్నంతా
మైమరపింపజేస్తున్న
బ్రహ్మాండమైన
టెక్నికలర్ చిత్రం.
రాజ్ కపూర్స్
సంగమ్
టెక్నికలర్ చిత్రం
నిర్మాత-దర్శకుడు
రాజ్ కపూర్
సంగీతం
శంకర్-జైకిషన్
నవయుగ విడుదల



ఈ నటి పేరు పాట్రిషియా నీల్. 1963 లో 'ఉత్తమ నటి'గా ఎన్నికై ఆస్కార్ అవార్డు పొందింది. 'హడ్' చిత్రంలో ముఖ్య పాత్రను ధరించినందుకు ఆ బహుమతి లభించింది. కెంటక్కీలో జన్మించిన యీ నటి బ్రిటిష్ రచయిత డాల్‌ను పెళ్ళాడింది. వీర్లు న్యూయార్కులోనూ, లండన్‌లోనూ వుంటూవుంటారు.



ఇతడు నీగ్రోనటుడు—పేరు సిడ్నీ పాయిటర్. 'ఆస్కార్ అవార్డు' పొందిన తొలి నీగ్రోనటుడు ఈయనే. 'లిలీస్ ఆఫ్ ది ఫీల్డు' అనే చిత్రంలో పనివాని పాత్రను ధరించినందుకు యీ బహుమతి లభించింది.

సినిమా వార్తలు

విజయవంతంగా నడుస్తోంది. అదే చిత్రాన్ని విజయా బేనర్ క్రింద తమిళంలో తీయడానికి విజయా అధినేతలు నిర్ణయించుకున్నట్లు తెలుగులో శ్రీ యన్. టి. రామారావు ధరించిన ద్విపాత్రాభినయం యం. జి. రామచంద్రన్ వేస్తారని, ఈ చిత్రానికి దర్శకుడు తెలుగు దర్శకుడు తాపీ చాణక్య ఉంటారని తెలుస్తుంది.

శ్రీ బి. నాగిరెడ్డి

దక్షిణ భారత ఫిల్ము వాణిజ్య మండలి అధ్యక్షులుగా 1964—65కు విజయా స్టూడియో అధినేత శ్రీ బి. నాగిరెడ్డి ఎన్నికయినారు.

* * *

ఇటీవల స్థానిక కృష్ణా గానసభలో శ్రీయుతులు కొండా, కళ్యాణందేవి కలిసి కథ, మాటలు, పాటలు వ్రాసిన "నాగమల్లి" అనే నాటకం ప్రదర్శన విజయవంతంగా జరిగింది.

చందమామ ఫిలింస్
'దొరికితే దొంగలు'

చందమామ ఫిలింస్ వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రం "దొరికితే దొంగలు" పూర్తి కావచ్చింది. బాక్సాఫీసు చిత్రాలను నిర్మించిన శ్రీ డి. ఎల్. నారాయణ ఈ చిత్రాన్ని కూడా క్రొత్త పోకడలో చక్కటి సస్పెన్సు— థ్రిల్లింగ్‌తో కూడిన చిత్రాన్ని నిర్మించి మరొక బాక్సాఫీసు చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మధ్య హైద్రాబాద్ అవుట్ డోర్‌లో చిత్రీకరించిన విమాన ప్రమాదం—మొదలగునవి చక్కగా వున్నవని ఇంతవరకు అటువంటి చిత్రీకరణ ఏ చిత్రంలో జరుగలేదని తెలుస్తుంది.

ఈ చిత్రంలో యన్. టి. రామారావు, జమున గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, ధూళిపాళ పేకేటి, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, సూర్యకాంతం, జయంతి, శారద, రాజశ్రీ మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి కథ : కె. వి. ఆర్. ఆచార్య. పాటలు : ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, దాశరథి. సంగీతం : యస్. రాజేశ్వరరావు. సంభాషణలు : పినిసెట్టి శ్రీరామమూర్తి. నృత్యం : హీరాలాల్. కళ : ఘోడగాంకర్., ఛాయ : ప్రసాద్., దర్శకుడు : పి. సుబ్రమణ్యం., నిర్మాత : డి. ఎల్. నారాయణ.

సి. ధర్మారావు. ★



''దాగుడుమూతలు'' సరోజాదేవి

Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 & 7 Thambuchetty Street Madras-1. Phone; 22244 & 23713. Chief Editor S. Sambhu Prasad.



"దాగుడుమూతలు" లో బి. సరోజాదేవి.

